మాయాజాల్ గత వారందోరి పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

13-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 41, పేజీలు : 10+6 వెల : 6.50

ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు: మీనా 2లో

శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్‌కు సన్నద్ధం: డిప్యూటీ సీఎం 3లో

# అందరి చూపు 'ఆస్కార్' వైపే





## ఆర్ఆర్ఆర్‌కు అవార్డుపై ఉత్కంఠ
## 'నాటునాటు' పాటపై జోరుగా బెట్టింగ్‌లు
## హాలీవుడ్‌కు క్యూ కట్టిన సినీప్రముఖులు

**లాస్‌ఏంజెల్స్, మార్చి12:** అంతర్జాతీయస్థాయిలో సినిమా అవార్డుల పంట పండించే అస్కార్ అవార్డుల ప్రధానోత్స వాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఉత్కంఠకు తెరతీస్తూ అవార్డుల కార్యక్రమం ప్రారంభ వేడుకలకు ఘనంగా శ్రీకారంచుట్టారు. లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ప్రారొంభించిన ఈ సారి ఆస్కార్ వేడుకల్లో ట్రిపుల్‌ఆర్ చిత్రంపైనే అందరి ఫోకస్ పడింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 5.30 గంట లకు లాస్ ఏంజెల్స్‌లో ప్రారంభం అయింది. ఇప్పటికే తెలుగు చలనచిత్రసీమకు సంబంధించి ఆర్‌ఆర్‌ఆర్

≫13

# విశ్వసనీయతే ఊపిరి

## ప్రజల కలలు సాకారం చేసే దిశలో ప్రభుత్వం
## మన లక్ష్యాలు నెరవేరుతున్నాయి
## పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిఎం జగన్



**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** నమ్మకం, విశ్వసనీయత, నైతిక విలువలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊపిరి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. దేవుని దయ, ప్రజల దీవెనతో మన కలలు సాకారమవుతున్నా యన్నారు.ప్రజలకు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు.ప్రజలు మనల్ని నమ్ము తు న్నారు, మనం వారికి మంచిని చేస్తున్నామన్నారు. విశ్వసనీయత,విలువల పునాదులపై వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పురుడు పోసుకుందని ఆయన పునరుదా ్ఘటించారు. ట్విటరు వేదికగాను,పార్టీ కార్యాలయం నుంచి విడుదల చేసిన సమాచార ప్రకటనలోను సీఎం జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంచుమించు నాలుగేళ్ల తమ ప్రభుత్వ పాలనలో ప్రజా సంకల్ప యాత్రల్లో భాగంగా ఏ వాగ్దానాలనైతే ఇచ్చామో, వాటిని అమలు చేసామన్నారు.ప్రజల కలలను సాకారంచేసేదిశలో ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ప్రజాభ్యుదయం.అభ్యున్నతి కీలకంగా చేపట్టి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి కోసం కొన్ని రంగా లపై దృష్టి సారించామన్నారు.మనల్ని మన ప్రజలు నమ్ముడమే కాకుండా జాతీయ స్దాయిలో ఇతర రాష్ట్రాలు మన కార్యక్రమాలను

≫2

# కౌన్సిల్ ఎన్నికలకు రంగం సిద్ధం

## 8 సీట్లలో నేడు పోలింగ్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు పట్టభద్రులు,రెండు ఉపాధ్యా యులు, మూడు స్థానిక సంస్థల నుంచి శాసన మండలి సభ్యుల ఎన్నికలు ఈ నెల 13న జరుగు తున్నాయి. ఈ ఎన్నికలకు పూర్వరంగాన్ని సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల జరుగుతున్న నియోజకవర్గాల పరిధిలోని పాఠశాలలకు, ఉద్యోగులకు, ఇతరులకు సెలవులు ఇచ్చారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. శ్రీకా కుళం- విజయనగరం- విశాఖపట్టణం, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు,కడప- అనంత పురం- కర్నూల్ మూడు పట్టభద్రుల

≫2



## రాజకీయ సాధికారతకోసం

# కాపులు ఏకంకావాలి

## వారి ఓటు పడనందుకే గాజువాక, భీమవరంలో ఓడిపోయా
## అన్ని కులాలను సమానంగా చూడాలి : జనసేన అధినేత పవన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు నాయ కులు సమాజానికి పెద్దన్న పాత్ర వహించాలని, బీసీ. ఎస్సీ లు,ఎస్టీలనుకలుపుకునిపోతే జగన్ ప్రభు త్వాన్ని గద్దెదించవచ్చునని జెఎస్పీ అధినేత

≫2



# మాజీ సిఎం కిరణ్ కాంగ్రెస్‌కు గుడ్‌బై

## బిజెపిలో చేరికకు రంగం సిద్ధం

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అనుకున్నట్లుగానే కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి


≫2

# సిబిఐ విచారణకు హాజరైన భాస్కర్‌రెడ్డి

## అధికారులు లేకపోవడంతో వెనుదిరిగిన వైనం
## భారీ పోలీసు బందోబస్తు మధ్య నెలకొన్న ఉత్కంఠ

**కడప క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్. వివేకా హత్య కేసులో సిబిఐ దూకుడు పెంచింది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని విచారించి ఐదగురిని అరెస్టు చేసిన సీబీఐ అధికారులు కేసు విచారణ త్వరితగతిన పూర్తి చేయాలన్న సంక ల్పంతో రెండో పర్యాయం కీలక వ్యక్తులను విచారణ చేసింది. ఇందులో భాగంగా కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని మూడు సార్లు హైదరాబాదు సిబిఐ కార్యాలయంలో అధికారులు విచారించి ఆయనను ఓ దశలో అరెస్టు చేస్తారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. అయితే అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డిని కూడా సిబిఐ అధికా

≫2





ఆదివారం కర్ణాటకలోని మాండ్యలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీతో ఎంపి సుమలతభేటీ. చిత్రంలో సిఎం బొమ్మై

# పోరాటాల ఊపిరిగా ఎదిగిన నేత సిఎం జగన్: సజ్జల

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త ప్రతినిధి:**పోరాటాలే ఊపిరిగా ముఖ్యమంత్రి జగన్ నాయకుడిగా ఎదిగారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టగానే ప్రజాభ్యున్నతికి బీజం పడిందన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో సిఎం జగన్ రోల్‌మోడల్‌గా నిలిచారన్నారు.పల్లెలు ప్రగతి బాటలో ముందుకు సాగుతూ అనుహ్య విజయాలను సాధించాయన్నారు.గ్రామ సచివాలయాలు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు అభ్యుదయాన్ని తీసుకుని వచ్చాయన్నారు. వైఎస్సార్సీ కేంద్ర కార్యలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మంత్రులు జోగి రమేష్,మెరుగు నాగార్జున,ఎంఎల్‌సీలు లేళ్ల అప్పిరెడ్డి,ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పోతుల సునీత,తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి తదితర పలువురు నేతలతో కలిసి సజ్జల రామకృష్ణారెడ్డితో కేక్‌కోసారు.పార్టీ కార్యకర్తలకు శుభాభివందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాభ్యున్నతికి వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశ్రమిస్తుందన్నారు. అనితర సాధ్యమైన రీతిలో రాష్ట్రంలో పార్టీని ముఖ్యమంత్రి జగన్ తీర్చిదిద్దారన్నారు. ప్రజలంతా వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ పక్షంగా నిలుస్తున్నారన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సిపి ప్రజల పక్షమని తెలిపారు.

ప్రజలతో మమేకమైన రాజకీయాలే తమకు తెలుసునని పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజం కోసం పాటు పడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ, విద్యా,వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వస్తున్నారన్నారు.ప్రజలకు ఏ పరిస్దితుల్లోనైనా తానుంటాననే భరోసా కల్పించారన్నారు. 2009లో మహానేత వైఎస్సా రాజశేఖరరెడ్డి మర ణంతో వందలాది గుండెలు ఆగిపోయాయన్నారు. వైఎస్సార్ మరణం తర్వాత రాష్ట్రంలో చీకటి అలుముకుం దన్నారు. ఆయన మరణం తర్వాత ఒంటరిపోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. ఎన్నో లక్షల మంది పార్టీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలిసి అడుగులు వేశారని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్ జగన్ 51శాతం ఓట్లు సాధించారని తెలిపారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ప్రజా సంకల్పయాత్ర,ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల్లో 95శాతం నెరవేర్చారని పేర్కొన్నారు. ప్రతి పథకాన్ని పేదలకు చేరుస్తున్నారని వెల్లడించారు. ప్రజలు పెట్టుకున్న ఆశలకు మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పాల్గొన్నారు.

# విశ్వసనీయతే ఊపిరి

≫ అమలు చేస్తున్నామన్నారు.సుమారు రూ.40 లక్షల కోట్లు పెట్టుబడు పెట్టేందుకు భారీ కంపెనీలు మనతో ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. ఆదివారం సీఎం జగన్ వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలను,ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అప్పుడే పార్టీ 12ఏళ్ల మైలు రాయికి విజయవంతంగా చేరకుందంటేసంతోషంగా ఉందన్నారు. ఈ పదేళ్ల ప్రయాణంలో కష్టసుఖాల్లో తనతోడుగా ఉన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని కేంద్రం ప్రశంసలు పొందామన్నారు, కోవిడ్ విపత్కర పరిపివేళ నిత్యావసరాలు కిసాన్ రైలు ద్వారా రవాణా చేసామన్నారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు.విద్యా,వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. పేదలకు ఇళ్లపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు,రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.ఆ దిశలో చర్యలను ప్రభుత్వం దృష్టిపెట్టి ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అత్యంత ఆధునీక.మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.వివిధ సంక్షేమ పథకాలద్వారా రూ.94,877కోట్లను 7.93కోట్ల మందికి అందించామన్నారు.రైతు భరోసా కింద ఇప ్పటి వరకు రూ.13,101కోట్లు అందించినట్లు చెప్పారు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.7.2లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యం కల్పించడంతో పాటు మరో 23.5లక్షల ఎకరాలను స్థిరికరించేందుకు.పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి డయాఫ్రం వాల్ విషయంలో సాంకేతిక అంశాలను గుర్తించి పనులు చురుగ్గా ప్రారంభించామన్నారు.పేదల కోసం ప్రభుత్వం రేషన్ డోర్ డెలవరిని ప్రారంభించిందన్నారు. రాష్ట్రం పెట్టుబడిదారులకు,పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు.భారత రాజ్యాంగకర్త డా.బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు కాబోతుందన్నారు. రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా,జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ,పెన్షన్‌కానుక,కంటివెలుగు,నాడు,నేడు,వైఎస్సాఆర్ చేయూత, ఆసరా, మత్స్యకారభరోసా, వైఎస్సాఆర్ బీమా, జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. మనబడి.,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాక్విట్‌ను ఇస్తున్నామన్నారు.రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా,ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు.7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారు భావనపురం, మచిలీపట్టణం, రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలిపారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సంచలనాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీంశాలపైన కేసుల నమోదవుతాయన్నారు.బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు.పాలనా,అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత ్వం నిర్మాణాతక చర్యలు తీసుకుంటుందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రాష్ట్రం నిలుస్తోందన్నారు.వైఎస్సాఆర్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత ్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.తెలుగుకు పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు.తెలుగును తప్పనిసరి చేస్తునే వచ్చే విద్యాసంవత్సరం పాఠశాల విద్యలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ప్రజల మద్దతు,కార్యకర్తల సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఆయన తమకు సహకరిస్తున్నందకు పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



ఆదివారం మంగళగిరి జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతున్న పవన్

# కాపులు ఏకంకావాలి

≫ పవన్ కల్యాణ్ అన్నారు,మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేగొండి హరిరామజోగయ్య నేతృత్వంలోని కాపు సంక్షేమ సేన సదస్సులో పవన్ మాట్లాడారు.రాజకీయ సాధికారత కావాలంటే కాపులు ఏకం కావాలని ఈ సదస్సులో పవన్ అన్నారు.కులాలను విడగొట్టి లబ్ధిపొందే నాయకులు ఎకు ్కవయ్యారన్నారు.2008-09లో జరిగిన ఘటనలు నాలో పంతం పెంచాయన్నారు.ఉపాధి లబ్ధి పొందే నాయకులు ఎక్కువయ్యారు.2008-09లో జరిగిన ఘటనలు నాలో పంతం పెంచాయి.ఉపాధి,ఉద్యోగాలు కావాలని అడిగే స్దితిలోనే ఇంకా ఉన్నామన్నారు.పెద్ద కులాలతో గొడవలు వద్దన్నారు.అన్ని కులాలను సమానంగా చూడాలన్నారు. కాపలు కుడా కట్టుబాటు తీసుకోవాలన్నారు. సంఖ్యాబలం ఉన్న కులాల్లో ఐక్యత ఉండదన్నారు.కులం నుంచి నేను ఎప్పుడు పారిపోను అన్నారు.సంఖ్యాబలం ఉన్న కులాల్లో ఐక్యత ఉండదన్నారు.కులం నుంచి నేను ఎప్పుడు పారిపోను అన్నారు.సంఖ్యాబలం ఉన్న కాపులు అధికారానికి దూరంగా ఉన్నాన్నారు. కాపులు అధికారంలోకి వస్తే మిగతా వారిని తొక్కేస్తారని విష ప్రచారం జరిగిందన్నారు.సమాజాన్ని విడగొట్టేవారే ఎక్కువ కలిపే వారు తక్కువన్నారు. ఎవరితోను లోపాయికారి ఒప్పందాలు పెట్టుకోను అన్నారు.నిర్మోహమాటంగానే ఉంటామన్నారు. మీ ఆత్మగౌరవాన్ని తగ్గించనన్నారు. వాస్తవిక ధోరణి ఎలా ఉందో దృష్టిలో పెట్టుకునే వ్యవహరిస్తానన్నారు. జనసేనను నమ్మిన ఏ ఒక్కరి ఆత ్మగౌరవాన్ని తగ్గించమన్నారు. ఇతర పార్టీల అజెండా కోసం మేము పనిచేయలేమన్నారు. రూ.వెయ్యి కోట్లతో రాజకీయాలు చేయలేమన్నారు. పార్టీ పడపలేమన్నారు.భావనాబలం ఉంటేనే పార్టీని నడపగలమన్నారు. పార్టీని ఇంకా ప్రతికూల పవనాల మధ్యే నడుపుతున్నా కాపులంతా నాకు ఓటువేస్తే గాజువాక, భీమవరంలో గెలిచేవాడినినన్నారు. ఓటర్ల వైవిద్యమైన తీర్పును ఎవరైనా గౌరవించాల్సి ఉందునన్నారు. పదేళ్ళుగా అనేక మాటలు పడ్డానన్నారు. అవేమీ పడాల్సిన అవసరం లేదన్నారు.గత ప్రభుత్వంలో రిజర్వేషన్ గురించి మాట్లాడిన వారు ఇప్పుడెందుకు మాట్లాడరని? అని ప్రశ్నించారు.వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాపు రిజర్వేషన్ గురించి మాట్లాడారా? కుల ఆత్మగౌరవాన్ని చంపుకొని మరీ వైకాంగ్రెస్‌కు ఎందుకు ఓటేసారు. 2024 ఎన్నికలు చాలా కీలకమన్నారు.సంఖ్యా బలాన్ని అనుసరించి మన సత్తా చాటు కోవాలన్నారు. సంఘాలను ఐక్యం చేసుకుంటే దక్షిణ భారతదేశంలోనే పెద్ద పాత్ర పోషిస్తామన్నారు.

# హాజరైన భాస్కర్‌రెడ్డి

≫రులు నోటీసులు జారీ చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా ఆదివారం కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో భాస్కర్‌రెడ్డిని విచారణకు హాజరు కావాలని సిబిఐ నోటీసులు ఇవ్వడంతో ఎట్టకేలకు ఆయన ఆదివారం కేంద్ర కారాగారం వద్ద హాజరయ్యారు. అయితే భాస్కర్ రెడ్డి వస్తాడన్న తెలుసుకున్న వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య అనుచరులు భారీ సంఖ్యలో పదుల వాహనాలతో అక్కడికి చేరుకున్నారు. అయితే సిబిఐ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వైఎస్.భాస్కర్‌రెడ్డి అక్కడి నుంచి ఇంటికి వెనుదిరిగాడు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్ర కారాగారం వద్ద వైఎస్సార్సీ శ్రేణులను భాస్కర్‌రెడ్డి అనుచరులతో ఉత్కంఠకు తెరలేపింది. వీరిని నియంత్రించడం పోలీసులకు ఓదశలో వీలు కాలేదు. కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి నేతృత్వంలో పోలీసులు కారాగారం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు.

# కాంగ్రెస్‌కు గుడ్‌బై

≫ రాజీనామా చేసారు.ఆ మేరకు ఆయన ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు లేఖరాసారు.కిరణ్‌కుమార్ రెడ్డి రేపు ఎల్లుండి ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్రమోడి, హోంమంత్రి అమిత్ షాను కలుసుకునే అవకాశం ఉంది.అనంతరం ఆయన బిజెపిలో ఆ పార్టీ కేంద్ర అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో చేరే అవకాశం ఉంది.2010 నుంచి 2014 వరకు ఉమ్మడి ఎపికి కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసారు.రాష్ట్ర విభజనను వ్యతిరేకించారు. ఉమ్మడి ఏపీలో 2005 నుంచి 2009 వరకు శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్‌గాను. 2009 నుంచి 2010 వరకు శాసనసభ స్పీకరుగాను అక్కడ నుంచి సిఎంగాను బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర విభజన వరకు సిఎంగా కొనసాగారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:12/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 779853
2nd Prize Rs.7000/- 89373
3rd Prize Rs.3500/-
07602 18280 21925 24764 51546
53981 61487 70012 74096 78148
4th Prize Rs.200/-
0262 1471 2036 2972 3399 7262 8141
8867 8937 9450
5th Prize Rs.100/-
0631 2698 3306 3418 5394 7150 7252
8629 9252 9625
6th Prize Rs.50/-
0000 1741 3548 5113 6509 7734 8965
0122 1775 3646 5240 6517 7809 9029
0129 1780 3655 5257 6601 7825 9119
0288 1970 3769 5327 6615 8038 9215
0292 2197 3836 5346 6903 8134 9281
0450 2203 3869 5446 6932 8173 9345
0537 2542 4190 5526 7017 8230 9409
0593 2688 4237 5544 7325 8615 9435
1024 2752 4425 5583 7389 8652 9457
1080 2829 4567 5623 7545 8742 9622
1151 3092 4648 5637 7598 8828
1243 3298 4701 5879 7605 8838
1593 3303 4745 5964 7625 8862
1627 3362 4874 6213 7635 8939
1712 3413 5018 6316 7719 8964

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 131184
2nd Prize Rs.7000/- 69264
3rd Prize Rs.3500/-
08564 08986 14282 15822 19012
25036 37130 48671 61004 98116
4th Prize Rs.200/-
0626 0920 1176 2239 3321 4076 5044
6040 6690 7265
5th Prize Rs.100/-
1412 2736 3442 4130 4944 5733 7367
7888 8159 9037
6th Prize Rs.50/-
0174 2229 3154 4499 5950 7851 8967
0288 2252 3214 4540 6105 7859 8970
0352 2344 3307 4567 6275 7886 9112
0593 2436 3358 4620 6428 7891 9439
0868 2476 3536 4683 6516 7899 9449
0953 2543 3588 4686 6567 7929 9501
1052 2558 3647 4791 6746 7993 9635
1104 2579 3729 4807 6857 8021 9708
1174 2625 3780 4863 7301 8062 9829
1233 2665 4111 4908 7378 8265 9913
1411 2731 4206 5354 7381 8267
1443 2847 4292 5503 7464 8414
1636 2899 4364 5621 7656 8570
1827 3033 4413 5775 7807 8701
1947 3036 4418 5870 7826 8711

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:12/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 452729
2nd Prize Rs.7000/- 40431
3rd Prize Rs.3500/-
17026 21002 22032 49987 62999
64454 65389 73296 74192 93352
4th Prize Rs.200/-
0001 0747 0893 2541 2899 3332 4114
5258 5502 7748
5th Prize Rs.100/-
0446 0683 1412 2507 4256 5726 7349
7912 8041 9075
6th Prize Rs.50/-
0045 1504 2853 4575 5954 7610 8822
0085 1563 2957 4694 6045 7691 8973
0200 1667 3124 4743 6086 7882 9056
0269 1754 3216 4772 6216 7901 9347
0725 1766 3217 4863 6225 7908 9358
0797 1796 3298 4930 6423 8145 9540
0835 1856 3631 4937 6603 8241 9606
0850 2114 3726 5105 6899 8354 9697
0935 2274 3938 5316 6922 8366 9774
1159 2308 4013 5421 6944 8378 9933
1297 2403 4099 5614 7071 8450
1317 2434 4149 5799 7333 8528
1419 2476 4165 5800 7391 8533
1472 2493 4384 5813 7462 8747
1487 2837 4440 5873 7604 8779

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 539476
2nd Prize Rs.7000/- 14911
3rd Prize Rs.3500/-
24795 38650 42628 44188 67663
74122 79862 83420 94644 97231
4th Prize Rs.200/-
1186 1329 2404 2513 2612 2950 7511
7910 8123 9099
5th Prize Rs.100/-
0282 0856 1696 2682 4774 5784 6381
6399 6575 7178
6th Prize Rs.50/-
0014 1512 2500 4190 5870 7492 8977
0028 1617 2547 4223 5924 7543 8982
0091 1751 2633 4301 6247 7608 9173
0209 1915 2856 4456 6291 7721 9177
0265 1962 3066 4603 6305 7741 9327
0302 1963 3112 4772 6407 7972 9497
0418 1997 3128 4883 6614 8041 9498
0542 2171 3346 4927 6639 8067 9545
0616 2249 3495 5034 6803 8116 9717
0655 2268 3508 5070 6884 8505 9882
0837 2273 3511 5378 7014 8647
1243 2274 3591 5541 7122 8712
1389 2276 3737 5600 7176 8717
1412 2310 3840 5657 7204 8724
1509 2407 4156 5747 7316 8924

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:12/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 379231
2nd Prize Rs.7000/- 06703
3rd Prize Rs.3500/-
08879 18565 45707 48145 54555
58461 62221 62291 79742 88151
4th Prize Rs.200/-
0255 0354 1253 7478 7623 8371 9116
9198 9658 9782
5th Prize Rs.100/-
0529 0835 1131 2730 3518 3743 5984
7098 7209 7676
6th Prize Rs.50/-
0002 2042 3681 4680 6638 8099 8930
0007 2050 3692 4984 6659 8164 8981
0389 2084 3698 5069 6709 8195 9041
0503 2285 3748 5186 6834 8217 9234
0526 2362 3823 5229 6837 8239 9526
0616 2363 3921 5601 6941 8309 9529
0805 2528 3969 5794 6967 8397 9622
0972 3045 4011 5871 7171 8477 9748
1107 3066 4128 5884 7195 8483 9822
1438 3116 4321 5921 7427 8706 9859
1442 3394 4456 5946 7692 8721
1546 3447 4522 6328 7807 8853
1620 3543 4564 6422 7934 8862
1868 3642 4603 6436 8031 8880
1894 3657 4637 6553 8067 8881

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 256785
2nd Prize Rs.7000/- 44409
3rd Prize Rs.3500/-
06473 15022 17852 34018 41797
50435 58657 74530 86791 91134
4th Prize Rs.200/-
0022 0463 0914 1273 1938 3325 4226
8966 9144 9379
5th Prize Rs.100/-
0515 0812 1865 2203 2222 4003 6739
7434 9398 9704
6th Prize Rs.50/-
0062 1595 3574 5310 7017 8105 9486
0102 1674 3596 5379 7021 8284 9593
0302 1755 3864 5408 7026 8300 9616
0496 1960 4269 5422 7052 8304 9683
0539 2066 4422 5567 7182 8480 9740
0563 2388 4493 5707 7226 8497 9759
0727 2553 4697 5771 7255 8535 9795
0790 2578 4703 5998 7438 8630 9848
0900 2788 4881 6036 7724 8663 9853
1161 3002 4893 6135 7763 8772 9900
1227 3041 4926 6295 7782 8806
1404 3172 4993 6366 7855 9074
1476 3310 5134 6439 7887 9211
1478 3532 5163 6630 8067 9330
1543 3566 5236 6844 8069 9449

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:12/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 376326
2nd Prize Rs.7000/- 14097
3rd Prize Rs.3500/-
08881 13378 19411 34763 43652
64112 71840 75932 85606 95228
4th Prize Rs.200/-
0622 0652 0918 2334 5361 5510 7350
8070 8581 9071
5th Prize Rs.100/-
0337 1984 2222 4464 5175 5634 7091
8995 9634 9685
6th Prize Rs.50/-
0049 1368 2671 4222 5497 7287 8318
0113 1433 2727 4255 5752 7296 8531
0190 1482 2781 4327 5901 7337 8717
0328 1578 2841 4479 6020 7365 8861
0431 1646 2973 4511 6110 7465 8917
0510 1857 3168 4525 6210 7645 9280
0558 1889 3215 4579 6229 7648 9429
0700 1976 3322 4740 6307 7698 9465
0855 2028 3437 4793 6361 7764 9480
0893 2095 3792 4884 6762 7914 9512
0942 2210 3879 4944 6883 8047
1136 2329 3961 5001 6952 8096
1209 2374 3966 5060 7114 8101
1267 2439 4080 5211 7121 8149
1303 2445 4111 5301 7146 8256

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 886504
2nd Prize Rs.7000/- 03267
3rd Prize Rs.3500/-
15496 25228 27593 50829 62084
71322 71885 73197 78334 93007
4th Prize Rs.200/-
1170 2674 2915 3741 5373 7082 7284
7409 8182 8584
5th Prize Rs.100/-
1100 2502 2680 2901 3756 4142 5857
6154 8652 9701
6th Prize Rs.50/-
0028 1358 3324 4635 6203 7875 9293
0311 1442 3465 4662 6377 7904 9320
0468 1799 3475 4858 6510 7928 9323
0586 2065 3671 4968 6617 8061 9370
0587 2082 3693 5151 6777 8268 9380
0741 2259 3695 5197 6817 8296 9511
0849 2449 3798 5280 6827 8388 9799
0873 2605 3995 5321 6998 8491 9825
0887 2758 4114 5344 7029 8536 9844
0996 2817 4147 5428 7306 8578 9992
1075 2874 4197 5884 7455 8686
1079 3041 4395 5894 7584 8709
1167 3077 4551 5903 7632 9168
1312 3087 4555 5917 7701 9188
1332 3100 4578 5936 7828 9217

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:12/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 453135
2nd Prize Rs.7000/- 25832
3rd Prize Rs.3500/-
04754 07186 13002 44539 58054
73535 74787 76056 82052 86886
4th Prize Rs.200/-
0753 1550 4190 4626 4776 5341 6132
6502 7516 8062
5th Prize Rs.100/-
1640 2919 2950 5300 6595 7105 7934
8685 9005 9119
6th Prize Rs.50/-
0006 1327 3219 4559 5626 6762 8889
0167 1366 3377 4563 5705 7036 8902
0220 1559 3603 4577 5713 7200 9011
0240 1690 3693 4657 5715 7205 9079
0386 1772 3775 4808 5767 7215 9112
0486 1837 3826 4852 5773 7299 9196
0563 2135 3925 4943 5936 7322 9222
0572 2171 4018 4988 6028 7585 9421
0646 2242 4037 5091 6060 7784 9786
0930 2669 4067 5127 6505 7987 9828
1156 2704 4073 5159 6522 8446
1182 2967 4163 5207 6531 8512
1184 2976 4272 5285 6550 8585
1202 2977 4435 5340 6671 8668
1207 3055 4518 5583 6746 8731

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 978917
2nd Prize Rs.7000/- 85351
3rd Prize Rs.3500/-
10641 16477 35293 37935 50330
61418 63388 63848 64464 82410
4th Prize Rs.200/-
0837 1379 3119 3512 3643 5020 5031
5858 7864 9292
5th Prize Rs.100/-
1214 2507 3710 5763 5871 6382 7829
8071 8318 9513
6th Prize Rs.50/-
0032 1527 3007 4465 5789 7346 9424
0197 1668 3054 4505 6011 7379 9430
0309 1683 3154 4541 6256 7549 9477
0461 1955 3590 4623 6281 7684 9509
0824 1966 3681 4727 6330 7877 9547
0970 2026 3719 4777 6423 8084 9555
1055 2054 3725 4805 6446 8158 9632
1126 2119 3744 4818 6531 8247 9752
1210 2195 3983 4874 6685 8298 9937
1311 2371 4005 5134 6770 8360 9952
1339 2381 4096 5188 6832 8398
1345 2401 4141 5233 6948 8411
1401 2790 4304 5356 7156 8584
1468 2880 4332 5425 7179 9351
1490 2986 4396 5748 7258 9415

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:12/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 598845
2nd Prize Rs.7000/- 43247
3rd Prize Rs.3500/-
19398 19687 21345 32509 43604
54138 65866 76940 87338 87452
4th Prize Rs.200/-
0582 3320 4054 4778 5121 5830 6113
6569 7377 9866
5th Prize Rs.100/-
0304 0719 3162 3750 4194 5387 5629
8050 8109 8167
6th Prize Rs.50/-
0056 1723 3240 5384 6954 8040 9327
0060 1990 3700 5500 7070 8091 9414
0089 2197 3765 5826 7185 8152 9428
0123 2229 4104 5879 7196 8189 9436
0289 2382 4117 5972 7203 8246 9552
0322 2453 4141 6140 7273 8286 9591
0395 2463 4161 6212 7404 8328 9682
0748 2464 4202 6317 7448 8811 9902
0978 2560 4385 6347 7562 8865 9939
1079 2575 4388 6361 7574 9029 9954
1138 2748 4632 6449 7647 9039
1312 2826 4912 6521 7657 9077
1346 3038 4996 6643 7747 9202
1394 3141 5007 6650 7825 9276
1652 3229 5259 6702 7948 9315

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 831764
2nd Prize Rs.7000/- 64186
3rd Prize Rs.3500/-
18694 29925 31609 42410 53810
64429 75504 86440 86847 97575
4th Prize Rs.200/-
1097 1247 2167 3490 3948 4054 6989
7421 8404 9766
5th Prize Rs.100/-
0009 1050 2027 2340 2424 3539 4077
5320 6504 8138
6th Prize Rs.50/-
0215 2005 3414 4718 6596 7420 8832
0464 2020 3460 4877 6664 7494 8930
0510 2040 3487 4894 6788 7502 8995
0521 2059 3618 5045 6901 7718 9029
0713 2062 3856 5199 6929 7854 9098
0887 2416 3888 5289 6962 7887 9405
0891 2509 3895 5359 6979 8117 9539
1019 2683 4128 5413 7006 8163 9662
1227 2764 4195 5535 7050 8179 9816
1443 2801 4401 5946 7081 8256 9981
1446 2877 4456 6041 7091 8313
1466 3090 4471 6210 7111 8612
1581 3171 4484 6245 7283 8620
1618 3294 4629 6297 7347 8633
1681 3396 4672 6537 7418 8641

# ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు చేస్తాం

## ఉదయం 8 గంటల నుంచే పోలింగ్ ప్రారంభం

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా




**సచివాలయం, మార్చి12, ప్రభాతవార్త:** నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిబం ధనలు కఠినంగా అమలు చేస్తామని ఎన్నికలకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేసినట్లు సమాచారం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఆదివారం సచివాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం 8 గంటలు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందని ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓట్లు నమోదుకు సంబంధించి ప్రతిపక్షాలు అందించిన వివరాలపై ఇప్పటికే రెండు సార్లు విచారించి అనర్హత ఉన్న ఓట్లను తొలగించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 28 వరకు తుది ఓటర్ల జాబితాను జారీ చేశామని ఆ తేదీకు ముందు అందిన అన్ని ఫిర్యాదులపై స్పందించామని తెలిపారు. టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకు సంబంధించి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, జిల్లాల్లో అన్నీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని తుది నివేదికను తెప్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీలకు సంబంధించి బ్యాలెట్ పేపర్ చాలా పెద్దగా ఉన్నందున తెలంగాణ రాష్ట్రం నుంచి బ్యాలెట్ బాక్సులు అదనంగా తెప్పించామన్నారు. కొన్ని బ్యాలెట్లలో 38 మంది అభ్యర్థులు ఉండగా కొన్ని బ్యాలెట్స్‌లో 44 మంది అభ్యర్థులు ఉన్నారని దీంతో ప్రాధాన్యత క్రమంలో ఓట్లు వేయాల్సి ఉన్నందున జాప్యం జరిగే అవకాశం ఉందని.. అవసరం అయితే సమయం పొడిగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అభ్యర్థుల ప్రచారానికి సంబంధించి 48గంటల ముందు నుంచే నిలిపివేశామని దీంతో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని వస్తే తప్పకుండా చర్యలు చేపడతామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఫోన్లు, కెమెరాలు, వీడియో చిత్రీకరణ అనుమతించబడదని పోలీస్ స్టేషన్‌లో నలుగురి కంటే ఎక్కువ ఉండకూడదన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేశామని లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో అనుమతించామని తెలిపారు. మొత్తంగా మూడు గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్, 8 లోకల్ అథారిటీలకు సంబంధిచిన అభ్యర్థులకు పోలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతిపక్షాలు నుంచి 663 ఫిర్యాదులు అందగా 500 పైగా పరిశీలించి చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ఏజెంట్‌గాఉండేవారు ఆ నియోజకవర్గానికి సంబంధించిన వారైతే అనుమతిస్తామని ఆధార్ కార్డు, అడ్రస్ ప్రూఫ్ పరిశీలించి ఏజెంట్‌గా నియమించుకోవచ్చని రాజకీయ పార్టీలకు సంబంధించిన వారైనా అభ్యంతరం లేదన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొబైల్ పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బలగాలు అందుబాటులో ఉంటూ పర్యవేక్షిస్తుంటారని దీనికి సంబంధించి ఆయా నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటుచేశామన్నారు. ఈనెల 16న ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రారంభిస్తామని సమయం ఎంతైనా ఫలితాలు వచ్చే వరకూ కౌంటింగ్ కొనసాగుతుందని తెలిపారు.

# కౌన్సిల్ ఎన్నికలకు రంగం సిద్ధం

≫నియోజకవర్గ స్థానా లకు, ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు, కడప-అనంతపురం - కర్నూలు రెండు ఉపాధ్యాయ నియోజకవర్గ స్దానాలకు,శ్రీకాకుళం,పశ్చిమగోదావరి, కర్నూలు స్దానిక సంస్దల నియోజకవర్గ స్దానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. అనంతపురం, కడప, నెల్లూరు, తూర్పు గోదావరి, చిత్తూరు స్దానిక సంస్థల నియోజకవర్గ స్దానాలకు అధికార వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్దులు ఎదురుగా ఎవ్వరు పోటీ చేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,మొత్తం రేపు ఎన్నికలు జరిగే మొత్తం 8 స్దానాల్లో మూడు పట్టభద్రుల స్దానాలకు 1,172 పోలింగ్ స్టేషన్లు, 2 ఉపాధ్యాయ స్దానాల ఎన్నికకు 351 పోలింగ్ స్టేషన్లు,మూడు స్దానిక సంస్దల స్దానాల ఎన్నికలకు 15 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.మొత్తం ఎంఎల్‌సీ ఎన్నికలు జరిగే స్దానాల్లోని 1,538 పోలింగ్ స్టేషనుల్లో 584 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గురించారు.వీటిలో పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు పోలింగ్ కేంద్రాలకు వెలుపల కుడా వీడియోగ్రఫీని చేసేందుకు ఏర్పాట్లు చేసారు.ఈ పోలింగ్ సందర్భంగా అధికార,విపక్షాలు ఆయా కేంద్రాల్లో మోహరించి పనిచేస్తున్నాయి.ముఖ్యంగా రెండు ఉపాధ్యాయస్దానాల ఎన్నికకు సంబంధించి అధికార,విపక్షాలు పూర్తి దృష్టి పెట్టాయి.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా విపక్షాలు పనిచేయాలని టీడీపీ,సీపీఐ.సీపీఎం పిలుపును ఇచ్చాయి.

## వారం - వర్జ్యం

**13-3-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
షష్ఠి సా.06-28; అనూరాధ తె.05-30
వర్జ్యం ఉ.10-00 ల 11-33
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా నడుస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**మిథునం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** ఆందోళన చెందుతారు. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**కన్య:** ఖర్చులు అధికంగా ఉంటాయి. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుండడం చెప్పదగిన సూచన.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేస్తారు.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికల ఫలితాలపై వ్యతిరేక ఓటు ప్రభావం

## అనూహ్యంగా కార్యదర్శిగా ఎన్నికైన మల్లికార్జున

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే ఇన్స్‌ట్యూట్ పాలక మండలికి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంప్లాయిస్ సంఘ్ బలపర్చిన మల్లికార్జున కార్యదర్శిగా అనూహ్యంగా గెలుపొంది అందరినీ విస్మయానికి గురి చేశారు. డివిజన్‌లో కాల వ్యవధి పూర్తి అయిన రైల్వే ఇన్స్‌ట్యూట్ల పాలక మండలీలకు ఎన్నికలు నిర్వహించాలని రైల్వే నిర్ణయించింది. ఇందులో భాగా కీలక పదవులు అయిన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి పదవులతోపాటు లలిత కళలకు సంబంధించిన పదవుల నిర్వహణ నిమిత ంత ఆరుగురు కమిటీ సభ్యులను ఎన్నుకునేందుకు నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఆయా అభ్యర్థులను ఎన్నుకునేందుకు ఈ నెల 2న నందలూరులో 10న గుంతకల్లు, గుత్తి రాయచూరులలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో నందలూరు, గుత్తిలలో రైల్వే మజ్దూర్ యూనియన్ ప్యానెల్స్, రాయచూరులో ఎంప్లయిస్ సంఘ్ ప్యానెల్‌లు విజయం సాధించాయి. ఇక గుంతకల్లు రైల్వే ఇన్స్‌ట్యూట్ పాలక మండలికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 927 మంది ఓటర్లు ఉండగా వీరిలో 810 మంది ఓ టర్లు తమ ఓటు హాకు ్కను వినియోగించుకోవడంతో మొత్తం పోలింగ్ 87.37 శాతం నమోదైంది. ఎంపి, ఎమ్మెల్యేల సాధారణ ఎ న్నికలను తలపించే రీతిలో సాగిన ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. గత ఎ న్నికల్లో గెలుపందిన రైల్వే మజ్దూర్ యూనియన్ బలపర్చిన మేఘశ్యాం ప్యానల్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం, అవినీతి, అక్రమాలు, సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వంటి అంశాలను, తప్పిదాలను ఎండగడుతూ ఓటర్ల దృష్టికి తీసుకెళ్లే విధంగా ఎంప్లాయిస్ సంఘ్ ప్రచారం నిర్వ హించింది. తమదే విజయమని ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కార్యదర్శి అభ్యర్థిని మార్చకుండా, కొత్త వారితో ఏర్పడ్డ ప్యానల్‌తో ఎన్నికల బరిలో దిగింది. సంయుక్త కార్దయర్శి కోశాధికారి పదవులతోపాటు మరో ఆరుగురు కమిటీ సభ్యులు గెలిచిన, అత్యంత కీలకమైన కార్యదర్శి పదవి మాత్రం ఎఆపల్లయీస్ సంఘ్ ప్యానల్ నుంచికార్యదర్శిగా బరిలో దిగిన మల్లికార్జునకు వరించింది. మల్లికార్జున 426 ఓట్లు లభించగా, మేఘాశాబ్యాంకు 284 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో ఎంప్లాయిస్ సంఘ్ కార్యదర్శి అభ్యర్థి మల్లికార్జున తన సమీప ప్రత్యర్థి మేఘశ్యామ్‌పై 142 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో వ్యతిరేక ఓటుతో మేఘశ్యాం అపజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసిన మునీర్ బాషాకు 188 ఓట్లతో, కోశాధికారిగా పోటీ చేసిన యల్లప్ప 128 ఓట్ల మెజార్టీలతో, కమిటీ సభ్య లుగా చంద్రమౌళి-231, యస్‌కె. మహబూబ్ బాషా-72, సయ్యద్ ముజఫర్-52, నతాని యోల్-74, రంగస్వామి-102, వహీద్ అలీ షేక్‌లు మెజార్టీతో గెలుపొందినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# 30న శ్రీరామనవమి ఆస్థానం

## – 31న పట్టాభిషేకం



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. 30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్స వర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. 31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్స వం నిర్వహిస్తారు.

# సిఎం జగన్ ఓటమే అందరి లక్ష్యం

- అందుకే పిడిఎఫ్‌తో పరస్పర ఒప్పందం- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు
- మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపికే.. 2వ ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్‌కు - పార్టీ శ్రేణులకు, ప్రజలకు మాజీ మంత్రి పరిటాల సునీత సూచన



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా నిరంకుశ పాలన సాగిస్తున్న సిఎం జగన్ ఓటమే ఇప్పుడు అందరి లక్ష్యంగా మారిందని సిపిఐ రాష్ట్ర నాయకులు రామకృష్ణతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన బుద్ధి చెప్పేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో అవకాశం వచ్చిందన్నారు. అందుకే అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అన్ని పక్షాలతో కలిసి వెళ్తున్నామని ఆమె చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ రామకృష్ణ, సిపిఐ ముఖ్య నాయకులతోపాటు పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు, ఏజెంట్లతో ఆమె సమావేశమయ్యారు. పార్టీ అధిష్టానం సూచన మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులతో పరస్పరం అవగాహనతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. అందుకే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి వేయాలని, రెండవ ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్‌కి వేయాలని సూచించారు. అదే సందర్భంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసే వారు రెండవ ప్రాధాన్యత ఓటు టీడీపీకి వేసేలా సహకరిస్తున్నారని సునీత అన్నారు. సమయం లేనందున ఈ విషయాన్ని ఎక్కువమందికి చేర్చాలన్నారు. అన్ని చోట్ల అన్ని ఎన్నికల్లో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న వైసీపీకి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే పట్టభద్రుల ఎన్నికలకు సర్వం సిద్ధం

### - పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న బ్యాలట్ బాక్సులు

### - నేటి ఉదయం 8 నుంచి సా.4గంటల వరకు పోలింగ్

**తొట్టంబేడు, మార్చి 12 ప్రభాతవార్త:** తూర్పు రాయలసీమ నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు సంబందించి ఎంఎల్‌సి, పట్టభద్రుల ఓటర్లు ఎన్నికలకు సంబందించి అన్ని ఏర్పాట్లుపూర్తిశామని ఎఈఆర్ మరియు ఆర్డీవో కెఎస్.రామారావు వివరించారు. ఈసందర్భంగా ఆదివారం స్కిట్ కళాశాలలో శ్రీకాళహస్తి డివిజన్‌లోని 8మండలాలకు సంబందించి పూర్తి వివరాలను వెల్లడించారు. డివిజన్ పరిధిలో 25 పోలింగ్ కేంద్రాల్లో 15043 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, 811మందిఉపాధ్యాయ ఓటర్లు , ఇతరులు ఇద్దరు ఉన్నారన్నారు. ఎన్నికల్లో విధులు ఎలా నిర్వహించాలో పిఒ, ఎపిఒలు, సెక్టోరల్ అధికారులుతో పాటు పోలీసు సిబ్బంది ద్వారా వారివారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఓటు ఎలా వేయాలో తెలియజేస్తారన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుందని, ఇప్పటికే సంబందిత ఓటర్లకు స్లిప్పులను పంపిణీచేశామన్నారు.ఓటు వేసే ప్రతి ఒక్కరు తమ ఆధార్‌కార్డు, లేదా ఓటర్‌కార్డు తప్పక తీసుకురావాలన్నారు. ప్రతి రూట్‌కు బస్సులను ఏర్పాటుచేశామని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటుచేయడంతోపాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేశామన్నారు. పట్టభద్రుల ఎన్నికలపోలింగ్ కేంద్రాలకు సంబందించి పోలింగ్ స్టేషన్‌నంబర్ 238 సరస్వతీబాయి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రూం నంబర్ 13, జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల బూత్ నంబర్ 239, రూం నంబర్ 22 సరస్వతీబ్లాక్ మరియు 239ఎ రూంనంబర్ 20, 239బి రూం నంబర్ 19 సరస్వతీబ్లాక్, కొత్తపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం 240, రూం నంబర్ 18, 240ఎ రూంనంబర్ 5, తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రూంనంబర్ 2 ఏర్పాటుచేసినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌కు సంబందించి ఎఈఆర్ఓ మరియు ఆర్డీవో రామరావు మాట్లాడుతూ ఎన్నికలకు సంబందించి రేణిగుంట గ్రాడ్యుయేట్స్‌కు పోలింగ్ కేంద్రాలు 235, 236, 236ఎ, టీచర్స్ పోలింగ్ కేంద్రం 117, ఏర్పేడు మండలంలో 237, 237ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రానికి సంబందించి 118, శ్రీకాళహస్తి 238, 239, 239ఎ, 239బి, 240, 240ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రం 119, నారాయణవనం 246, 246ఎ, టీచర్ల పోలింగ్ కేంద్రం 125, తొట్టంబేడు 241, టీచర్ల పోలింగ్ కేంద్రం 120 కెవిబిపురం బూత్ నంబర్ 245, టీచర్ల పోలింగ్ కేంద్రం 124, పిచ్చాటూరు 247 పోలింగ్ కేంద్రం, టీచర్ల పోలింగ్ కేంద్రం 126, నాగలాపురం 248, టీచర్ల పోలింగ్ కేంద్రం 127ను ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం మధ్యాహ్నం భోజనవిరామం తర్వాత పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్‌బాక్సులు, బ్యాలెట్‌పేపర్లు, ఇతర సామగ్రిని అందించి పటిష్టపోలీసు బందోబస్తుతో ఆర్టీసి బస్సుల్లో వారివారి కేంద్రాల వద్దకు చేర్చారు. పోలింగ్ కేంద్రంలో పిఒలు ఇచ్చిన పెన్‌తోనే ఓటు వేయాలని తెలిపారు.



పోలింగ్ సామగ్రిని తీసుకెళ్తున్న సిబ్బంది

# కనిగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం

## - అదుపు తప్పి కారు బోల్తా.. ఇద్దరు మృతి

**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త** కనిగిరి సమీపంలో కాశిరెడ్డి కాలనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారులో విజయవాడ వైపు నుంచి నెల్లూరు వైపు కనిగిరి మీదుగా వెళ్తుండగా ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడింది. కల్వర్టుని ఢీకొని పల్టీలు కొటి ్ట బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా స్థానికులు 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం కనిగిరి ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం రాంపాడు గ్రామానికి చెందిన నర్రా రామకోటయ్య సతీమణి వాణి కుమారుడు బ్రహ్మేశ్వరావులు గుంటూరులో జరుగు వివాహానికి సొంత కారులో బయలుదేరడం జరిగింది. వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యంలో నిద్ర మంపుకు గురై తెల్లవారుజామున కాశిరెడ్డికాలనీలో కారు సైడు కల్వర్టును ఢీకొని మూడు పల్టీలు కొట్టడం జరిగింది. తండ్రి, కుమారులు అయిన రామకోటయ్య, బ్రహ్మేశ్వరరావులు అక్కడికక్కడే మృతి చెందగా కొన ఊపిరితో బ్రహ్మేశ్వరరావు తల్లి వాణి కొట్టుమిట్టాడుతుంది. అక్కడ గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై ్స మృతదేహాలను పోస్టుమార్టంకు వైద్యశాలకు తరలించారు.

# జగన్ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం

## ఓటమి భయంతోనే ఓట్ల మార్పిడికి ప్రతిపక్షాల నిర్ణయం

### - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, మార్చి 12 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం ఉందని ప్రతి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు గెలుపొందుతుండటమే ఇందుకు నిదర్శనమని,ల ప్రుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం వైసిపి అభ్యర్థులనే, పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆదరిస్తారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ వేడుకలను అనంతపురం జిల్లా కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఓట్లమార్పిడి చేసుకోవాలని నిర్ణయం తీసుకోవడం వారిలోని ఓటమి భయాన్ని తెలియజేస్తోందన్నారు. ప్రతిపక్షాలకు ఆత్మ విశ్వాసం లేక మాకు మీరు ఓటు వేయండి, మీకు మేము ఓటు వేస్తామని ఒప్పందం చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ఎన్నికల బరిలో దిగిన టిడిపి నేడు పిడిఎఫ్ అభ్యర్థులకు రెండో ప్రాధాన్యత ఓటు వేయాలని సూచిస్తుండటం తమకు బలం ఉందని చెప్పుకుటున్న పిడిఎఫ్ రెండో ప్రాధాన్యత ఓటు టిడిపికి వేయాలని చెప్పుకుంటుండటం ప్రజలను మోసం చేయడమే




ఆవిర్భవించిందన్నారు. మహా నేత వైఎస్ఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకుని నేడు ముఖ్యమంత్రి సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు.

# తిరుమలలో అధికార వికేంద్రీకరణ జరగాలి

### - జెఇఒ అధికారి ఉండాలి! - విశ్రాంత న్యాయమూర్తిగా కనీస గౌరవం లేదు - జస్టిస్ ఈశ్వరయ్య సంచలన వ్యాఖ్యలు

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులను దేవుడిని చూడకముందే నెట్టివేస్తున్నారని, విఐపి బ్రేక్‌లోనూ భక్తులను ఆలయంలోపల సిబ్బంది దేవుడ్ని చూడండి అంటూ నెట్టివేస్తున్నారని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. విశ్రాంత న్యాయమూర్తి అని కూడా చూడకుండా ఆలయంలో నెట్టివేయడం సమంజసం కాదని, తనపట్ల ఆలయ సిబ్బంది దురుసుగాప్రవర్తించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కనీసం విశ్రాంత న్యాయమూర్తిగా తనకు తగిన గౌరవం ఇవ్వలేదని అసహనం చెందారు. గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తిగా పనిచేశానని, తెలుగురాష్ట్రాల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశాననిఅన్నారు. తిరుమలలో సామాన్యభక్తులకు మెరుగైన సేవలందాలంటే అధికార వికేంద్రీకరణ జరగాలని అభిప్రాయపడ్డారు. ఇఒ అధికారే అన్ని పనులు చేయలేడని, తిరుమలకు జెఇఒఅధికారిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని వర్గాలకు చెందిన హిందువులను పాలకమండలిలో సభ్యులుగా నియమించాలన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తిరుమలకు వచ్చే భక్తులకు కనీసం దేవుడ్ని చూడకుండా నెట్టివేస్తుండటం మంచిదికాదన్నారు. ఆదివారం ఉదయం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు.



# మానవహక్కులకు భంగం కలుగకూడదు

## గవర్నర్ అబ్దుల్ నజీర్



గవర్నర్ అబ్దుల్ నశీర్‌తో మానవ హక్కుల కమీషన్ చైర్‌పర్సన్ మందాత

**విజయవాడ, మార్చి12,ప్రభాత వార్తప్రతినిధి:** రాజ్యాంగం ,ప్రజాస్వామ్యం కల్పించిన హక్కులన్నింటిని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ వా ్యఖ్యానించారు.మానవ హక్కుల వినియోగానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను మానవ హక్కులు కమిషన్ చైర్‌పర్సన్ జస్టిస్ మంధాత సీతారామమూర్తి ్త మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఆయనతో పాటు సభ్యుడు(జుడిషియల్) దండే సుబ్రహ్మణ్యం, నాన్‌జ్యూడిషియల్ సభ్యుడు డాక్టర జి.శ్రీనివాసరావులు రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను కలసుకున్నారు. కొద్ది సేపు బేటీ అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను డా క్టర్ శ్రీనివాసరావు రచించిన "ఎ భారత్‌లో అవినీతిని ఎదుర్కోవడంలో- అవినీతి నిరోధక సంస్థల పాత్ర" అనే ప్రతిని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్‌కు అందించారు.ఈ పుస్తకాన్ని పరిశీలించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ రచయితను అభినందించారు. ఇటువంటి పుస్తకాలు సామాజిక జాగృతిని కలిగిస్తాయన్నారు. అవినీతిని అందరు ప్రతిఘటిం చాలన్నారు. మానవహక్కుల కమిషన్ ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు గురుతర బాధ్యతను పోషిస్తుందన్నారు. మానవ హకు ్కలకు భద్రతను కల్పించే దిశలో ప్రతి ఒక్క వ్యవస్థ వ్యవహరించాలన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కలిగించిన మానవ ప్రాథమిక హక్కుల పరిరక్షణ విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

# పోడు సాగు భూముల నుండి గిరిజనులను వెళ్ళగొట్టేందుకు కేంద్రం ఆదేశాలు

### మాజీ యంపి, ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ డా.మిడియం బాబూరావు

**రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త** కంద్రప్రభుత్వం 20 రాష్ట్రాల్లో కొండపోడు సాగు చేసుకుంటూ అర్జీ చేసుకున్న 42 లక్షల మందిని పోడు భూముల నుండి ఈఏడాది జూన్ 12 తేదీ లోపు ఖాళీ చేయించాలని అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కేంద్రం ఆదేశాలను జారీ చేసినట్లు భద్రాచల పార్లమెంట్ మాజీ యంపి, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ డా.మిడియం బాబూరావు ఆరోపించారు. ఆదివారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ గ్రామంలో ఒకార్యక్రమానికి వచ్చారు. ఈసందర్భంగా పాత్రికేయులుతో డా.బాబూరావు మాట్లాడుతూట్రైబుల్ ఎడ్వయిజరీ కమిటీ పేరుకే ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 450 గ్రామాలు షెడ్యూల్ ఏరియా బయట ఉన్నాయన్నారు. వాటిని షెడ్యూల్ ఏరియా కలిపడానికి టిపిసి కృషి చేయవచ్చునని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల పోడు భూములకు మాత్రమే హక్కు కల్పించి మిగతా 5లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు కల్పించడానికి అనేక షరతులు విదించడం ఎంతవరకూ న్యాయమని అన్నారు. పోడు హక్కుకు గ్రామసభల తీర్మానం ప్రామాణికం కాగా, జిల్లాకమిటీ నిర్ణయాన్ని పరిగణిలోకి తీసుకుంటున్నారన్నారు. ఐటిడిఏలు నిర్వీయమవుతున్నాయని, కనీసం పాలకవర్గ సమావేశాలను నిబందనల ప్రకారం జరుపటం లేదన్నారు.న జిఒ నెంబరు.3 లో గిరిజనులకు పూర్తి అన్యాయం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు పుట్టా రామరాజు ఆయన వెంట ఉన్నారు.

# శ్రీశైలంలో మాస్టర్‌ప్లాన్‌కు సన్నాహాలు

## ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



**శ్రీశైలం ప్రాజెక్టు,మార్చి12,ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంలో మాస్టర్‌ప్లాన్‌కు రంగం సిద్ధం చేస్తునట్లు ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పునరుద్ఘాటించారు.ఆదివారంనాడు శ్రీశైలం చేరుకున్న ఆయన భ్రమరాంబ అతిది గృహంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న పాల్గొన్నారు.కాగా క్షేత్రబివృద్ధి అనేది రాబోవు 30,40 సంవత్సరాల పరిస్థితిని అంచనవేస్తు అబివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే మాస్టర్‌ప్లాన్ అమలుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమ్మతం తెలపడం జరిగిందని వివరించారు.క్షేత్రవైభం నలుదిశాల వ్యాపించే విధంగా భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకోని ప్రణాళికలను రూపోందించడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా ఆలయంను పెద్ద ఎత్తున అబివృద్ధి చేయాలని ఇటివల సంభాషనలో ముఖ్యమ ంత్రి ఆదేశించడం జరిగిందని తెలపారు.శ్రీశైలంలో ప్రధానమైన సమస్య అటవిశాఖ,ఆలయంకు సంబందించిన భూముల విషయంలో డిమార్కకేషన్ లెకపోవడం వలన మన ఆలయం భూములు పరిది ఎంత వరకు ఉన్నదాంట్లో అటవిశాఖ నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని చెప్పారు.దినిని దృష్టిలో ఉంచుకోని రెవిన్యూశాఖ మంత్రిని,అటవిశాఖ మంత్రిని,ఉన్నాతాదికారులను విజయవాడలోని సెక్రటేట్‌లో సమావేశ పరచి వారందరి సమక్షంలో ఒక అంగికారంకు వచ్చి సర్వే చేసేందుకు ఆదేశాలను ఇప్పించడం జరిగిందని అన్నారు.త్వరలోనే భూముల అప్పగింతకు వారంరోజులలోపే ఒప్పందం కుదుర్చుకునేందుకు సన్నద్ధం చేయడం జరుగుతుందని పేర్కన్నారు.అదే విధంగా ఆలయంకు సంబందించి భక్తుల సంఖ్యా రోజురోజుకు పెరుగుతున్న నేపధ్యాంలో వసతి సముదాయంను పెంచే యేచన చేయడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికే నిర్మించిన గణేష్ వసతి సముదాయంను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంబించేందుకు ఏరా ్వట్లు చేయడం జరుగుతుందని చెప్పారు.దేవస్థానంకు సంబందించి ఆలయప్రాంగణలోని అసు ్తలను ట్రాన్స్ ఫ్‌రెంటుగా ఉన్నాయని తెలిపారు.రాష్ట్రంలో ఉన్నా అన్ని ఆలయాలకు సంబందించిన వివారాలను అన్‌లైన్ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని అన్నారు.కే ంద్రప్రభుత్వం ఇప్పటికే ప్రసాదం స్కిం ద్వారా అబివృద్ధి పనుకు నిధులను కేటాయించడం జరిగిందని చెప్పారు.ఇంకా ప్రసాదం స్కిం ద్వారా నిధులను కేటాయించేందుకు అవకాశం కల్పించమని అడగడం జరుగుతుందని వ్యాక్యనించారు.శ్రీశైలక్షేత్రం అబివృద్ధిలో బాగంగా పర్యావరణ పరిస్థితిని కూడా దృష్టిలో ఉంచుకోని ముందుకుపోవడం జరుగుతుందని అన్నారు.ఉగాది పర్వదినం సందర్బంగా అన్ని ఏర్పాట్లును చేసేందుకు అదికారులు సన్నదం అవుతుడడం జరుగుతుందని చెప్పారు.భక్తులకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయడం జరుగుతుందని తెలిపారు.

# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్త జనం

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయం

**శ్రీకాళహస్తి,మార్చి 12 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం శివభక్తులతో కిట కిట లాడింది. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు తిప్పలే. సరైనా సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలనుసజావుగా సాగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు.దాంతో ఆలయంతో పాటు పట్టణం కిట కిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవికావటంతో భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వారంలో ఒక్క బుధ,గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు. పాలకులు శివరాత్రి సందర్భంగా చూపుతున్న శ్రద్ధ తరువాత చూపటం లేదు. దాంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారుల వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాదీనం అన్నట్లు మారింది.

**తరచూ బదలీలతో గందరగోళం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టాల్సిన సంస్కరణలను గాలికి వదలిపెట్టి అవసరం లేని నిర్ణయాలను తీసుకుంటున్నారు. వారానికి 15రోజులకొక మారు బదిలీలతో పరిపాలన కుంటుపడే ప్రమాదం చోటు చేసుకుంటుంది. అయితే క్రమశిక్షణే లక్ష్యం అయినపుడు బదిలీలతోనే సరిపోతుందా? అని చర్చించుకుంటున్నారు.ఇక ఆలయంలోని బదలీలకు సంబంధించి రెగ్యూలర్ ఉద్యోగులను ప్రాధాన్యత లేని సీట్లు కేటాయిస్తూ కైలాసగిరుల్లో నియమించిన ఉద్యోగులను ప్రాధాన్యత సీట్లు కేటాయించటం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తిచోటు చేసుకుంది.ఇక ఆలయ పాలనలో సమన్వయ లోపం అస్తవ్యస్తంగా మారింది.

**మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్త రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్తక్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.

## ఘంటా ఇందిర స్మారక మల్లెతీగ జాతీయ స్థాయి కార్టూన్‌ల విజేత బొమ్మన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఘంటా ఇందిర స్మారక మల్లెతీగ జాతీయ స్థాయి కారు ్టనుల పోటీ విజేతగా బొమ్మన్ నిలిచారు.ఆయనకు రూ.10వేల నగదు బహుమతి, విలువైన జ్ఞాపిక అందజేస్తారు.గత నాలుగేళ్ళగా వరుసగా ఆరోగ్య,వైద్య,సామాజిక సేవకురాలు,రచయిత్రి ఘంటా ఇందిర స్మారకార్థం మల్లెతీగ సాంస్కృతిక సాహిత్యసేవ సంస్థ కార్టూనుల పోటీని నిర్వహిస్తుంది.ఈ ఏడాది నిర్వహించిన కార్టూనుల పోటీకి సుమారు 400 కార్టు ్టనులు జాతీయ స్థాయిలో అందాయి.ఈ పోటీ ఫలితాలను ఆదివారం కృష్ణాతీరంలో విడుదల చేసారు.వీటిలో ద్వితీయ బహుమతి హైదారాబాద్‌కు చెందిన మాదవ్ గెలుచుకున్నారు,ఆయనకు రూ.5000ల నగదు,విలువైన జ్ఞాపిక లభిస్తుంది. ప్రత్యేక బహుమతులను వల్లూరి కృష్ణ(హైదారాబాద్), పి.చిదంబరం(విజయవాడ), జెన్నా(విశాఖపట్టణం),ప్రసిద్ధ(హైదారాబాద్), భూపతి (కరీంనగర్), గోపాలకృష్ణ(పెనుగొండ),డి.శంకర్(కోరుట్ల), ఆది నారాయణ(విజయవాడ), నాగిశెట్టి(విజయవాడ), ఎన్.శేషయ్య (తిరుపతి), పైడి శ్రీనివాస్(వరంగల్), వినోద్(సఃనిటిపల్లి), అరుణ్(హైదారాబాద్), మురళీధర్(విజయవాడ) లభించారు. వీరికి ఒక్కొక్కరికి రూ.500నగదు, విలువైన జ్ఞాపిక అందజేస్తారు.విజేతలకు బహుమతులను ఏప్రిల్ మాసాంతంలో అందజేస్తారు.ఈ ఫలితాల ప్రకటన సందర్భంగా జరిగిన కారక్రమంలో మల్లెతీగ వ్యవస్థాపక అధ్యక్షులు,సీనియర్ కార్టూనిస్టు కలిమిశ్రీ, వైజెటీవీఎండీ గంగాధర్, మల్లెతీగ బాధ్యులు కె.సంపత్,చొప్పా రా ఘువేంద్రశేఖర్, కుర్రా సురేష్‌బాబు, ఎజీ ప్రసన్నకుమార్‌లు పాల్గొన్నారు.



వార్త

ప్రతీకార చర్యలతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి. జాన్ రస్కిన్

-ఫ్రాన్సిస్ బేకన్

# శాశ్వత అధ్యక్షపీఠంవైపు జిన్‌పింగ్ !

నిత్యం ప్రపంచదేశాల నోట నలిగే మాట చైనా లేదా ఆ దేశం అధ్యక్షుడు జిన్‌పింగ్. తనదైన శైలిలో పాలన వ్యవహారాలు, సంస్కరణల పేరుతో ముందుకుపోవడం, ఇతరదేశాల సరిహద్దుల్లో మాటువేసి చొరబాట్లకు ఉపక్రమించడం వంటివాటిలో ఆరితేరిన వ్యూహాలు అమలు చేసే జిన్‌పింగ్ చైనాకు ఇపుడు వరుసగా మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆయన మదిలో చైనాకు శాశ్వత అధ్యక్షుడుగా కొనసాగాలనే ఉంది. అయితే అందుకు పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో ఆయన చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభల్లోనే తనను అధ్యక్షుడుగా ప్రకటించేందుకు అనువైన పావులు కదిపారు. కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి నాయకుడు జిన్‌పింగ్ మాత్రమేనని చెప్పాలి. చైనా కమ్యూనిస్టుపార్టీ నిర్ణయాలకు ఆమోదం వేయడంవల్ల చైనా పార్లమెంటు ఇకపై జిన్‌పింగ్ రబ్బర్ స్టాంప్‌గా వినియోగించుకోవచ్చన్న భావన కూడా ఉంది. వాస్తవానికి 2012లో చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్ తొలిసారి బాధ్యతలు చేపట్టారు.ఆ సమయంలో ఆయన్ను చైనాలో ఉదారవాద కమ్యూనిస్టు నాయకుడని కొందరు అంచనావేసారు. కుటుంబ నేపథ్యం, ఆయన వ్యక్తిగత శైలి వంటివి పరిగణనలోనికి తీసుకుని వేసిన అంచనాలు ఈ పదేళ్లలో తప్పయ్యాయి. మావోజెడాంగ్ తర్వాత అత్యంతశక్తివంతమైన పాలకుడిగా ఎదిగారు. తనకు వ్యతిరేక కూటమి కట్టినవారిని జైళ్లకు పంపించారు. అసమ్మతిని పైకి ఎక్కడా కనిపించనీయకుండా తనదైన నిరంకుశ వాదాన్ని అమలుచేసారు. ఆధునిక చైనా ఆశయం కోసం అన్నివనరులను ఉపయోగించి నిర్దాక్షిణ్యంగా వ్యవహరించారు. చైనీయుల జీవనశైలిలోని ప్రతి అంశంలోకి జిన్‌పింగ్ చొరబడ్డారనే చెప్పాలి. 1974లో పార్టీ అధ్యక్షుడుగా మొదలైన జిన్‌పింగ్ ప్రస్థానం 1999లో ఫుజియా ప్రావిన్స్ గవర్నర్ ఆ తర్వాత జింగ్జియాంగ్ ప్రావిన్స్ పార్టీ చీఫ్‌గాను అనంతరం అత్యంత రద్దీనగరం షాంఘై పార్టీ చీఫ్‌గా కూడా వ్యవహరించి పార్టీలోని అన్ని వ్యవస్థలను పూర్తిగా ఆకళింపు చేసున్నారు. పార్టీపై పూర్తిస్థాయి పట్టును సాధించేందుకు అహరహం శ్రమించారు. ఇపుడు మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నికకావడంతోపాటు సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఛైర్మన్‌గా కూడా ఎన్నిక కావడంతో అటు సాయుధ దళాలు, ఇటు పాలన యంత్రాంగం పూర్తిగా జిన్‌పింగ్ తనచేతుల్లోకి తీసుకోగలిగారని స్పష్టం అవుతోంది. చైనాలో ప్రస్తుతం కొనసాగుతున్న 14వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ స్థాయీ సంఘం జాతీయ మహాసభల్లోనే ఈ నిర్ణయం ప్రకటించడంలో జిన్‌పింగ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఐదురోజులుగా బీజింగ్‌లోని గ్రేట్ హాల్‌ఆఫ్ పీపుల్స్ వేదికగా జరుగుతున్న ఈసమావేశాలే ఇపుడు జిన్‌పింగ్‌ను ముచ్చటగా మూడోసారి అధ్యక్షుడుగా కొనసాగేందుకు కీలకం అయ్యాయి. సుమారు 2952 మంది సభ్యులు హాజరయిన ఈ సమావేశాల్లోనే జిన్‌పింగ్‌ను చైనా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. జిన్‌పింగ్ తనకు అనుయాయులైన వారినే ఉపాధ్యక్షుడు, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్లుగా నియమించుకున్నారు. ఉపాధ్యక్షుడుగా హ్యాన్‌ఝంగ్, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా గ్జావో లెఝిలను నియమించుకోవడం ద్వారా అటు ఎన్పీసీలో కూడా ఆయన పట్టు సడలిపోకుండా జాగ్రత్తలు తీసుకోగలిగారు. వాస్తవానికి జీరో కొవిడ్ పాలసీతో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా లక్షలాదిమంది చైనాలో రోడ్లమీదకు వచ్చారు. ఆయన దిగిపోవాలని నిరసనలతోపాటు పలుచోట్ల అల్లర్లకు సైతం దిగారు. తదనంతరం జిన్‌పింగ్ నాయకత్వంపై చైనాలో వ్యతిరేకత పెరుగుతుందని అందరూ భావించారు. అయితే అంచనాలను తల్లకిందులు చేస్తూ మూడోసారి అధ్యక్ష పీఠంపైకి వచ్చారు. అసలు పోటీ అనేదే లేకుండా అధినేతగా ఎన్నికయ్యారు. దీనికితోడు సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలు కూడా జిన్‌పింగ్‌కే రావడంతో ఇక చైనా అధినేతకు తిరుగులేకుండాపోయింది. దీనికితోడు చైనా రక్షణరంగానికి భారీగా కేటాయింపులు పెంచారు. బడ్జెట్‌లో యుద్ధానికి సన్నద్ధం అవుతున్నారా అనేంతగా నిధులు కేటాయింపులు పెరిగాయి. అలాగే ఆర్మీ బలగాలకు సైతం ఎక్కువప్రాధాన్యతనిచ్చారు. తనసైనిక బలగాలను ఎప్పటికప్పుడు విస్తరిస్తూ వచ్చిన జిన్‌పింగ్ తనకు సరిహద్దుగా ఉన్న దేశాలపట్ల కూడా అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తూ అవసరమైతే సైనిక చర్యకు సైతం దిగుతామన్న హెచ్చరికలతో తన పాలనతీరును బయటపెట్టుకున్నారు. అగ్రరాజ్యం అమెరికాతో బెడిసిన సంబంధాలు, ఉప్పునిప్పుగా కొనసాగుతున్న వైనం తెలిసిందే. వీటికితోడు ఉక్రెయిన్‌పై దండయాత్రలో రష్యాకు మద్దతుగా నిలవడంతోపాటు పాకిస్థాన్‌కుసైతం అండదండలివ్వడం వంటివి ప్రపంచంలోని కొన్ని దేశాలకు సుతరాము నచ్చడంలేదు. అయినా కూడా జిన్‌పింగ్ తన స్థాయిలో తాను ముందుకు దూసుకుపోతూనే ఉన్నారు. మూడుపర్యాయాల పాలన కాలంలో అసమ్మతివాదులందరినీ జైళ్లకు పంపించారు. ఉయ్‌ఘర్ ముస్లింను మరో మాటే లేకుండా అణిచివేత కార్యాచరణను అవలంభించారు. డిటెన్షన్ సెంటర్లలో వారిని చిత్రహింసల పాలు చేసినట్లు చైనాపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ కూడా విమర్శలుచేసింది. తైవాన్‌పై సైనిక చర్యకు ఉపక్రమించడం, భారత్‌తోను కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న చైనా ఇతర దేశాలు అంతుబట్టని విదేశాంగ విధానం అమలుచేస్తున్నదని నిష్కర్షగా చెప్పవచ్చు. ఈనేపథ్యంలో మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన జిన్‌పింగ్ ఇక పాలనతీరు ఏక్రమంలోకి మారుతుందోనని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

చట్టాలు లేకుండా ప్రభుత్వాలు ఉండగలవుకాని, ప్రభుత్వాలు లేకుండా చట్టాలు ఉండవు.



రస్సెల్

బలహీనమైన, వివేకరహితమైన ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఉండదు. అట్టి ప్రభుత్వం వెంటనే ఆ స్థానాన్ని ఇతరులకు వదిలేయాలి.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### ప్రజారోగ్యానికి పెనుసవాల్

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పెరుగుతున్నయాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రజారోగ్యానికి పెనుసవాలు విసురుతోంది అన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికల పట్ల మన ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇష్టారాజ్యంగా యాంటీ బయాటిక్స్ వాడకంతో శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా తగ్గి అంటు వ్యాధులనిర్వహణలో అనేక సమస్యలకు దారితీసి, పేషెంట్లను తీవ్రఅనారోగ్యం పాలుచేస్తుంది.యాంటీ బయోటిక్స్ అధికంగా వాడితే అది మరణానికి కూడా దారి తీయవచ్చునని సదరు నివేదిక హెచ్చరించింది. దీంతోపాటు రోగుల వైద్య వ్యయాన్ని జీవిత కాలాన్ని కూడా ప్రభావితం చేస్తోంది. ఎఎంఆర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా యేటా మృత్యువాతపడుతున్న వారి సంఖ్య ఏడు లక్షలకుపైగా ఉంటుందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యల్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### వాయిదా పాలన!

రాష్ట్రపాలనలో ప్రతిఅంశం వాయిదాలతో కొనసాగడం ఆశ్చర్యంగా ఉంది. ఉద్యోగుల వేతనాల చెల్లింపుల నుంచి పాఠశాల విద్యార్థులకు ఉద్దేశించిన రాగి జావ పథకం వరకు వాయిదాలే. ఫ్యామిలీ ఫిజీషియన్ అంటూ మూడు సంవత్సరాల ఉంచి ఊదరగొడుతున్నారు. ఈ ఆర్భాటపు ప్రకటనలు పతాక శీర్షికల్లో వచ్చేలా మీడియాను మేనేజ్ చేస్తారు. వాయిదా ప్రకటనలు అందుకు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఇలా వాయిదా వేయడంలో కోర్టులను మరిపిస్తున్నారు. సలహాదారులు ఎక్కువైన కొద్దీ సమస్యలు కూడా పెరుగుతున్నాయి అనుకోవాలి. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎవరిని నమ్మాలి?

ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా ఉంది. వృద్ధి రేటు అత్యధికం అంటూ నిత్యం పత్రికల్లో పతాక శీర్షికల్లో వచ్చేప్రకటనలు చేస్తున్నారు.మరోవైపు సకల సలహాదారు సజ్జలగారు కొవిడ్ వలనే ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. అందువలనే ఉద్యోగుల బకాయిలు చెల్లించలేకపోతున్నామని చెబుతున్నారు. మరోవైపు ఆర్థిక మంత్రి ఎక్కువ కాలం అప్పుల కోసం ఢిల్లీలోఉంటున్నారు.అడిగిన సమాచారంఇవ్వడం లేదని కేంద్ర గణాంక తనిఖీసంస్థ కాగ్‌గగ్గోలు. ఈ విషయాలు పత్రికలవారు రాస్తే దుష్ప్రచారం అని మూకుమ్మడి ఎదురుదాడికి దిగుతారు. ఇక ఏది నమ్మాలి? ఎవరిని నమ్మాలి?

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దర్యాప్తు మరింత లోతుగా జరగాలి?

వివేకానంద రెడ్డి హత్యపై పరస్పరవిరుద్ధ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సిబిఐ విచారణ మరింత లోతుగా జరగాలి. హత్య జరిగిన రోజు అక్కడ ఉన్నవారందరినీ విచారించాలి. అలాగే కాల్ డేటా కూడా ఒకవైపు నుంచి కాకుండా ఆ కాల్స్ ఎవరికి వెళ్లాయో వారికాల్‌డేటా, వాఙ్మూలంకూడా తీసుకోవాలి. అలాగే రాష్ట్ర పోలీసుల వైఫల్యం కూడా పరిగణనలోకి తీసుకొని వారి పాత్రపైన కూడా విచారణజరగాలి.హత్యను కప్పిపుచ్చుకోవడానికి, సాక్ష్యాలు లేకుండా చేయడానికి ప్రణాళికబద్ధంగా కుట్ర జరిగింది. అది కూడా నేరమే కదా? నేరాన్ని రాజకీయ ప్రత్యర్థులపై నెట్టడంకూడా కుట్రలోభాగమే. ఎన్నికల్లో లబ్ధి పొందడానికివివేకానందరెడ్డి హత్యచేశారాఅనేకోణంలో విచారణ జరగాలి.న్యాయస్థానం ఈ మేరకు సుమోటోగా ఆదేశాలు ఇవ్వాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అవినీతిని అరికట్టాలి

అవినీతి లేని సమాజం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకతను పాటించి అవినీతికి ఎక్కడ చోటు లేకుండా సమూలంగా అరికట్టాలి. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో ప్రజలకు విజిలెన్స్ అవర్నేస్ కార్యక్రమాలు నిర్వహించాలి. యాంటీ కరెప్షన్ సంస్థలను ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడాలంటేనే అధికారులు, నాయకులు భయపడేలా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి. కేవలం చట్టాలు చేసి చేతులు దులుపుకోవడమే కాదు వాటిని సక్రమంగా అమలు చేసే యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-ఎం.ప్రభాకర్, తాడిచర్ల, భూపాలపల్లిజిల్లా

### న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం.ఇందుకు గతకొంత కాలంగా సుప్రీం కోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్లు, నేరపరిశోధన విభాగాల్లోని ఖాళీలనుకూడా భర్తీచేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్షపడటం లేదు. దీంతో ఘరానాపెద్దలు, మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. న్యాయ వ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రపాలకులు న్యాయవ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలి.

-జి.అశోక్, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సిపిఆర్‌పై అవగాహన పెంచాలి

**సిపిఆర్ ప్రక్రియ ద్వారా సత్ఫలితాలు పొందాలంటే అదిచేసే వ్యక్తికి మొదట దానిపై పూర్తి అవగాహన అవసరం. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గుండెపోటు ద్వారా సంభవిస్తున్న ఆకస్మిక మరణాలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు వారికే కాక అన్నివర్గాల ప్రజలకు సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన తర్ఫీదు కూడా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై అధికంగా ఉంది. అదేవిధంగా సాటి మానవుల ప్రాణాలు కాపాడడాన్ని సామాజిక బాధ్యతగా భావించి సిపిఆర్ ప్రక్రియ గురించి తెలుసుకుని దానిపై తగిన తర్ఫీదు పొందవలసిన బాధ్యత కూడా ప్రజలందరిపై ఉందనేది నిర్వివాదాంశం.**

కైలసాని శివప్రసాద్

ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలలో సంభవిస్తున్న గుండెపోటు మరణాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అకస్మాత్తుగా ఎందుకిలా గుండెపోటు వస్తుంది? సెకన్ల వ్యవధిలో ఎందుకిలా ప్రాణాలు పోతున్నాయి? ఇప్పుడీ ప్రశ్నలు అందరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గుండెపోటు అనే పదం ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుతం ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుండడం గమనార్హం. చిన్న,పెద్ద, ఆరోగ్యవంతుడు, అనారోగ్యవంతుడు అనే భేదం లేకుండా అందరినీ హార్ట్ ఎటాక్ కాటేస్తుండడం చర్చనీయాంశం.కొద్దిరోజుల క్రితం సంపూర్ణ ఆరోగ్యవంతుడైన ఓ యువ పోలీస్ జిమ్ చేస్తూ గుండెపోటుతో కుప్పకూలి ప్రాణాలు వదిలారు. అదేవిధంగా తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో బంధువుల ఇంట పెళ్లికివచ్చిన 19 ఏళ్ల యువకుడు పెళ్లిలో డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోయాడు. సికింద్రాబాద్‌లో మరో 38ఏళ్ల వ్యక్తి బ్యాడ్మింటన్ ఆడుతూ గుండెపోటుకి గురయ్యాడు. మేడ్చెల్‌లోని ఓ ఇంజినీరింగ్ చదివే విద్యార్థి తన స్నేహితులతో మాట్లాడుతూ గుండెపోటుతో మృతిచెందాడు. పల్నాడు జిల్లాలో ఫిరోజ్‌ఖాన్ అనే 17 సంవత్సరాల బాలుడు నిద్రలోనే గుండెపోటుతో మృతిచెందగా, శ్రీ సత్యసాయి జిల్లాలో 19 సంవత్సరాల యువకుడు కబడ్డీ ఆడుతూ అకస్మాత్తుగా కుప్పకూలిపోయి ప్రాణాలు ఒదిలాడు. ఇలా వయసుతో సంబంధం లేకుండా ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న గుండెపోటు ఘటనలు, హఠాన్మరణాలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కన్నడ స్టార్ పునీత్‌రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, సినీనటులు నందమూరి తారకరత్న లాంటి సెలబ్రెటీలు యుక్తవయసులోనే గుండెపోటుతో మరణించడం కలకలం రేపుతోంది. ఏదో ఒక పనిచేస్తూ ఒక్కసారిగా కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలుతున్న ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. వ్యాయామం చేస్తూ ఒకరు, డ్యాన్స్ చేస్తూ మరొకరు, లిఫ్ట్ కొరకు ఎదురుచూస్తూ ఒకరు, కూర్చున్నవారు కూర్చున్నట్లే క్షణాల్లో ప్రాణాలు కోల్పోతుండటం వైద్యులకు కూడా అంతుచిక్కని అంశంగా మారింది. కరోనా మహమ్మారి తర్వాత పక్షవాతం, గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతోందన్న అభిప్రాయాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో ఆ మరణాలకు కరోనాయే కారణం అని చెప్పే ఆధారాలేవీ లేవని సంబంధిత వైద్యనిపుణులు చెబుతున్నారు. కరోనా బారిన పడ్డ వారిలో కొద్దిమందిలో గుండె, మెదడులలో రక్తం గడ్డకట్టే అవకాశం ఉన్నా ఆస్పిరిన్, రక్తం గడ్డకట్టకుండా ఉండే మందులు వాడటంతో చాలావరకు అటువంటి ప్రమాదాలు నివారించవచ్చని



వైద్యులు సూచిస్తున్నారు.కరోనా వచ్చి తగ్గినతర్వాత ఆరు నుంచి 12 వారాల లోపల మాత్రమే దుష్ఫలితాలు కలిగే అవకాశం ఉంటుంది అని వైద్యులు బలంగా చెబుతున్నారు. అదేవిధంగా వాక్సిన్ ఆరు నెలలు మాత్రమే పనిచేయడం వల్ల ఆరు నెలలు దాటితే వాక్సిన్ వలన దుష్ప్రభావాలు చూపే అవకాశం లేదని వైద్యులు తెలుపుతుండడం గమనార్హం. గుండెపోటు రావడానికి కారణాలు ఏవైనా గుండెపోటుకు గురైన రోగుల ప్రాణాలను వారి పక్కన ఉన్న సాటి మానవులు కార్డియోపల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) ప్రక్రియ ద్వారా ప్రయత్నిస్తే చాలావరకు ప్రాణం కాపాడవచ్చు అని ఇటీవల అనేక పరిణామాలు రుజువు చేశాయి. సిపిఆర్‌ను హృదయ శ్వాసకోశ పునరుజ్జీవం అంటారు.గుండెపోటు వచ్చిన అందరికీ సి.పి.ఆర్ చేయకూడదు. ప్రధానంగా గుండెపోటు రెండురకాలుగా వస్తుంది. గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో రక్తం చిన్నచిన్న మోతాదులో గడ్డకట్టినప్పుడు వచ్చే గుండె పోటులలో రోగి గుండె పల్స్ పనిచేస్తూ స్పృహలో ఉంటారు. ఇటువంటి వారికి సిపిఆర్ చేయకూడదు. ఇటువంటి వారిని యుద్ధ ప్రాతిపదికన హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించాలి. మరికొందరు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోతుంటారు. దీనినే హార్ట్‌అరెస్ట్ అంటారు.హార్ట్‌అరెస్ట్ జరిగిన వ్యక్తి గుండె,పల్స్ ఆగిపోతాయి. ఇటువంటి వారికి సిపిఆర్ ప్రక్రియ ఆలస్యం చేయకుండా ప్రసరంభించాలి. సిపిఆర్ ప్రక్రియ క్రమ పద్ధతిలో చేయాలి. హార్ట్ అరెస్ట్ అయిన వ్యక్తిని మొదటచక్కగా పడుకోబెట్టి వాయు మార్గం తెరుచుకునే విధంగా తలవెనుకకు వంచి గడ్డంపైకి ఎత్తి పెట్టాలి. ఎడమ, కుడివేళ్ల సహాయంతో ఛాతీ మధ్యలో చేతులు,మోచేతులు నిటారుగా ఉంచి నిమిషానికి వంద నుంచి 120పర్యాయాలు అదమాలి. ఛాతీ నాలుగు సెంటీమీటర్ల లోపలికి వెళ్లేటట్లునొక్కాలి. ఈ విధంగా 20నిమిషాలుపైన చేయవచ్చు.ఛాతీని30పర్యాయాలుఅదిమిన తర్వాత మధ్యలో రెండుపర్యాయాలు నోటితో శ్వాసఅందించవచ్చు. ఈ విధంగా సిపిఆర్ ప్రక్రియ నిర్ణీత ప్రమాణాలతో చేస్తే హార్ట్‌అరెస్ట్ అయిన వ్యక్తిగుండె, పల్స్ కొట్టుకోవడం ప్రారంభమయి గుండెకు, మెదడుకు రక్తం, ఆక్సిజన్ ప్రసరణ పునరుద్ధరణ జరిగి రోగి బతికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సిపిఆర్ ప్రక్రియ ద్వారా సత్ఫలితాలు పొందాలంటే అదిచేసే వ్యక్తికి మొదట దానిపై పూర్తి అవగాహన అవసరం.ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా గుండెపోటు ద్వారా సంభవిస్తున్న ఆకస్మిక మరణాలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కార్యకర్తలు, పోలీసు వారికే కాక అన్నివర్గాల ప్రజలకు సిపిఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన తర్ఫీదు కూడా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై అధికంగాఉంది.అదేవిధంగా సాటి మానవుల ప్రాణాలుకాపాడడాన్ని సామాజిక బాధ్యతగా భావించిసిపిఆర్ ప్రక్రియ గురించి తెలుసుకుని దానిపై తగిన తర్ఫీదు పొందవలసిన బాధ్యత కూడా ప్రజలందరిపై ఉందనేది నిర్వివాదాంశం. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించలేమా?



మునిగంటి శతృఘ్నచారి

ప్రపంచవ్యాప్తంగా యేటా రోడ్డు ప్రమాదాలలో 13 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారట. ఐదు కోట్లమంది క్షతగాత్రులవుతున్నారు. ఈ ప్రమాదాల గురించి ఇటీవల ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియో తీవ్ర ఆవేదనవ్యక్తంచేశారు. విశ్వవ్యాప్తంగా సగటున ప్రతి 24 సెకండ్లకు ఒక వ్యక్తి మరణిస్తున్నాడంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో మనకు అర్థం అవుతుంది. ఇక మనభారతదేశంలో రోడ్డు ప్రమాదాల గురించి పరిశోధిస్తే ఒక విధంగా చెప్పాలంటే మృత్యువు మన రోడ్లపై విలయతాండవమాడుతుందనే చెప్పవచ్చు. దేశంలో ఏదో ఒకచోట ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. 2021వ సంవత్సరంలో మనదేశంలో నాలుగు లక్షలకుపైగా ప్రమాదాల జరిగాయి. అందులో లక్షన్నర మంది ప్రాణాలు కోల్పోగా రెండున్నర లక్షలమంది క్షతగాత్రులైనారు. ఇందులో దాదాపు 80శాతం మంది బైకులపై ప్రయాణించే యువకులే ఉండడం మరో బాధాకరం. ఇకమన తెలుగు రాష్ట్రాల విషయానికివస్తే ఎపిలో గత ఏడాది రోడ్డు ప్రమాదాలలో 8106 మంది ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణలో 7557 మంది మృత్యువాతపడ్డారు. ఈ రోడ్డు ప్రమాద మృతులలో 70 శాతం మంది 18 నుండి 45 ఏళ్ల వయస్సువారే. అంటే మరణించిన వారిపై బతుకుతున్న వారి జీవితం చీకట్లు కమ్మినట్టే కదా! మరి ఎందుకు జరుగుతున్నాయి ఈ ప్రమాదాలు. ముఖ్యమైన మొదటి కారణం మితిమీరిన వేగం. ఒక ఉద్యోగి తన నివాసం నుండి ఉద్యోగం చేసే ఆఫీసుకు క్షేమంగా వెళ్లాలంటే ఒక గంటపడుతుందనుకోండి.9 గంటలకు ఆఫీసులో ఉండాలంటే 8గంటలకు బయలుదేరాలి.ప్రాణం ముఖ్యం. అంతే కాని 8.15 నిమిషాలకు బయలుదేరి వేగంగా ప్రయాణించడంతో ప్రమాదాలు జరిగే అవకాశంఉంటుంది. రెండో కారణం మద్యం సేవించి బైకులు నడపడం.బంజారాహిల్స్, జుబ్లీహిల్స్, హైటెక్‌సిటి లాంటి ధనికులు నివసించే ప్రాంతాలలో యువతీయువకులు పబ్బులలో మద్యంసేవించి ఇష్టం వచ్చినట్లు కార్లు నడుపుతూ యాక్సిడెంట్లకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఈవిధంగా ఎంతోమంది ప్రముఖుల కొడుకులు ప్రాణాలు కోల్పోయారు.మూడో కారణం విపరీతమైన ట్రాఫిక్ రద్దీ. ముఖ్యంగా ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటలవరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు రోడ్లపై విపరీతంగా వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ జామ్‌లు, ఓవర్‌టేక్‌లు సర్వసాధారణమైనాయి. ఈ పరిస్థితులలో ఆక్సి



డెండ్లు అవడానికి అవకాశం ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను వెనువెంటనే ఆస్పత్రులకు తరలించాలి. కాని పోలీసుస్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాలి. మనకెందుకు ఈరిస్కు అని చూసుకుంటూనే వెళుతుంటారు. ఈవిషయమై ప్రభుత్వాలు, కోర్టులు ఆలోచించాలి. జార్ఖండ్ ప్రభుత్వం క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించిన వారికి రెండు వేలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది.వెనువెంటనే ఆస్పత్రులకు తరలించి మెడికల్ సహాయం అందిస్తే కొంతమేరకైనా ప్రాణాలతో బయటపడతారు. పద్నాలుగు,పదిహేనేళ్ల పిల్లలు బైకులు నడుపుతుంటే కొంత మంది తల్లిదండ్రులు గొప్పగా భావిస్తుంటారు. కాలేజీలు వదిలినప్పుడు విద్యార్థులు ముగ్గురు, నలుగురు, ఒక్క బైకుపై విపరీతమైన హారన్‌మోతతో వేగంగా బైకులు నడుపుకుంటూ యాక్సిడెంట్లపాలవుతున్నారు. దేశానికి వెన్నముక లాంటి యువకులు, విద్యార్థులు ప్రమాదాలకు గురైచనిపోవడం హృదయవిదారకరం.తమిళనాడు ప్రభుత్వం ప్రమాదస్థలానికి 13 నిమిషాలలోపలే అంబులెన్సుపంపి క్షతగాత్రులను ఆస్పత్రులకు వెనువెంటనే తరలిస్తున్నారు.దీనివల్ల 58శాతం ప్రాణాలను కాపాడుతున్నారట.జార్ఖండ్, తమిళనాడు రాష్ట్రాలమాదిరి మనతెలుగు రాష్ట్రాలు, దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ పద్ధతిని పాటించాలి. వైనుషాపుల దగ్గర ఓపెన్ బార్లు రద్దు చేయాలి. దీనివల్ల తాగి బైకులు, కార్లు నడపడం ఉండదు. రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయాలంటే ప్రపంచవ్యాప్తంగా మరింతకృషి జరగాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కొన్నిసూచనలు,సలహాలుఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డుప్రమాద మృతులలో ప్రతి పదిమందిలో తొమ్మిదిమంది అల్పాదాయ, బీద దేశాల వారేనని ఆయన ప్రకటించారు. అందుకే విశ్వవ్యాప్తంగా రోడ్లను సురక్షితంగా మార్చేందుకు ఐక్యరాజ్యసమితి రహదారిభద్రతా నిధికి ఆర్థిక సహకారం, సాంకేతిక సహాయం అందించాలని ధనిక, అభివృద్ధిచెందిన దేశాలను సెక్రటరీ జనరల్ కోరారు.దీంతో రోడ్డు ప్రమాదాలు చాలావరకు తగ్గించుకోవచ్చు.ఇకతెలుగు రాష్ట్రాల విషయానికొస్తే డ్రంక్ అండ్ డ్రైవ్‌ను మరింత కఠినంగా అమలుపరచాలి. రోడ్లపై అడుగడుగున సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలి.దీనివల్ల ఎక్కువవేగంతో ప్రయాణించేవారు, ఇద్దరికంటే ఎక్కువ మందితో ప్రయాణిస్తున్నవారు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నవారు క్షణాలలో పట్టుపడతారు.రోడ్డుమీద ప్రయాణించేవారి విషయంలో ఆస్ట్రేలియా దేశంలో ఓ పద్ధతి ఉంది. రాంగ్ డ్రైవింగ్ చేస్తున్నా, నియంత్రణ వేగం కన్నా ఎక్కువ వేగంగా పోతున్నా, హెల్మెట్ లేకుండా బైక్‌పై పోతున్నా ఇద్దరి కంటె ఎక్కువ మంది ప్రయాణిస్తున్నా పట్టుకొని చాలాన్ వేస్తారు. అదే వ్యక్తిరెండోసారి పట్టుబడితే మొదటిసారి కన్నా పదిరెట్లు ఎక్కువ ఫైన్‌వేస్తారు.మూడోసారి పట్టుపడితే అతని వయస్సును బట్టి ఐదు నుండి పది సంవత్సరాలు డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేస్తారు. మన దగ్గర మొబైల్ ఫోను మాట్లాడుకుంటూ ఒక చేత్తో డ్రైవింగ్‌చేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన డ్రైవింగ్. మనదేశంలో రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ట్రాఫిక్ పోలీసులు రూల్స్ పాటించడం పట్ల కఠినంగా వ్యవహరించాలి. సురక్షితంగా, నియమ నిబంధనలను పాటిస్తూ గమ్యస్థానానికి చేరుకోవాలి. ●

(రచయిత: కార్యదర్శి రాష్ట్ర బిసి సంఘం)

# పతనం అంచున పాకిస్థాన్



యేచన్ చంద్రశేఖర్

వాణిజ్యం పేరుతో భారత దేశంలోకి దొంగచాటుగా చేరి సుదీర్ఘకాలం పాటు దేశ సంపదను యధేచ్ఛగా దోచుకొని వెళ్తూ వెళ్తూ దేశాన్ని రెండు ముక్కలుగా విడగొట్టి పోయారు బ్రిటిష్‌వాళ్లు. అయితే ఒక్కరోజు తేడాతో బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం పొంది 75 వసంతాలు పూర్తవుతున్న తరుణంలో భారత్, పాకిస్థాన్ దేశాల ప్రస్తుత పరిస్థితి బేరీజు వేస్తే ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకవైపు బలహీనమైన ఆర్థిక పరిస్థితి, పేదరికం, నిరక్షరాస్యత, సాంఘిక దురాచాలతో కొట్టుమిట్టాడుతున్న భారతదేశం ఎన్నో రాజకీయ ఒత్తిడులు, సంక్షోభాలను అధిగమించి ఎంతో సంయమనంతో మానవ సహజ వనరులను వినియోగించుకుంటూ, ప్రణాళికాబద్ధంగా కొనసాగుతూ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా దూసుకుపోతుంటే మరోవైపు పాకిస్థాన్ మాత్రం రాజకీయ అనిశ్చితి, మిలటరీ పాలకుల దుందుడుకు చర్యలు, తీవ్రవాద కలాపాలకుఅడ్డాగా మారి ఆర్థిక పతనావస్థవైపు పరుగులు పెడుతోంది.2022 వేసవిలో పాకిస్థాన్‌లో బీభత్సం సృష్టించిన వరదల కారణంగా 30 బిలియన్ డాలర్లకుపైగా ఆర్థిక నష్టాన్ని చవిచూడటం, కుంటుపడిన దేశీయ ఉత్పాదకత, ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన విదేశీ రుణాలతో పూర్తిగా ఆర్థికసంక్షోభంలో చిక్కుకుని రోజురోజుకు పెరిగిపోతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడిచేయలేక చతికిలబడి ప్రపంచబ్యాంకు, బాహ్యదేశాలవైపు బేలగా చూస్తోంది. నెలల తరబడి ఏర్పడిన తీవ్రమైన ఆర్థిక సవాళ్ల కారణంగా ఆహారం, గ్యాస్, చమురు ధరలు అనూహ్యంగా పెరిగాయి. సంవత్సరాల తరబడి దేశంచేసిన అధిక బాహ్యరుణాలు, సకాలంలో వాటిని తిరిగి చెల్లించలేకపోవడంతో కరెన్సీ క్షీణించి దిగుమతులు మరింత భారంగా మారాయి. తలసరి తక్కువ ఉత్పాదకత కారణంగా చెల్లింపుల సమతౌల్యసంక్షోభం ఏర్పడడంతో దేశం వినియోగించే దిగుమతులకు నిధులు సమకూర్చడానికి తగినంత విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించలేకపోయింది. ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అడుగంటుతున్న విదేశీ మారకద్రవ్య నిల్వలతో జూన్ 2022 నాటికి ద్రవ్యోల్బణం ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకుంది.పాకిస్థాన్ గత 25 ఏళ్లలో ప్రతి ఐదేళ్లకు రెట్టింపు అప్పులు చేస్తోంది. 1999లో మిలటరీ అధినేత జనరల్ ముషారఫ్ ఏలుబడి మొదట్లో దేశీయ రుణాలు 3.06 ట్రిలియన్లు కాగా 2022 లో ఇమ్రాన్ ఖాన్ గద్దె దిగేనాటికి 62.5 ట్రిలియన్లు.దేశీయ రుణాలు సంవత్సరానికి సగటున 14 శాతం పెరుగుతుండగా, అదే కాలానికి స్థూల దేశీయోత్పత్తి కేవలం మూడు శాతం మాత్రమే కావడం గమనార్హం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.5.2 ట్రిలియన్లుగా ఉన్న రుణసేవల బాధ్యతలు మొత్తం ఫెడరల్ ప్రభుత్వ ఆదాయాన్ని మించిపోయింది. 2019 ఇమ్రాన్ ఖాన్ ప్రపంచ బ్యాంకు తన ముందుంచిన అనేక నిబంధనలు, షరతులను అంగీకరించి



ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నించినప్పటికీ రుణం పొందడంలో విఫలమయ్యారు. మార్చి 2022 చివరి నాటికి 11,425 మిలియన్ డాలర్లుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ రిజర్వులు క్రమంగా డిసెంబర్ నాటికి దాదాపు నాలుగు సంవత్సరాల కనిష్ట స్థాయి 6,715 బిలియన్ డాలర్లకు, విదేశీ మారక నిల్వలు కేవలం ఐదువారాల సరుకుల దిగుమతులకు సరిపోయేంతగా క్షీణించాయి. మార్చి 2022లో డాలర్‌తో రూ.183.48గా ఉన్న రూపాయి మారకం నిలువ స్థిరంగా క్షీణిస్తూ 9 డిసెంబర్ 2022 నాటికి రూ. 224.40కి చేరి ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. జనవరి 2023లో మొట్టమొదటిసారిగా పాకిస్థాన్ అతి పెద్ద బ్యాంక్ కార్యనిర్వహణాధికారి హబీబ్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై బహిరంగంగా వ్యాఖ్యానిస్తూ గాడితప్పిన దేశ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో వాటాదారులు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే అది ఆర్థిక వ్యవస్థకు పెద్దదెబ్బ అని అభిప్రాయపడ్డారు. దిద్దుబాటు చర్యల్లో భాగంగా జనవరి 2023లో పాకిస్థాన్ తన కరెన్సీపై కృత్రిమపరిమితిని ఎత్తివేసింది. దీనివల్ల కొన్ని రోజుల్లో డాలర్‌తోరూపాయి 20శాతం పడిపోయింది. ప్రభుత్వం ఇంధన ధరలను 16 శాతం పెంచడంతోపాటు పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు వడ్డీ రేటును 100బేసిస్ పాయింట్లు పెంచింది.2023 సంవత్సరం ప్రథమార్థంలో పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం సగటున 33 శాతం ఉండవచ్చుని ఫిబ్రవరి 2023లో ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీ ఆర్థికవేత్త ఒకరు అంచనా వేశారు మరోపక్క పాకిస్థాన్ వినియోగదారుల ధరల సూచీ 31.5శాతానికి పెరిగి 50సంవత్సరాల గరిష్ట వార్షిక రేటును నమోదు చేసింది. విద్యుత్ సబ్సిడీ ఉపసంహరణ కారణంగా అక్టోబర్ 2022లో దేశవ్యాప్తంగా 1600 గార్మెంట్ మిల్లులు మూతపడ్డాయని, ఫలితంగా ఐదు మిలియన్ల మంది ఉపాధి కోల్పోయారని ఆల్ పాకిస్థాన్ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ (అప్టమా) ప్రకటించింది. డిసెంబర్ 2022లో దేశవ్యాప్తంగా మిల్లులు 50శాతం కంటే తక్కువ సామర్థ్య వినియోగంతో నడిచాయని 2023 నుండి వస్త్ర ఎగుమతులు మరింత పడిపోవచ్చని అప్టమా ఆందోళన వెలిబుచ్చింది. 1958 నుండి ప్రపంచంలోనే అత్యధికంగా 23సార్లు ఐఎమ్‌ఎఫ్ నుండి ఇలాంటి బెయిల్ అవుట్ సహాయాన్ని పొందిన పాకిస్థాన్‌కు ఈసారి మాత్రం పరిస్థితి అంత అనుకూలంగా లేదు. పెట్రోల్, డీజిల్‌పై ఇస్తున్న అధిక సబ్సిడీని ఐఎమ్‌ఎఫ్ షరతుల మేరకు తగ్గిస్తే ప్రభుత్వం పడిపోతుందన్న భయంతో పాకిస్థాన్ పూర్వ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బేఖాతరు చేశారు. ఇలాంటి కీలక తరుణంలో ప్రస్తుత ప్రధాని షహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ ద్రవ్య నిధిని సంతృప్తిపరచేందుకు 25శాతం పెరిగిన అమ్మకపు పన్నుతో మినీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కొన్ని గంటలలోపే లీటరు పెట్రోలు ధర రూ. 22.20 ఎగబాకి రూ. 272కి చేరింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ మానిటరీ పాలసీ కమిటీ తదుపరి సమావేశం మార్చి 16న జరగనుంది. 2019లో ఆరు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ సహాయం పొందిన పాకిస్థాన్ గతేడాది మరో బిలియన్ డాలర్లు కూడా అందుకుంది. కాగా మిత్ర దేశాలైన చైనా, సౌదీ అరేబియాలు చేయూతనందించడానికి విముఖత చూపుతున్న ప్రస్తుత విపత్కర పరిస్థితులలో పాకిస్థాన్ మరోసారి అంతర్జాతీయ ద్రవ్యనిధివైపు వేయి కళ్లతో ఆశగా ఎదురుచూస్తోంది. ●

## వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబురాజు



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యలమంచిలి నియోజకవర్గంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముఖ్యఅతిధిగా యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), ఎలమంచిలి మిగతా 8లో



మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న జడ్పిటిసీ ఈర్ల అనురాధ

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

## ఎన్నికల బరిలో దూసుకుపోతున్న సీతంరాజు సుధాకర్



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం అభ్యర్థి రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ సుపరిచితుడు. సీతంరాజు సుధాకర్ గత కొన్నేళ్లుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గాంధీభవన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనతో సన్నిహిత సంబంధాలు ఆయనకు ఉండేవి. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించాక ఆ పార్టీలో చేరి వైసీపీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా గత శాసనసభ ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత ఇంచార్జ్‌గా అరుకు, పాడేరు నియోజకవర్గంలో వైసీపీ గెలుపునకు తన వంతు కృషి చేశారు. జగదాంబ జంక్షన్‌లో వైసీపీ కార్యాలయం ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకున్న సుధాకర్ మిగతా 8లో

# రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి అండగా వైఎస్సార్‌సీపీ

### జగన్ నాయకత్వంలో 98.5శాతం వాగ్దానాలు అమలుఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతీ కుటుంబానికి అండగా నిలుస్తుందని, దేశంలోని ఏ ఇతర రాజకీయ పార్టీ చేయని విధంగా 98.5శాతం ఎన్నికల వాగ్దానాలకు అమలు చేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. మహానేత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన పథకాల బాటలో సాగాలన్న ధృడ సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి పార్టీని స్థాపించి నేటికి 13సంలు గడిచిందని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని దాటి అతని కాలంలోనే ప్రజల గుండెల్లో సీఎం జగన్ చోటు సంపాదించుకున్నారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, ఓసీ నిరుపేదల పార్టీ అని, సామాజిక న్యాయానికి, మహిళల విద్య, రాజకీయ, ఆర్థిక సాధికారతలకు పెద్దపీట వేసిన పార్టీ అని అన్నారు. రైతన్నలను, పల్లెసీమలను, నిరుపేదలను అక్కున చేర్చుకుని వెన్నుదన్నుగా నిలిచే నాయకుడి సారధ్యంలో నడుస్తున్న పార్టీ అని అన్నారు. అన్నింటినీ మించి మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ భావించి 98.5 శాతం ఎన్నికల వాగ్దానాల్ని అమలు చేసిన నాయకుడి పార్టీ అని అన్నారు. గ్రామ స్వరాజ్యం నుంచి జిల్లాల పునర్విభజన వరకు పరిపాలన సంస్కరణ చేపట్టి అన్ని ప్రాంతాలకు సమన్యాయం కోసం వికేంద్రీకరణను సిద్ధాంతంగా ఆచరిస్తున్న పార్టీ వైఎస్సార్‌సీపీ అని అన్నారు. ఇది తెలుగునాట మరో పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతున్న దార్శనికుడి పార్టీ అని అన్నారు. జీ-20 సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక బొబ్బిలి వీణ బహుమతిగా అందజేయాలనుకోవడం గొప్ప విషయమని మిగతా 8లో

# వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

విశాఖపట్నం మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ రోడ్డు దరి వైఎస్సార్సీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో జిల్లా సేవాదళ్ విభాగం అధ్యక్షులు మారుతి ప్రసాద్ నిర్వహణలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని మార్చి 12వ తేదీన 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు రవీంద్రబాబు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, శాసన సభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ రెహ్మాన్, తైనాల విజయకుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, రవిరెడ్డి, అల్లంపల్లి రాజబాబు, పేర్ల విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



12లో



## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఈర్ల అనురాధ



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

కె.కోటపాడు వైఎస్ఆర్‌సీపీ పార్టీ కార్యాలయంలో జడ్పిటిసీ ఈర్ల అనురాధ ఆధ్వర్యంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జడ్పిటీసీ ఈర్ల అనురాధ పాల్గొని ముందుగా పార్టీ జెండాని ఎగరవేసి వందనం చేశారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ పార్టీ 13వ ఆవిరాభ్వ వేడుకలను పార్టీ శ్రేణుల మధ్య నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముందుగా కేక్ కట్ చేసి అందరికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పార్టీని ప్రజలకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పునరంకితం చేశారని అన్నారు. ఆయన వైసీపీ పార్టీ స్థాపించిన రోజు నుంచి ప్రజలలో మమేకమై ప్రజల మధ్య తిరుగుతూ ప్రభుత్వం చేపట్టాడానికి ఆహోర్నిలు కృషి చేశారని కొనియాడారు. అనంతరం ఆమె అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో హేమాహేమీలు


ఎస్. సుధాకర్ (వైసీపీ)


వి. చిరంజీవి (టీడీపీ)


పి.వి.ఎన్. మాధవ్ (బీజేపీ)


కె. రమాప్రభ (పీడీఎఫ్)

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల బరిలో హేమాహేమీలు పోటీ పడుతున్నారు. నలుగురు ప్రధాన అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ప్రభుత్వ అధికార పార్టీ వైసీపీ మద్దతుతో సీతంరాజు సుధాకర్, టీటీడీ బలపరిచిన వేపాడ చిరంజీవిరావు, బీజేపీ అభ్యర్థి పీవీఎన్ మాధవ్, పీడీఎఫ్ రమాప్రభతో పాటు స్వతంత్ర అభ్యర్థి హేమంతకుమార్ పోటీ పడుతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ అభ్యర్థి రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతమ్మరాజు సుధాకర్ గత కొనేళ్లుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నారు ఆయనను అందరు నిగర్వి అని సేవా తత్పరుడుగా ఎవరు పిలిచిన పలికే వ్యక్తిగా ప్రజలలో ఆయనకు మంచి పేరు ఉంది. కులమతాలతో సంబంధం లేకుండా అందరితో కలిసి పనిచేసే వ్యక్తి అని అంటారు. అటువంటి వ్యక్తికి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని పట్టభద్రులందరూ చూస్తున్నారు. ఇక టీడీపీ అభ్యర్థి వేపాడు చిరంజీవి ప్రొఫెసర్‌గా పనిచేస్తూ దానికి రాజీనామా చేసి ప్రజాసేవ కోసం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 2007లో కౌన్సిల్ పునరుద్ధరించబడినప్పటి నుంచి ఈ నియోజకవర్గం పీడీఎఫ్‌కి కంచుకోటగా ఉంది పీడీఎఫ్‌కు చెందిన ఎంవీఎస్ శర్మ వరుసుగా రెండు సార్లు ఎన్నికల్లో గెలిపించారు. 2007లో కౌన్సిల్ పునరుద్ధరించి నప్పటి నుంచి ఈ నియోజకవర్గం పీడీఎఫ్‌కి కంచుకోటగా ఉంది పీడీఎఫ్‌కు చెందిన ఎంవీఎస్ శర్మ వరుసగా రెండు సార్లు ఎన్నికల్లో గెలిచారు. 2007 నుంచి 2017 వరకు ఎమ్మెల్సీగా ఆయనే ఉన్నారు. ఆ తర్వాత బీజేపీకి చెందిన పీవీఎన్ మాధవ్ స్వల్ప తేడాతో గెలుపొందారు. అప్పుడు మాధవ్‌కు అధికార పార్టీ టీడీపీ మద్దతు ఇవ్వడం అతనికి కలిసి వచ్చింది. చారిత్రాత్మకంగా ఈ నియోజకవర్గం ఎల్లప్పుడు అతనికి కలిసి వచ్చింది. చారిత్రాత్మకంగా ఈ నియోజకవర్గం ఎల్లప్పుడూ అధికార పార్టీ మద్దతు లేని అభ్యర్థులకు అనుకూలంగా ఉంది మార్చి 13న ఎన్నికలు జరగనుండగా మార్చి 16నుంచి కౌటింగ్ జరగనుంది. ప్రధాన అభ్యర్థులతో సహా మొత్తం 37మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. దాదాపు 2.83 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఈసారి టీడీపీ వైసీపీ బీజేపీ వామపక్షాల మధ్య హోరాహోరీ పోరు నెలకోనడంతో వీరిలో ఎవరు ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందుతారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది. పార్టీ టీడీపీ మద్దతు ఇవ్వడం అతనికి కలిసి వచ్చింది.మార్చి 13న ఎన్నికలు జరగనుండగా మార్చి 16 నుంచి కౌంటింగ్ జరగనుంది. నాలుగు ప్రధాన అభ్యర్థులతో సహా మొత్తం 37 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి







విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఐదు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం జరగనున్న మూడు పట్టభద్రులు, 2 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు అధికారులు, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుంది, ఈ నేపథ్యంలో పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు పెద్ద సంఖ్యలో సిబ్బందిని నియమించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం ఆరు జిల్లాల్లో 331 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. రెండు లక్షల తొమ్మిదివేల మంది ఓటర్లు తమ ఓటును నమోదు చేసుకోగా ఇప్పటికే ఓటర్లు స్లిప్పులు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం విశాఖ జిల్లాలో 112, అనకాపల్లి జిల్లా 49, అల్లూరి జిల్లాలో 15, విజయనగరం జిల్లాలో 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు వెల్లడించారు మొత్తం మిగతా8లో





## ప్రజల కోసం... ఒక్కడితో... ఒక్క అడుగుతో.. కార్యకర్తలను నమ్ముకుంటూ.. అజెండా పట్టిన రోజు..





8లో

## జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై ప్రశ్నలు సంధించిన మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా వైఎస్సార్సీపి కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విలేకరుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ నీవల్ల కాపులకు ఒరిగిందేమిటి, తరాలుగా వస్తున్న కులం చెప్పుకోవడానికి సిగ్గేమిటి, పవన్‌కళ్యాణ్‌ను సూటిగా ప్రశ్నించిన మంత్రి బొత్స. నేను మంత్రిగా ఉంటే మావాళ్ళు చెడిపోయింది ఏంటి? మిగతా వాళ్ళున్నప్పుడు బాగు పండిందేంటో పవన్‌కళ్యాణ్ చెప్పాలన్నారు. సెలబ్రిటి పార్టీనాయకుడివి. రాష్ట్రంలో ఉనికికోసమే నీ పాట్లు, కులం లేదనే పవన్, గంటకోమారు కులాల కుంపటి పెడతాడని విమర్శించారు. నీకులాన్ని చెప్పుకోవడానికి నీకు సిగ్గెందుకు పవన్‌కళ్యాణ్‌ను నిలదీసిన మంత్రి బొత్స సత్యనారాయణ తెలంగాణో గతంలో 26 బిసి కులాలు తొలగించారు, అప్పుడు మేము పోరాటం చేసవాం. కానీ మీరేం చేసారని, చంద్రబాబుతోకలిసి ఉన్నా, మీరు కనీసం ప్రశ్నించలేదు ఎందుకని, ఆనాడున్యాయపోరాటానికూడా మేము ఇద్దమయ్యాం, కేంద్రంలో బిజెపినికూడా మీరు ప్రశ్నించలేకపోయారు ఎందుకని? గుర్తుచేసిన మంత్రి బొత్స సత్యనారాయణ.బిసిల కోసం చంద్రబాబు మిగతా 8లో

## కోడూరు లక్ష్మీనారాయణను ఘనంగా సత్కరించిన కెఎన్ఆర్



గాజువాక, మార్చి12, ప్రభాతవార్త

గాజువాక శ్రామికనగర్ బీజెపి ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో జిల్లా ఇంచార్జి ఎన్నికల పర్యవేక్షోఉలు కోడూరు లక్ష్మీనారాయణని బీజెపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, ఎన్ఎఫ్‌డీబీ సభ్యులు సిరసపల్లి నూకరాజు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా నర్సింగరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో గత 20 రోజులుగా గాజువాక నియోజకవర్గంలో ఉండి నిరంతరం ఓటర్లను కలుస్తూ కార్యకర్తలకు తగిన సూచనలు, సలహాలు చేసిన సీనియర్ నాయకులు కోడూరు లక్ష్మీనారాయణ గత 40ఏళ్ల నుండి బీజెపికి వేశేష సేవలందించి పార్టీ బలేపేతానికి తనవంతు కృషి చేసారని, అటువంటి సీనియర్ నాయకుల నేతృత్వంలో పనిచేయడం అందరి అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శశిధరన్ పిల్లై, గూటూరు శంకర్‌రావు, బొండా యల్లాజీరావు, సోంబాబు, జిలకర్ర భువనేశ్వరి, రమణ, శ్రీదేవి, నాగేశ్వరరావు, ప్లీడర్ ఈశ్వరరావు, సత్తిబాబు, పేర్ల అప్పారావు, ములకలపల్లి ప్రకాశ్, రంజిత్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులకు డబ్బులు పంచే వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు వినతి



గాజువాక, మార్చి12, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నేపధ్యంలో పట్టభద్రులకు వైసీపీ డబ్బులు ఏరవేస్తున్నారని సమాచారంతో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సీహెచ్ రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో మల్కాపురం సీఐకి ఆదివారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అటువంటి వారి పై చర్యలు తీసుకోలేని పక్షంలో టీడీపీ నాయకులు నిరసనకు దిగుతామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన పోలీసులు సిబ్బందిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోతాబత్తుల శ్రీనివాస్, మిత్తిరెడ్డి శంకర్, గొందేశిరాజేష్‌రెడ్డి, ఎల్లం మనోజ్‌కుమార్, రాజా, వాసు, శ్రీను వారితో పాటు కొంత మంది తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ 12వ ఆవిర్భావ దినోత్సవం



గాజువాక, మార్చి12, ప్రభాతవార్త

బీసీ రోడ్డు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద గాజువాక నియోజకవర్గం వైసీపీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా 12వసంతాలు పూర్తి చేసుకొని 13వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా కేఖ కటింగ్ చేసి అనంతరం కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీని స్థాపించి ఈ రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని ప్రజా సంకల్ప యాత్ర ద్వారా తెలుసుకొని 3468కిలో మీటర్ల పాదయాత్ర చేసి ఒకసారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి స్వయంగా తీసుకొస్తానని సంక్షేమ పధకాలు నడుపుతానని ప్రలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, పల్లా చినతల్లి, భూపతిరాజు సుజాత, రాజాన వెంకటరావు, గొందేశి మహేష్‌రెడ్డి, ఎన్నెటి రమణ, గంగ్రెడ్డి రామునాయుడు, నక్కా వెంటకరమణ, వెంపాడ అప్పారావు, కొయ్య భారతి, ఈగలపాటి యువశ్రీ, శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వరరావు, బొడ్డ గోవింద్, మెడికల్ బాబు, చిత్రాడ వెంకటరమణ, మద్ది శంకర్‌రెడ్డి, ఏకుల వెంకటేశ్‌గౌడ్, పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో వంశీరెడ్డి



గాజువాక, మార్చి12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేసి అన్ని వర్గాల ప్రజలకు మంచి సుపరిపాలన అందించాలనే సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో ఒడుదుడుకులు, కష్టనష్టాలను ఎదురుకొని స్థాపించిన వైసీపీ పార్టీ ఆవిర్భవించి నేటికి 12 వసంతాలు పూర్తి చేసుకొని 13లో అడుగుపెడుతున్న శుభసందర్భంగా జీవీఎంసీ 74వ వార్డులో వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలతో వార్డు ప్రజలందరూ ఫలాలు అందుకొని సంతోషంగా జీవిస్తున్నారని అందుకే రాష్ట్ర ప్రజలందరూ ఆదరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ నాయుడు, బి.గోవింద్, జి.సత్యారావు, లోకేష్, ఎస్.రమణ, దుర్గారెడ్డి, ఎం.గోవింద్, గొరుసు రామలక్ష్మి, ఒమ్మి ఈశ్వరి, వి.కిషోర్, అప్పలరెడ్డి, పీఎం నాయుడు, బాజుసింగ్, రవి, పీపీఎం నాయుడు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికా ఆలయ అభివృద్ధికి 25వేలు విరాళం



గాజువాక, మార్చి 12, ప్రభాతవార్త

ఉగాది పండగ సందర్భంగా దయాల్‌నగర్ క్వారీ రోడ్డులో ఉన్న శ్రీ నూకాంబికా ఆలయం రంగులు, విద్యుత్ కాంతులతో సన్నద్ధం అవుతోంది. ఈ ఆలయ ముస్తాబుకి 74వ వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి తన సొంత నిధుల నుండి 25వేల రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు.

## 20 రాష్ట్రాల్లో 42 లక్షల ఎకరాల్లో పోడు సాగు భూముల నుంచి గిరిజనులను వెళ్లగొట్టేందుకు కేంద్రం ఆదేశాలు

### : మాజీ ఎంపి, ఆదివాసీ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ డా.మిడియం బాబూరావు



రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం 20 రాష్ట్రాల్లో కొండపోడు సాగు చేసుకుంటూ అర్జీ చేసుకున్న 42 లక్షల మందిని పోడు భూముల నుండి ఈ ఏడాది జూన్ 12 తేదీ లోపు ఖాళీ చేయించాలని అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కేంద్రం ఆదేశాలను జారీ చేసినట్లు భద్రాచల పార్లమెంట్ మాజీ యంపి, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ డా.మిడియం బాబూరావు ఆరోపించారు. ఆదివారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజ వొమ్మంగి మండలం తంటికొండ గ్రామంలో ఓ కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా పాత్రికే యులతో డా.బాబూరావు మాట్లాడుతూట్రైబల్ ఎఫైర్స్ కమిటీ పేరుకే ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 450 గ్రామాలు షెడ్యూల్ ఏరియా బయట ఉన్నాయన్నారు. వాటిని షెడ్యూల్ ఏరియా కలిపేవాలని టీఏసీ కృషి చేయవచ్చునని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల పోడు భూములకు మాత్రమే హక్కు కల్పించి మిగతా 5 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు కల్పించడానికి అనేక షరతులు విధించడం న్యాయమని అన్నారు. పోడు హక్కుకు గ్రామసభల తీర్మానం ప్రామాణికం కాగా, జిల్లా కమిటీ నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకుంటున్నారన్నారు. ఐటీడీఏలు నిర్వీర్యమవుతున్నాయని, కనీసం పాలకవర్గ సమావేశాలు నిబంధనల ప్రకారం జరుపడం లేదన్నారు. జీఓ నెం.3లో గిరిజనులకు పూర్తి అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పుట్ట రామారావు ఆయన వెంట ఉన్నారు.

## చేనేత, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన

ఆరిలోవ, మార్చి 12, ప్రభాతవార్త

ఈ నెల 15వ తేదీ నుండి 17తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యున్నతమైన ఉత్సవం పీప్స్ అండ్ క్రాఫ్ట్స్ బజారను స్థానిక గాంధీ కమ్యూనిటీ సెంటర్, దసపల్లా హిల్స్ వద్ద క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్నట్లు సంయుక్త కార్యదర్శి డాక్టర్ రేణుకా రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శన దేశం నలుమూలల నుండి వచ్చిన 15 మందికిపైగా చేనేతమైన 8 మందికి పైగా హస్తకళా నిపుణులు పాల్గొనబోతున్నారన్నారు. ఈ ప్రదర్శనలో అత్యంత సున్నితమైన అద్భుతంగా నేసిన చీరలు, పొందూరు ఖాదీ వస్త్రాలు, ఇంకా చేతితో కళాత్మకంగా తయారు చేసిన అనేక రకాల ఆభరణాలలో తాటాకు బుట్టలు, బంజార సూది వర్క్స్ ప్రకృతి సిద్ధమైన నారతో తయారైన ఎన్నో రకాల నారవస్తువు ఈ ప్రదర్శనలో ప్రతి ఒక్కరిని తప్పక ఆకర్షిస్తాయని ఆమె తెలిపారు.

## పరవాడలో ఎంఎల్‌సి పోలింగ్‌కు సర్వం సిద్ధం




పరవాడ, మార్చి 12, ప్రభాతవార్త

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వాహణకు పరవాడలో పోలింగ్ బూత్ సిద్ధం అయ్యింది. ఈమేరకు ఆదివారం స్థానిక జిల్లాపరిషత్ బాలికల పాఠశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లకు కేటాయించిన సిబ్బంది పోలింగ్ నిర్వాహణా సామగ్రితో ఇక్కడకు చేరుకున్నారు.మండల పరిధిలో 2 చోట్ల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ జరగనుంది. పరవాడలో ఒకటి, స్టీల్‌ప్లాంట్ జ్యోతిబాలవిహార్‌లో ఒక కేంద్రంగా అధికారులు గుర్తించారు. పరవాడలో బాలికల పాఠశాల్లో 2బూత్‌లు ఏర్పాటు చేసారు. ఇక్కడ మెత్తం ఓటర్లు 1890 మంది బూత్ నెంబర్లు 201, 201ఏలలో పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కు వినియెగించుకోవల్సి ఉంది. స్టీల్‌ప్లాంట్‌లో బూత్ నెంబర్లు 202,203 లలో 212 మంది హాటు హక్కు వినియెగించుకోవల్సి ఉంది. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయింత్రం 4 గంటల వరకు పోలింగ్ బూత్‌లలో ఓటు హక్కును వినియెగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ,సిబ్బంది పరవాడ మండలంలో పోలింగ్ బూత్‌లను తనిఖీలు చేస్తున్నారు.

## సింహాద్రి ఎన్టీపిసిలో క్రికెట్ పోటీలు ప్రారంభం



పరవాడ, మార్చి12, ప్రభాతవార్త

పరిశ్రమలో విధినిర్వాహనతో పాటు ఉద్యోగులకు క్రీడా స్ఫూర్తి కల్పిస్తున్న ఎన్టీపిసి సింహాద్రి క్రీడా కమిటి సభ్యులు కృషి అభినందనీయమని ఎన్టీపిసి సింహాద్రి జిజియం సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. ఆదివారం రాత్రి ఎన్టీపిసి సింహాద్రి క్రీడా మైదానంలో లీగ్ క్రెట్ పోటీలను జిజియం సిన్హా ప్రారంభించారు. ఈ సందర్బంగా క్రికెట్ ట్రోఫిని సంస్థ ఉద్యోగులతో కలిసి ఆవిష్కరించారు. ఈ పోటీల నిర్వాహణ 1నెల రోజుల పాటు జరగనున్నాయని వీటిలో 15 జట్లు పాల్గొంటున్నట్టు పిఆర్‌ఓ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సింహాద్రి ఎన్టీపిసి అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రానికి దశ, దిశ నిర్దేశించే స్థితిలో వైఎస్ కాంగ్రెస్ పార్టీ

### - రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాల్లో ఆనందం : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

### - పాడేరులో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాడేరు, మార్చి12,ప్రభాతవార్త

13 ఏళ్ల క్రితం ఆ మహానేత అనుకోని పరిస్థితుల్లో మనకు దూరమైన నేపధ్యంలో పురుడు పోసుకున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని నేడు ఆ పార్టీ ఒక్కటే రాష్ట్రానికి దశ,దిశా నిర్దేశించే స్థితిలో ఉందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా పాడేరు తలారిసింగి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి క్యాంప్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు అధ్యక్షతన వైసిపి అవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ముఖ్యఅతిధులు హాజరై ముందుగా స్వర్గీయ డాక్టర్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జోహార్‌వైఎస్ఆర్ అంటూ జై జగన్‌అంటూ నినాదాలు చేసారు. అనంతరం వైసిపి అవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ కేకును ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పరిశీలకులు చొక్కాకుల కేకును కట్ చేసి చొక్కాకుల వెంకటరావుకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి చొక్కాకుల ఒకరికొకరు కేకును తినిపించుకున్నారు. డాక్టర్ తమర్భ నరసింగరావుకు,ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబుకు,పార్టీ నాయకులకు కేకును ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,చొక్కాకుల వెంకటరావు తినిపించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఆంధ్ర రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఇవ్వగలదని ప్రజలు 2019లో పార్టీని,పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని నమ్మి భారీ మెజార్టీ 151 ఎమ్మెల్యేలను గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పదవిలో కూర్చోబెట్టారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గుర్తు చేశారు. దివంగత నేల డాక్టర్ వైఎస్ఆర్ అనుకోని పరిస్థితుల్లో మన నుంచి దూరమవ్వడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని సోనియా గాంధీకి ఎదురెల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి సుమారు పదేళ్ల పాటు ప్రజా క్షేత్రంలో పోరాటం చేసి ప్రజా సమస్యలు తెలుసుకొని నేడు ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంక్షేమ పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నూతన చరిత్రకు తెరతీసి ప్రజల విశ్వాసాన్ని చూరగొని రాష్ట్ర చరిత్రలో అత్యధిక ఎమ్మెల్యే సీట్లు కైవసం చేసుకుని సంక్షేమం అన్ని వర్గాల ప్రజలకుఅందిస్తూ ప్రజల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. 2024 ఎని ్నకల్లో వైసిపి 175 ఎమ్మెల్యే స్థానాలు గెలుపునకు పార్టీ శ్రేణులంతా శ్రమించి ప్రభంజనంలా వైసిపిని అధికారంలోకి తీసుకువచ్చి మళ్లీ సిఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కూర్చోబెట్టాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం జరగనున్నా ఎమ్మెల్యే ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ సభలో పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్రాన్ని ఆదర్శవంతంగా పరిపాలన చేస్తూ అన్ని వర్గాల ప్రజలు మన్ననలు విశ్వాసాన్ని చూరగొంటూ దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా ఖ్యాతి సంపాదించిన వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు.ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకుంటూ మచ్చలేని పాలన అందిస్తూ వైసిపిని జగన్ రాష్ట్రంలో ఎంతో పటిష్టం చేసారని చొక్కాకుల అన్నారు. జగన్ ఎంతో కష్టపడి శ్రమించి పాదయాత్ర చేసి వైసిపిని అశికారంలోకి తీసుకువచ్చిన అధినేత వైఎస్ జగన్ అని రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసిపిని గద్దెనెక్కించడానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పరిశీలకులు వెంకటరావు పిలుపు నిచ్చారు. సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పట్టభద్రులంతా ఓట్లు వేసేలా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని చొక్కాకుల వెంకటరావు పిలుపునిచ్చారు. ఈ కార్యమ్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,ట్రైకార్ చైర్మన్ సతకబుల్లిబాబు,ఎంపిపి సోనారి రత్నకుమారి,మాజీ ఎంపిపి ఎస్‌వివి రమణమూర్తి,వైస్ ఎంపిపి కుంతర్ల కనకాలమ్మ,మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు చెఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు,వ్యవసాయ సలహ మండల అధ్యక్షులు మినుమలు సరస్వతి, సర్పంచులు వంతాల రాంబాబు, వసవన్నదొర,లంకెల చిట్టమ్మ,వంతాల సీతమ్మ,మండల కన్వీనర్ పలాసి కోటేశ్వరరావు, జోనల్ ఇన్‌చార్జి కిముడు విశ్వ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూడా సింహాచలం,మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్నదొర,బిసి సెల్ మండల అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, బిఎస్ఆర్ ప్రసాద్, మాజీ సర్పంచులు మినుములు కన్నాపాత్రుడు, దశమూర్తి, పసుపుల సత్యనారాయణ, కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజీ, సోషల్‌మీడియా కన్వీనర్ అల్లాడ నాగేష్, ఎంపిటిసి నరసింహామూర్తి, సల్లా చిట్టెమ్మ,కోడా సుశీల వైసిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 27న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన

### 31న పాయకరావుపేట మండల కార్యాలయం వద్ద నిరవధిక నిరాహారదీక్ష

### సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్



పాయకరావుపేట, మార్చి 12 ప్రభాతవార్త

దళితయువకుడు నాగేంద్రను హత్యచేసిన హంతకులు అందరినీ అరెస్టులు చేసేంత వరకూ ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక కొనసాగుతూనే ఉంటుందని సుప్రీంకోర్టు న్యాయవాది, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ఐక్యవేదిక చీఫ్ ఎడ్వైసర్ వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఆదివారం పేట అంబేద్కర్ పరివర్తనా నిలయంలో సుప్రీంకోర్టు న్యాయవాది కృష్ణస్వరూప్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులతో ఐక్యవేదిక కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో కృష్ణస్వరూప్ మాట్లాడుతూ పేట నియోజకవర్గం పిఎల్‌పురం గ్రామంలో దళితుల ఆత్మగౌరవం రక్షణను దెబ్బతీసేవిధంగా సంచలనం సృష్టించిన ఈ హత్యాకాండపైన న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ జాతీయ ఎస్సీకమీషన్ చైర్మన్ న్యూఢిల్లీవారికి ఫిర్యాదు చేయడంతో పాటుగా ఈ ఘటన మీద జ్యూడీషియల్ విచారణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 27వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఆందోళన అలాగే 31వ తేదీన పాయకరావుపేట మండల కార్యాలయం వద్ద నిరవదిక నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఈ కేసులో 302, 201 ఐపీసీ సెక్షన్‌లతో పాటుగా ఎస్సీఎస్టీ అత్యాచారాల నిరోధకచట్టం 1989 కింద కేసులో చేర్చాలని విచారణ అధికారులను, అనకాపల్లిజిల్లా ఎస్పీను డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు చెప్పారు. మృతుని కుటుంబానికి రూ50 లక్షలు నష్టపరిహారంతో పాటుగా రెండుఎకరాలు వ్యవసాయభూమిని ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జిల్లాకలెక్టర్‌ను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదిక అధ్యక్షులు ఇలపు నాగబాబు, కన్వీనర్ తాటిపర్తి అప్పారావుయాదవ్, కార్య నిర్వాహక అధ్యక్షులు మూర్తిసింహాచలం, టిలాజర్‌బాబు, ఉపాధ్యక్షులు షేక్‌జిలాని మాలమహానాడు, రెల్లికుల సంక్షేమసంఘం, ఎంఆర్‌పిఎస్, గొల్లయాదవ మహాసభ, మత్స్యకారసంక్షేమ సంఘం, ముస్లిమ్‌రైట్స్‌ఫోరమ్ ఆల్‌ఇండియా ఎస్సీ, ఎస్టీ, అడ్వకేట్స్‌ఫోరమ్ కులనిర్మూలన పోరాట సమితి, దళిత బహుజన స్టూడెంట్సు పెఢరేషన్, దళితబహుజన సైనిక్‌దళ్, తదితర కులప్రజా సంఘాలకు చెందిన బాద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాయకరావుపేట, మార్చి 12 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ సంధర్భంగా ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను ఎమ్మెల్యే కట్‌చేశారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మంచి ఆశయ సాధనతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని ఆయన ఆశయాలకు అనుగుణంగా నేడు పేదల గుండెల్లో వైసీపీ చిరస్థాయిగా ఉండిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిజిల్లాల వ్యవసాయ సలహా అభివృద్ధిమండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైసీపీ అనకాపల్లి జిల్లా పబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

### అన్ని వర్గాలకు జగనన్న ప్రభుత్వం అండగా నిలిచింది : వైకాపా నేత వీసం



నక్కపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

వైకాపా పార్టీ 13వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికలు పరిశీలకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మాజీ డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజులు పువ్వుల మాలల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను వీసం రామకృష్ణ ఎగురు వేసి జ గ న న్న నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వైకాపా నేత వీసం రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషం గా ఉన్నారంటే జగనన్న నవరత్నాలు పథకాలు రాజకీయాలకు అతీతంగా చేరబట్టేనని, అది జగనన్నకు దక్కిందన్నారు. ప్రాంతీయ పార్టీ పెట్టిన కొద్ది రోజులకే పార్టీని అత్యధిక స్థానాలతో అధికారంలోకి తీసుకొచ్చిన నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. భారతదేశంలోని ఒక చరిత్ర కలిగిన శక్తివంతమైన నాయకులు ఆయనేనన్నారు. అటువంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజల గుండెల్లో పెట్టుకుంటారన్నారు. వైకాపా పార్టీ 13 సం.లోకి అడుగుపెట్టిందంటే ప్రతీ కార్యకర్త కష్టం ఉందన్నారు. కష్టపడిన కార్యకర్త కష్టం ఏనాడు వృధా కాదని, వైకాపా అందరికి న్యాయం చేస్తాదన్నారు. రానున్న కాలంలో ప్రతీ కార్యకర్త 2024లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేయాలనే లక్ష్యంతో పనిచేయాలని వీసం కోరారు. ఈ కార్యక్రమంలో పర్టీ నాయకులు సర్పంచ్ ఎంపీటీసీలు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, గంటా తిరుపతిరావు, తళ్లా భార్గవ్, వెదుళ్ల రమణ, వెదుళ్ల పాపారావు, మనబాల తాతారావు, వీసం అచ్చిరాజు, గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, కొల్నాటి తాతాజీ, ముద్దా శ్రీనివాసరావు, కర్రి బాబ్జీ, నవర నూకరాజు శర్మ, మాజీ బీసీ సంఘం జిల్లా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, జిల్లా వైకాపా విద్యార్ధి విభాగపు అధ్యక్షులు కొప్పిశెట్టి హరిబాబు, కొల్నాటి బుజ్జి, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, మామిడి వరహాలు మహేష్, టైలర్ బుజ్జి, ఉన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్టీవో, డిఎస్పీ




నక్కపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను ఆదివారం సాయంత్రం నర్సీపట్నం ఆర్టీవో జయరాం, డిఎస్పీ ప్రవీణ్ కుమార్‌లు పరిశీలించారు. నక్కపల్లి బాలికొన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు రెండింటిని పరిశీలించి, అప్పటికే అక్కడకు చేరుకున్న సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఏజెంట్లుగా ఎవరెవరూ ఉంటున్నారు. వారి వివరాలు అడిగి తెలుసుకున్న ఆర్టీవో జయరాం రాజకీయ పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. అందరూ అప్రమత్తంగా ఉండాలని, అన్ని అర్హతలతో కేంద్రానికి వస్తే వారికి ఓటు వేసేందుకు అనుమతించాలని, ఇతరులను ఏ ఒక్కరిని అనుమతించవద్దని ఎస్ఐ శిరీషకు డిఎస్పీ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఎన్నికలనిబంధలకు లోబడి పనిచేసేటట్టు చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఆర్టీవో జయరాం, డిఎస్పీ ప్రవీణ్ కుమార్‌లు సిబ్బందితో పాటు తహశీల్దార్ నీరజ, ఎండివో దెందుకూరి సీతారామ రాజు, ఇవో పివిపి రాజశేఖర్, కార్యదర్శి కామరాజులతో మాట్లాడారు.



## పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించిన పోలీసులు

### ప్రజలు సహకరించాలని వినతి




నక్కపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నక్కపల్లి బాలికొన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. సిఐ నారాయనరావు ఆధ్వర్యంలో ఎస్ఐ శిరీష బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బందికి ఏజెంట్లకు ఎస్ఐ శిరిష ఎన్నికల నిబంధనలను తెలియజేశారు. అనంతరం ఎండివో దెందుకూరి సీతారామరాజుతో కలిసి నిర్వహణ విషయమై చర్చించారు. ఎన్నికల నిర్వహణ వచ్చిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. సక్రమంగా ఓటర్ల జాబితాలను పరిశీలించిన అనంతరమే ఓటుకు అనుమించేటట్టు ప్రయ త్నించాలని సూచిం చారు. ఈ ఎన్నికలు సక్రమంగా జరిగేటట్టు ఓటర్లు, ప్రజలు, సహరించాలని ఎస్ఐ శిరీష కోరారు. వారి వెంట ఇవో పివిపి రాజశేఖర్, కార్యదర్శి కామరాజు, కుమార స్వామిలు ఉన్నారు.




## బీసీ హాస్టల్ తనిఖీ



నక్కపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

నక్కపల్లి బీసీ వసతి గృహాన్ని ఆదివారం మధ్యాహ్నం ఆకస్మికంగా ఎండివో దెందుకూరి సీతారామరాజు తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను తనిఖీ చేసి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అనేది పరిశీలించి విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎండివో సీతారామరాజు వార్డెన్‌కు సూచించారు. హాస్టల్ నిర్వహణపై నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు.



## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, 39వ వార్డు వైఎస్సార్సీపి ఇన్‌చార్జి కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 39వ వార్డు పరిధి లో లక్ష్మీటాకీస్ జంక్షన్‌లో వైఎస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ముందుగా కొల్లిసింహాచలం చేతుల మీదుగా వైఎస్సార్సీపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర భ్ంగా కొల్లి సింహాచలం, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ రాష్ట్ర కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్రభరత్‌చేతుల మీదుగా పేద మహిళలకు చీరలను పంపిణిచేసారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకలు నల్లబాబు తిత్తి కృష్ణ.సతీస్, బాబ్జి, సలీం, విజయ్, ఇబ్రహీం, ఆది, కోటి, వేణు అనిల్‌కుమార్, శ్రీను,కనకమహాలక్ష్మి, పైడిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సెంట్రల్ లైబ్రరీలో ఉచిత వివాహ పరిచయ వేదిక

విశాఖపట్నం మార్చి 12, ప్రభాతవార్త



తీరప్రాతం వాడబలిజ (మత్స్యకారుల) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశాఖ సెంట్రల్ లైబ్రరీ లో ఉచిత వివాహ పరిచయ వేదిక కార ్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రక్క రాష్ట్రం హైదరాబాద్, భిలాయ్, రాయగడ, ఇఛ్ఛాపురం, పలాస శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం కాకినాడ పరిసర ప్రాంతాల నుంచి వదూవరులు పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొని వేదికపై వారి పూర్తి వివరాలు తెలియజేస్తూ పలు ప్రాంతాలు నుంచి వచ్చిన వాడబలిజ కులస్తులు సామూహిక కలయిక వలన అందరిలో ఆసక్తికరమైన ఆనందాన్ని పాలు పంచుకోవడం ద్వారా చాలా సంతోషంగా భావిస్తున్నాట్లు వ్యక్తం చేశాపు. సంఘం అధ్యక్షులు అర్జాల వి రమణ, అధ్యక్షతన జరిగిన ఉచిత వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ఆనవాయితీగా గత కొన్ని సంవత్సరాలుగా వసు ్తంది. కులాంతర వివాహలు చేసుకుంటున్న రోజుల్లో అన్ని ప్రాంతాలకు సంబంధిత సమచారం తెలియజేసి ఆయా ప్రాంతాలు నుంచి విచ్చేసిన వారంతరికీ ఒకే వేదికపై తేవడమంటే ఓ మంచి పరిణామమని కొనియాడారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ తోలాన వెంకటశివప్రసాద్, వాసుపల్లి, కృష్ణారావు, దౌలపల్లి దాసు, మైలపల్లి నాగరాజు, తిత్తిసాయి బలరామ్, అర్జాల సంత్యనందం, షన్ముఖరావు, వెంకటరమణ, రమణ సింగుపల్లి జ్యోతి ఎక్జిక్యూటివ్ మెంబర్స్ తదితరలు పాల్గొన్నారు.

## 20 బుల్లెట్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె వైద్యశిబిరం

అనకాపల్లి, మార్చి 12, ప్రభాతవార్త



మండలంలోని పిసినికాడ పంచాయితీ శివారు బీఆర్జీ కాలనీలో గల 20బుల్లెట్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత గుండె వైద ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఐ కాన్ డాక్టర్స్ బృందం పాల్గొన్నారు. డాక ్టర్ గణేష్, బుద్ధ ప్రియాంక, డాక ్టర్ సోమేశ్వరరావు తదితర వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 235 మంది ప్రజలు పాల్గొన్నారు. వీరికి షుగర్, బిపి, ఈసిజి పరీక్షలు చేసి అవసరమైన వారికి 2డిఈసీఓ పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో 20 బుల్లెట్ గ్రూప్ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ గ్రూప్ కుటుంబ సభ్యులైనటువంటి బుద్ధ సోమేశ్వరరావు మాట్లాడుతూ కోవిడ్ వచ్చిన తరువాత చాలామందికి గుండె సమస్యలు మొదలు అయ్యాయి. కనుక ఈ మెడికల్ క్యాంపు మా బుల్లెట్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో పెట్టడం జరుగుతుందని చెప్పారు. వెంటనే కాలనీ ప్రజలందరూ హర్షం తెలియజేశారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు బుల్లెట్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగాలని ప్రజలందరూ తమ అభిప్రాయన్ని ఈ సందర్భంగా తెలిపారు.

## అగ్నిప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధం : కట్టుబట్టలతో మిగిలిన గిరిజన కుటుంబం





రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ అమ్మిరేకుల పంచాయతీ ఎ.కొత్తవీధి గ్రామానికి చెందిన బోనెం కామరాజు అనే గిరిజనుడికి చెందిన తాటాకు యిల్లు ఆదివారం ఆకస్మిక అగ్నిప్రమాదంలో కాలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో కామరాజు కుటుంబీకులు జీడిమామిడితోటలో పనికి వెళ్లారు. స్థానికులు మంటలను ఆర్పారు. ప్రమాదంలో సర్వం కాలిపోయి కట్టుబట్టలతో గిరిజన కుటుంబం మిగిలింది. ఆధార్, రేషన్ కార్డులు, భూమి రికార్డులు, నగదు, వంటసామగ్రి, కట్టుబట్టలు కూడా కాలిపోయాయి. ప్రభుత్వం ద్వారా గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని బడదనాంపల్లి సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ కోరుతున్నారు. అగ్ని ప్రమాద కుటుంబానికి 25 కిలోల బియ్యం, కందిపప్పు, వంటసామగ్రి ప్రభుత్వ తక్షణ సహాయంగా ఇచ్చినట్లు డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ తెలిపారు.

## రాజవొమ్మంగిలో వైసిపిపార్టీ ఆవిర్భావ వేడుకలు

రాజవొమ్మంగి, మార్చి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో ఆదివారం 13వ వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ కన్వీనర్, సొసైటీ చైర్మన్ గిరిడి రామకృష్ణ అధ్యక్షతన జరిగాయి. అల్లూరి జంక్షన్, గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి శింగిరెడ్డి రామకృష్ణ,జెడ్‌పిటిసి వనుము జ్యోతి పూలమాలలను వేసారు. కేకును కట్ చేసి పంపిణీ చేసారు. మాజీ సర్పంచ్ వీడిపల్లి తాతయ్య విగ్రహాలకు పూలమాలలను వేసారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తండ్రి ఆశయసాధన దిశగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు దాట్ల వెంకటేష్‌రాజు, వీడిపల్లి అప్పారావు, కొంగర మురళీకృష్ణ, కగిరెడ్డి గంగరాజు, సింగిరెడ్డి రవి, నాగులపల్లి కుశరాజు, వీడిపల్లి శాంతకుమారి, సప్పా శ్రీనివాస్, కగిరెడ్డి దుర్గాప్రసాద్, బంటుపల్లి వెంకటరావు, నాగిశెట్టి శ్రీరామ్మూర్తి, కగిరెడ్డి వీరబాబు, వాడపల్లి రామలక్ష్మి, పండూరి అప్పారావు, ముప్పన సురేష్, పార్టీశ్రేణులు బారీఎత్తున పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతేసంగతులు

### - పట్టుతప్పితే పరలోకానికే - ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం
### - ప్రైవేటు వాహనాలను నియంత్రించలేకపోతున్న అధికారులు

ముంచంగిపుట్టు, ప్రభాతవార్త

వేళకురాని బస్సులు వచ్చిన బస్సుకూడా ఏదోఓ మరమ్మతులకు గురై నిలిచిపోవటంతో పాటు తారురోడ్డు ఉన్న గ్రామాలకు రవాణా సదుపాయం లేకపోవడంతో పిసినిపోయిన ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలబారిన పడుతున్నారు. మండలంలో బరడ, లక్ష్మీపురం, వనుగుమ్మ, పెదగూడ, కిలగాడ, సుజనకోట, సుజనపేట, దోడిపుట్టు పంచాయతీలకు సర్వకాలరోడ్లు ఉన్నాయి. వీటి ఈ పంచాయతీలకు ఆనుకుని పదుల సంఖ్యలో గ్రామాలు ఉన్నాయి. తారురోడ్డు సదుపాయం ఉన్నా రవాణా సదుపాయం లేకపోవడంతో ఆయా గ్రామాలప్రజలు వారపుసంతలకు, ఇతరసమయాల్లో మండలకేంద్రానికి చేరాలంటే ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకతప్పడంలేదు. ఇదేఅదనుగా చేసుకుని ప్రైవేటు వాహన దారులు అధికమొత్తంలో డబ్బులు గుంజుటమే కాకుండా పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించి ప్రమాదాలను తెచ్చిపెడుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో రూడకోట, కుమడ, బూసిపుట్టు ఒడిశా ప్రాంతమైన జెజ్జంగి తదితర ప్రాంతాలకు గిరిజనులు ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. ఆయా ప్రాంతాలకు సరైన రోడ్డు సదుపాయం లేకపోవడంతో ఆర్‌టిసి బస్సులు నడపకపోవడంతో ఆది, సోమ, మంగ్ల వారాల్లో జెజ్జంగి, రూడకోట, బూసిపుట్టు వారపు సంతకు అధిక సంఖ్యలో గిరిజనులు వస్తూ ఉంటారు.

## మోతుగూడెంలో వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మోతుగూడెం, మార్చి12 ప్రభాతవార్త

చింతూరు మండలం పొల్లూరు మోతుగూడెం గ్రామాలలో ఆదివారం వైఎస్సార్ సిపి పార్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకను పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు సూరిశెట్టి నారాయణమూర్తి జెండా ఆవిష్కరణ చేశారు. పంచాయితీ సర్పంచ్ ఆకేట సీతా, గ్రామం కమిటీ పార్టీ అధ్యక్షులు పాపారావు మాస్టర్ కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి పేపకాయల శ్రీను, వేగి రాజా వార్డ్ సభ్యులు మల్లూరి రమాదేవి వైఎస్సార్సీపీ నాయకులు త్రిమూర్తులు సుబ్బయ్య యేసు శ్రీదేవి కార్యకర్తలు విజయ్ శాంతి రాధా తదితరులు పాల్గొన్నారు.

## సీలేరు పంప్డ్ స్టోరెజీ ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయండి

మోతుగూడెం, మార్చి12 ప్రభాతవార్త



సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించి 1350 మెగావాట్లా విద్యుత్ ఉత్పత్తిని అదనంగా ఉత్పత్తి చేయుటకోసం అతిత్వరలో సీలేరు పంప్డ్ స్టోరెజ్ ప్రాజెక్టు నిర్మాణం చేయుటకు ఏ.పి.జెన్‌కో సంస్థ ప్రణాళిక సిద్దం చేసింది. ఇందులో భాగంగా ఏప్రిల్ 1న సీలేరులో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు హైడెల్ డైరెక్టర్ ఎం.వి.వి.సత్యనారాయణ తెలిపారు. పంప్డ్ స్టోరెజి నిర్మాణం వలన సీలేరు ప్రాంతవాసులకు ఎలాంటి నష్టం వుండబోదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు బి.సి.సెల్ అధికార ప్రతినిధి నక్కా తిరుమలరావు స్థానిక గిరిజనులు ఇతర ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకుని పలు సమస్యలతో కూడిన డిమాండ్లను నేరవేర్చవలసిందిగా ఆయనకు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. ఇందులో ప్రధానంగా స్థానిక యువతకు మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యా వైద్యం నీటి సదుపాయం ఆరు దశాబ్దాల క్రితం నిర్మించుకున్న రేకుల ఇళ్ల స్థలాల స్థానంలో శాశ్వత గృహం నిర్మించుకొనుటకు అనుమతి ఇవ్వాలని విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఏవిధమైన కాలుష్యం గాని వాహనాలు ద్వారా స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నిర్మాణ పనులు చేపట్టాలని, అని వార్య కారణాల వలన నష్టపోయిన కుటుంబాలకు భూమికి భూమి, షాపుకు షాపు, ఇల్లుకి ఇల్లు నిర్మించి ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని ఆయనకు అందించారు. యాజమాన్యం దృష్టిలో సమస్యలను తెలియచేస్తానని హైడెల్ డైరెక్టర్ తెలిపినట్లు తిరుమలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లి ప్రసాద్, పార్టి గ్రామకమిటి సభ్యుడు కే.సన్యాసిరావు, ఎస్సి సెల్ అధ్యక్షుడు చిటికలరాము తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితంగా పోలింగ్ సిబ్బంది సామగ్రి తరలింపు





పాడేరు, మార్చి12,ప్రభాతవార్త

జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రమైన తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల నుండి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలింపు ప్రక్రియ సజావుగా జరిగింది. ఈ నెల 13న శ్రీకాకుళం, విజయనగరం విశాఖపట్నం పట్టభద్రుల శాసన మండలి ఎన్నిక జరగనున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో జిల్లా కలక్టరేట్ నుండి ఎన్నికల సామగ్రిని ఉదయం 6గం.కే డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి తరలించారు. అక్కడి నుండి రూట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని, సామగ్రిని సంబంధిత బస్సులలో ఎక్కించి ఎస్కార్ట్‌తో పోలింగ్ కేంద్రాలకు తరలింపు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కలక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి నేరుగా పోలింగ్ కేంద్రానికి మాత్రమే వెళ్లాలని, మధ్యలో ఎక్కడా ఆగరాదని ఆదేశించారు. మధ్యలో ఆగటాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి బస్సులో ఆయా పోలింగ్ కేంద్రానికి చెందినా పిఒ, ఎపిఒ, ఇద్దరు పోలింగ్ సిబ్బంది, ఒక వెబ్ కేస్టింగ్ వీడియోగ్రాఫర్, ఎస్కార్ట్‌లను తరలించే విధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ఆయా జోన్ల, రూట్ల అధికారులు కూడా వారి వెంట వెళ్లారు. ఈ కార్యక్రమంలో జేసి జే.శివ శ్రీనివాసు, రంప చోడవరం సబ్ కలక్టర్ శుభం బన్సాల్, డిఆర్ఓ పి.అంబేద్కర్, ప్రత్యేక ఉప కలక్టర్లు శర్మ, రమణ, పరిపాలనాధికారి చిన్నికృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలుకు ఐ.కొండలరావు, జోనల్, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే
## యాజమాన్యాలపై క్రిమినల్ కేసులకు ఆదేశాలు
### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

పాడేరు,మార్చి12,ప్రభాతవార్త

ఫీజులు కట్టలేదన్న నెపంతో ఏ ఒక్క ఇంటర్మీడియట్ విద్యార్థికి హాల్ టికెట్లు నిరాకరించినట్లు ఫిర్యాదు అందినా, విద్యా సంవత్సరం కోల్పోయినట్లు గుర్తించినా ఆయా కళాశాలల గుర్తింపును 2023–24 విద్యా సంవత్సరం నుండి రద్దు చేసేందుకు సిఫారసులు చేయనున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పరీక్షలు దగ్గరపడుతున్నా చివరి నిముషం వరకు విద్యార్థులను మానసికంగా ఫీజులు పేరిట వేధిస్తున్నట్టు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి తమకు అందుతున్న ఫిర్యాదులను పరిశీలనలోకి తీసుకొని ఆయా యాజమాన్యాలపై అవసరమనుకుంటే క్రిమినల్ చర్యలకు కమిషన్ తరపున సిఫారసులు చేయనున్నామని అన్నారు. అలాగే పరీక్షలు జరిగే ప్రతీ కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాలు, దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు లేమిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి అందే ప్రతీ ఫిర్యాదును యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆర్ఐఒలకు ఆదేశాలు జారీచేస్తున్నామని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు సూచించిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 4257635కు ఫిర్యాదులు అందిస్తే చర్యలు చేపట్టేందుకు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సిద్ధంగా ఉందని సీతారాం చెప్పారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి

పాడేరు, మార్చి12,ప్రభాతవార్త

ఈ నెల 13న సోమవారం జరగనున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు అల్లూరి జిల్లాలో గల పాడేరు డివిజన్లోని 11 మండలాల పరిధిలో 15 పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న విషయం విధితమే. ఆదివారం పాడేరు తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి రూట్ల వారీగా సంబంధిత జోన్ల అధికారుల పర్యవేక్షణలో ఆయా పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో ఎస్కార్ట్‌తో సహా పంపించటం జరిగింది. 15 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన జోనల్ అధికారుల నుండి పోలింగ్ కేంద్రాలకు పూర్తిస్థాయిలో సిబ్బంది, ఎన్నికల సామగ్రి చేరుకున్నట్లు నివేదికలు అందాయి. పాడేరు మండలం సుండ్రుపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 153, 154 పోలింగ్ కేంద్రాలకు, జి.మాడుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 155వ పోలింగ్ కేంద్రానికి పూర్తి స్థాయిలో పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి చేరుకుందని, పోలింగ్‌కు ముందు రోజు చేయాల్సిన ఏర్పాట్లు చేయటం జరుగుతోందని, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారని ఆ జోన్ అధికారి ఎస్‌బిఎస్ నంద్ తెలిపారు. రేపు ఉదయం 8గం.కు పోలింగ్ ప్రారంభిస్తామని, సాయంత్రం 4గం.ల సమయానికి క్యూలైన్‌లో ఉన్న వారందిరికీ ఓటు హక్కు వినియోగించుకోవటానికి అవకాశం కల్పిస్తారని నంద్ వివరించారు.

## ఉషశ్రీచరణ్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలి

పాడేరు, మార్చి12,ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున బహిరంగంగా డబ్బు పంపిణీ చేస్తున్న ఉషశ్రీచరణ్‌ను రాష్ట్రమంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. ప్రజాసామ్యాన్ని బహిరంగంగా గొంతు నులమడమేగాకుండా మొత్తం ఎన్నికలను హైజాక్ చేయాలని అధికార పార్టీ చేస్తున్న ప్రయత్నాలను ఓడించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం తక్షణం స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని అప్పలనర్స డిమాండ్ చేశారు.

## మండిపోతున్న ఎండలు

ముంచంగిపుట్టు, మార్చి 12 ప్రభాతవార్త



మండలంలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 11గం. ల నుంచి మధ్యాహ్నం 3గం.ల వరకు ఎండ వేడితో గిరిజనులు అల్లాడుతున్నారు. ప్రతీ రోజు ఇదే పరిస్థితి నెలకొనడంతో కొన్ని గ్రామాల గిరిజనులు చెట్ల నీడలను ఆశ్రయించి సేదతీరుతూ ఎండ నుంచి ఉపశమనం పొందుతున్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఈ విధంగా ఉంటే రానున్న రోజుల్లో ఎండలు ఏ విధంగా ఉంటాయో అని స్థానిక గిరిజనులు భయాందోళన చెందుతున్నారు. ఆదివారం ఎండతో ముంచంగిపుట్టు ప్రధాన రహదారి జనసంచారం లేక నిర్మానుష్యంగా దర్శనం ఇచ్చింది. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చే గిరిజనులు గొడుగుల పట్టుకొని రావాల్సిన పరిస్థితి నెలకొంది.

## చరిత్ర కలిగిన నాయకుడు జగనన్న : ఎమ్మెల్యే గొల్ల బాబురావు
### ఘనంగా వైఎస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎస్.రాయవరం, మార్చి 12 ప్రభాతవార్త

భారతదేశంలోని చరిత్ర కలిగిన ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయారని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. అభిమానుల కోలాహలం మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని కోరుప్రోలు క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో పాల్గొన్న పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు కేక్ కటింగ్ చేసి, పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లను, సవాళ్ళను ఎదుర్కొని ప్రజల్లో నిలిచిన పార్టీ వైసీపీ అని, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి,



ప్రియతమ నాయకుడు వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ముఖ్యంగా రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో 12సం.ల వ్యవధిలో దేశంలోనే ఒక బలమైన రాజకీయ శక్తిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిచిందని ఆయన అన్నారు. పేదల పక్షాన నిలిచి పాలన సాగిస్తున్న మన జగనన్న ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావడం తథ్యమని, పార్టీ పట్ల, పార్టీ అధినేత పట్ల ఒక క్రమశిక్షణ, అంకితభావం కలిగిన నాయకులు, కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ వైసీపీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి దత్తుడు సీతబాబు, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాత గురునాథరావు, పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబురావు, నక్కపల్లి మండల వైసీపీ నాయకులు శీరం నరసింహమూర్తి, సింహాచలం వరాహలక్ష్మి నృసింహస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఆహ్వానిత సభ్యురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, నక్కపల్లి, వేంపాడు పీఏసీఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందరావు, ఆపార్టీ నాయకులు పాయకరావుపేట జడ్పిటిసి లంక సూరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుటూరు శ్రీనివాసరావు, సర్పంచ్ గారా ప్రసాదరావు, ఉప సర్పంచ్ జగత శ్రీను, ఎస్.రాయవరం వైసీపీ నాయకులు శ్రీపతి రాజు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు పైల రమేష్, పార్టీ సీనియర్ అద్దెపల్లి నూక నాయుడు, నాగరాజు, గడ్డపాలెం సాయి, పిఏసిఎస్ అధ్యక్షులు చేకూరి శ్రీరామచంద్ర రాజు, పోతంశెట్టి రాజేష్, చిన్న గుమ్ములూరు శ్రీను పినపాత్రుని గణేష్, సర్పంచ్ మల్లె లోవరాజు, నాయకులు, కోటవురట్ల, నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల పార్టీ నాయకులు పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



ముంచంగిపుట్టు, మార్చి 12 ప్రభాతవార్త

ఈనెల 13న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్, తహశీల్దార్ నర్సమ్మ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర, పాఠశాల–2లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ నర్సమ్మతో పాటు ఎన్నికల నిర్వహణ అధికారులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నర్సమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఉదయం 8గంల నుంచి సాయంత్రం 4గం.ల వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని, 144 సెక్షనం అమలులో ఉంటుందని మండలంలో 1059 మంది ఓటర్లు ఉన్నారని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తూగానే పోలీసులతో పటిష్టంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## పేటలో భీమ్‌సేన కమిటీలు ఏర్పాటు
### అంబేద్కర్ భావజాలంతో యువతను చైతన్యపరచాలి : భీమ్‌సేన వ్యవస్థాపకులు రవిసిద్ధార్ధ



పాయకరావుపేట, మార్చి 12 ప్రభాతవార్త

బోధించు సమీకరించు పోరాడు అన్న బాబాసాహెబ్ అంబేధ్కర్ సందేశించారని భీమ్‌సేన వ్యవస్థాపకులు రవిసిద్ధార్ధ అన్నారు. మానవీయసమాజంకోసం పోరాటం సాగించమని చెప్పారని ఇందుకోసం సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటుచేసుకోవాలని చెప్పారని రాజ్యాంగపరమైన హక్కులను కాపాడుకోవడానికి సంఘంగా అలాగే సంఘటితంగా ఉండాలని పిలుపుఇవ్వడం జరిగిందన్నారు. అంబేధ్కర్ సందేశంలో భాగంగా భీమ్‌సేన ప్రతినియోజకవర్గంలో అలాగే మండలాలలో కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. నేడు పాయకరావుపేట నియోజకవర్గానికి సంభందించి ఇక్కడ ఒకకన్వీనర్, ముగ్గురు కోకన్వీనర్‌లుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కన్వీనర్‌గా గారాచంటి, కోకన్వీనర్లుగా వాకపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లికుమార్, అల్లుదాసులను కమిటీలుగా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. నియోజకవర్గస్థాయిలో ప్రతి గ్రామానికి వెళ్ళి అక్కడ ఉన్న యువతను అంబేధ్కర్ భావజాలంతో పనిచేసేవిధంగా చైతన్య పరచాలన్నారు. ప్రతి మండలానికి గ్రామాలకు కమిటీలు వేసి పేట పరిధిలో ఒకనియోజకవర్గస్థాయికమిటీలు ఏర్పాటుచేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సమాజం విద్యతో సర్వతోముఖాబివృద్ధి చెందాలని విద్యను అందుకున్నప్పుడు మాత్రమే సమాజంలో గౌరవమైన స్థానం చేరుకుంటామన్న బాబాసాహెబ్ అంబేధ్కర్ ఆశయాలు చిగురించేలా పనిచేయాలన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో గల 49దళితసంఘాలు ప్రతినిదులు అందర్నీ ఒకే త్రాటిపైకివచ్చి తద్వారా పిఎల్‌పురం గ్రామానికి చెందిన దళితయువకుడు నాగేంద్రను హత్యచేసిన వారిని అరెస్టుచేయాలని హంతకులను 11వతేదీలోగా అరెస్టులు చెయ్యకపోతే లక్షలాదిమందితో నిరసనకార్యక్రమం చేపడతామని పోలీసులను హెచ్చరించడం జరిగిందన్నారు. ఇచ్చిన గడువులోగానే హంతకులను పోలీసులు అరెస్టులు చేసారన్న విషయం గుర్తుచేసారు. అందర్నీ సమైఖ్యపరచేవిధంగా భీమసేన ముందుకు వెళుతుందన్నారు. ఏరాజకీయపార్టీక్రింద పనిచేయదని బాబాసాహెబ్ అంబేధ్కర్ భావజాలంతో పనిచేస్తుందన్నారు. ఏమతానికి సంభందించి ఉండదని అన్నిమతాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు వెళుతుందందని రవిసిద్ధార్ధ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళితనాయకుడు నెలపర్తిఅర్జున్, ఉపాధ్యక్షులు వరప్రసాద్, డిఎస్ఆర్‌రాజు, కోశాధికారి పైడిరాజు, శివకుమార్, కార్యదర్శి అఖిల్, వేమగిరిలక్ష్మణరావు, చిట్టుమూరి వరప్రసాద్, గారారాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ శిక్షణ ద్వారా విద్యార్థులకు సూచనలు

పాయకరావుపేట, మార్చి 12 ప్రభాతవార్త



ఓరియంటేషన్ శిక్షణద్వారా విద్యార్దులకు అనేక సూచనలు అందచేసారు. ఆదివారం పాయకరావుపేటలో ఆదివారం బాలికల హాస్టల్ వద్ద ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సాంఘిక సంక్షేమశాఖ విద్యార్దులకు రానున్న పదవతరగతి పరీక్షలకు సంభందించి ఏవిధంగా మెరుగైన ఉత్తీర్ణతాఫలితాలు సాధించాలన్న అనేక అంశాలను సూచనలను ఉపాధ్యాయులు మూర్తి, పిశ్రీనివాసరావు, పిఇటి ప్రసాద్, సత్యనారాయణ, కుమార్‌బాబు, బాబూరావు తదితరులు తెలియచేసారు. ఈకార్యక్రమాన్ని విజయవంతంగా సహకరించిన హాస్టల్ వార్డెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## చందనాడలో జగనన్న గృహ ప్రవేశాలు



నక్కపల్లి, మార్చి 12 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వైఎస్ జగనన్న గృహ నిర్మాణాలను ఆదివారం మండలంలోని చందనాడలో సంయు క్తంగా ఆ గృహ యాజమానులు ప్రవేశాలు నిర్వహించారు. ఈ గృహ ప్రవేశాలు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ ఈ గృహ ప్రవేశాలకు హాజరయ్యారు. రాష్ట్రంలో ఇది గొప్ప ప్రయోగమని ఒక్కసారి లక్షలాది మంది గృహాలు కట్టించడం చరిత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, సర్పంచ్ తళ్లా రోహిణి, భార్గవ్‌లు వెదుళ్ల రమణ ఉన్నారు.

# ఎన్నికల బరిలో దూసుకుపోతున్న సీతంరాజు సుధాకర్

5వపేజీ తరువాయి...

రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డితో ఆయనకు సన్నిహిత సంబందాలు ఉన్నాయి. ఎమ్మెల్సీ అభ్యర్థిగా సుధాకర్ పేరును ప్రకటించినటువంటి ఆయన ఎన్రోల్మెంట్‌పై దృష్టి పెట్టారు. ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి ఓటర్లను విశేషంగా ఆకట్టుకున్నారు. విజయమే టార్గెట్ చేసుకొన్న సుధాకర్ సోమవారం నాటి పోలింగ్లో దానికి అను కూలంగా ఉంటుందని ఆయన గట్టి విశ్వాసంతో ఉన్నారు. విశాఖలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఏ సంక్షేమ కార్య క్రమైన ప్రజల వద్దకు తీసుకువెళ్లటంలో సీతంరాజు సక్సెస్ అయ్యారని విశ్వసని వర్గాలు అంటున్నారు. ఆయన ఎవరినైన కలుపుకు పోయే గుణం, నిగర్వి, కులమతాల గురించి పట్టించుకోనే వ్యక్తి కాదని ప్రజలలో ఆయనకు మంచి పేరు ఉంది ఆయనను గెలిపించే దిశగా ఆదిష్టానం తీవ్ర కృషి చేస్తుంది. టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఆయన గెలుపునకు అనేక చోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉత్తరాంధ్ర నాయకులు అందరూ సీతంరాజు సుధాకర్ గెలుపు కొరకు కలిసి కట్టుగా పనిచేస్తున్నారు. అన్నివర్గాల ప్రజలు, మేధావులు పట్టభద్రులు సీతంరాజు విజయానికి కృషి చేస్తు న్నారు. ఆయన మంచి తనం ఆయనను గెలుపు దిశగా తీసుకువెళ్తుందని నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి అండగా వైఎస్సార్‌సీపీ

5వపేజీ తరువాయి...

అన్నారు. బొబ్బిలి వీణ తమ చారిత్రక చిహ్నంగా సంప్రదాయక కర్నాటక సంగీతానికి గుర్తుగా రాష్ట్ర ప్రజలు గర్విస్తానని అన్నారు. 20 సదస్సు ప్రతినిధులకు ఆంధ్ర రాష్ట్ర అతిధి సత్కారాలు మధుర స్మృతులు నిలిచిపోతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కొరకు నిర్వహిస్తున్న స్కిల్ దెవలప్ మెంట్ స్కీంలలో వీలైనంత ఎక్కువ మంది రైతులను చేర్చేలా చర్యలు చేపట్టాలని విజయసాయిరెడ్డి కోరారు. అందుకోసం పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతుల నైపుణ్యాలు పెంచడం ద్వారా వ్యవసాయంలో అధిక ఉత్పత్తి సాధించడంతో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. రైతులకు కొత్త కొత్త వ్యవసాయ నైపుణ్యాలు బోధించడం, పంట మార్పిడి విధానం వంటి వాటి గురించి వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలైన రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, స్కిల్ ఇండియా ప్రోగ్రాం, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన వంటి పథకాలు నుంచి రైతులు సాధ్యమైనంత ఎక్కువ లబ్ది పొందేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

5వపేజీ తరువాయి...

నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు నాయకులుతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్సీపీ పార్టీని చాలా ధైర్యంగా స్థాపించి కష్టపడి రాష్ట్రానికి సీఎం కాగలిగారని ఆయన ధైర్యసాహాలను కొని యాడారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యినా వెన్ను చూపక దుష్ప్రచారం చేసిన, ఎన్ని ఇబ్బం దులకు గురిచేసిన అన్నింటికి ఔర్చుకుని రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాగాలిగారని కొనియాడారు. అటు వంటి వ్యక్తి రాబోయే కాలంలో కూడా ఆయనతో కలిసి నడుస్తామని అందరిముందు ప్రతిజ్ఞ చేశారు.

## ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

5వపేజీ తరువాయి...

5 ఎమ్మెల్సీ స్థానాలను దకి ్కంచుకోవాలని అధికారపార్టీ తాపత్రయపడుతుందని, అటు విపక్షాలు ఆ స్థానాలను దక్కించుకునేందుకు జోరుగా ర్పచారం చేశాయి. తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు, శ్రీకాకు ళం-విజయనగరం-విశాఖలో గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నికలు ప్రకాశం నెల్లూరు-చిత్తూరు, కడప-అనంతపురం కర్నూలు టిచర్స్ ఎన్కిలు జరగపున్నాయి. ఈనెల 16న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. అనంతరం ఫలితాలు ప్రకటించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో

### మద్యం షాపులు బంద్... పక్కాగా ఏర్పాట్లు

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ఆదివారం ఉదయం స్వర్ణభారతి స్టేడియంలో ప్రారంభం అయింది పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, రెవెన్యూ డివిజన్ అధికారి హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు.

### ఓటర్లు గుర్తింపునకు పదింటిలో ఒకటైనా ఉండాలి

ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్లో ఓటరు గుర్తింపు కార్డులేనివారు పది పత్రాల్లో ఏదైనా చూపొచ్చని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డు, పాసో ర్ట్ పాటు ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు జారీ చేసిన గుర్తింపు కార్డు ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీల ఐడెంటిటీ కార్డు వర్సిటీలు జారీ చేసిన ఒరిజనల్ ధ్రువపత్రం తదితర వాటిలో దేన్నయినా చూపించవచ్చని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

## మాటా మాటా కలిపాడు.. మస్కా కొట్టాడు

### బైక్‌తో అదృశ్యమైన అపరిచితుడు - లబోదిబోమంటున్న బాధితుడు

కొయ్యూరు, మార్చి12, ప్రభాతవార్త




మాటా. మాటా కలిపి, లేనిపోనిమాటలతో నమ్మించి అటుపై అత్యవసర మంటూ ద్విచక్రవాహనం అడిగి, అటుపై ఆ ద్విచక్రవాహనంతో సహా అపరిచితుడు అదృశ్యమవడంతో బాధితుడు లబోదిబోమంటున్న అరుదైన సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన దూరి వేణుప్రసాద్ అలియాస్ సుమన్ తన ఏపి31 కెసి 0557 నెంబరుగల రెడ్‌ఎండ్‌బ్లాక్ కలర్ పల్సర్‌బైక్‌పై ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో రాజేంద్రపాలెం వారపుసంతకు వెళ్తుండగా, రోడ్డుపై అటుగా వెళ్తున్న ఓ అపరిచితవ్యక్తి తానూ సంతకు వస్తానని లిఫ్ట్ అడగడంతో వేణుప్రసాద్ తన బైక్‌పై సంతకు తీసుకెళ్లాడు. వేణుప్రసాద్ సామాగ్రి కొనుగోలు చేశాక మరలా ఆ అపరిచితుడు వేణుప్రసాద్ దగ్గరకు వచ్చి 'జీలుగుకల్లు తాగుతావా?' అని అడగడంతో ఇద్దరూకలిసి బైక్‌పై రాజేంద్రపాలెంవెళ్లి ఓ ఇంటివద్ద కల్లుతాగుతుండగా మధ్యలో ఆ అపరిచితుడు తాను తన మొబైల్‌ఫోన్, పర్సు మర్చిపోయానంటూ, ఒకసారి బైక్ కావాలంటూ అడగడంతో వేణుప్రసాద్ బైక్ ఇవ్వగా, పట్టుకెళ్లిన అపరిచితుడు ఎంతకీ తిరిగిరాకపోవడంతో జరిగిన మోసాన్ని గుర్తించి లబోదిబోమంటున్నాడు. తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమవుతున్నాడు. ఈ విషయం స్థానికంగా ఆసక్తికరచర్చకు దారితీసింది.

## నేడే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### పోలింగ్ పరిసరాల్లో పటిష్ట బందోబస్తు..144 సెక్షన్ అమలు

కొయ్యూరు, మార్చి12, ప్రభాతవార్త



ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపధ్యంలో మండల కేంద్రంలోని రాజేంద్ర పాలెం ప్రాథమిక పాఠశాల పోలింగ్ స్టేషన్ వద్ద అధికారులు పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్‌స్టేషన్ పరిసరాల్లో 144సెక్షన్ అమలులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొయ్యూరు సిఐ ఎ.స్వామి నాయు డు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ తమసిబ్బందితో కలిసి ఎప్పటికప్పుడు పోలింగ్‌స్టేషన్ పరిసరాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ పరిసరాల్లో రాజకీయనాయకులు ఎటువంటి శిబిరాలు ఏర్పాటు చేయకుండా తగిన ఆదేశాలు జారీచేశారు. తహశీల్దార్ తిరుమలరావు, ఇతర రెవెన్యూసిబ్బంది పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త పరిసరాల్లోని దుకాణాలు పోలింగ్‌రోజు తెరవరాదని అధికారులు వ్యాపారులకు సూచించినట్టు తెలుస్తోంది.

### పట్టభద్రుల మనోగతంలో ఏముందో..?

మండలంలోని 664 మంది పట్టభద్రులైన ఓటర్లు ఉండగా వీరి ఓటు మొగ్గు ఎటువైపు ఉందో తెలియక రాజకీయ పార్టీనేతలు అయోమయానికి గురవుతున్నారు. అధికార వైసిపి మద్దతిచ్చిన సీతంరాజు సుధాకర్ విజయం ఖాయమని వైసిపినేతలు ధీమా వ్యక్తం చేస్తుండగా, అధికారపార్టీ వైఫల్యాలతో పట్టభద్రులంతా తమ అభ్యర్థి చిరంజీవిరావు వైపే ఉన్నారని ప్రతిపక్ష టిడిపినేతలు భావిస్తున్నారు. ఎమ్మెల్సీగా మాధవ్ చేసిన అభివృద్ధిపనులే మరలా అతనిని గెలిపిస్తాయని బిజెపినేతలు ఆలోచన చేస్తుండగా, చట్టసభల్లో సమస్యలపై గళమెత్తగల సత్తా పిడిఎఫ్ అభ్యర్థులకే ఉందని పట్టభద్రులు విశ్వసిస్తున్నారని, కావున పిడిఎఫ్‌అభ్యర్థి రమాప్రభ గెలుపు సునాయాసమేనని వామపక్షాల నేతలు నమ్మకంతో ఉన్నారు. మండలంలోని 664మంది ఓటర్లలో ఎంతమంది ఓటుహక్కును వినియో గించుకుంటారో? ఏ అభ్యర్థివైపు మెజార్టీ ఓటర్లు మొగ్గు చూపుతారో? వేచిచూడాల్సిందే.

## ప్రజల కోసం...ఒక్కడితో...

### మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భీమిలి పార్టీ ఆఫీసులో మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజల అన్ని వర్గాలకు అన్ని కులాలకు న్యాయం జరిగింది అని విధాలుగా పాలన అభివృద్ధికి సీఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారు అని చెప్పారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ సంక్షేమ పథకాలు నేరుగా పేద ప్రజలకు అందజేస్తున్నారని గ్రామ వార్డు సచివాలయం ద్వారా లక్ష మందికి ఉపాధి కల్పించారని రానున్న రోజుల్లో కూడా రాష్ట్రానికి ఇంకా ఎన్నో పరిశ్రమలు వచ్చి నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలిపారు. వచ్చే ఎలక్షన్లో కూడా ఖచ్చితంగా 175 స్థానాలను గెలిచి తీరుతామని తెలిపారు.

# జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై ప్రశ్నలు సంధించిన మంత్రి బొత్ససత్యనారాయణ

5వ పేజీ తరువాయి

ఏమిచేయలేదు, అందుకే ఆయన పవన్‌కళ్యాణ్‌తోమాట్లాడిస్తున్నాడన్నారు. చంద్రబాబు చెప్పిందే పవన్ కళ్యాణ్‌చేస్తున్నాడు, మా ప్రభుత్వంపై బుదచల్లడమే వారిద్దరి ఎజెండా అని బొత్స సత్యనారాయణ వెల్ల డించారు. బిసిలు బ్యాక్‌బోన్‌క్లాస్ అని జగన్ చెప్పారు, అందుకే వారికోసం అనేక పథకాలు, కార్యక్రమా లు, ప్రతి ఒక్కటి చిత్తశుద్దితో అమలుచేస్తున్నారు, అన్ని వర్గాలకు జగన్ ఎంతో మేలు చేస్తున్నారు. మేనిఫెస్టోలో దాదాపు 99 శాతం హామీలు అమలుచేసామని సగర్వంగా చెప్పారు. అందుకే మొత్తం 175 స్థానాల్లోగెలుస్తామని, విశాఖ రాజధానిని అడ్డుకునేందుకునిరంతర ప్రయత్నంగా చాలా మంది దుష్టులు, దుర్మార్గులు రాష్ట్రంలో ఉన్నారు. రాక్షసులులా వారు యజ్ఞభంగం చేయాలనిచూస్తారు, అయినా అన్నింటినీ ఛేధిస్తాం రాజధాని తెచ్చుకుంటాంఅని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. పార్టీ పెట్టినప్పటి నుంచి అధికారంలో ఉన్నా, లేకపోయినా జ్రలకు ఇచ్చిన మాట నిలబెట్టు కోడానికి జగన్ కృషిచేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేరుస్తున్నారు. అదే సెలబ్రిటీ పార్టీనాయకుడైన పవన్‌కళ్యాణ్ మూడ్ వచ్చినప్పుడుఏదో ఒకఅంశంపై మాట్లాడతాడని, క్షుణ్ణంగా పరిశీలించకుండా, నోటికి ఏది వస్తే అది మాట్లాడతాడు పవన్‌కళ్యాణ్ అని, అలాంటి సందర్భాల్లోనా వంటి వారి పేర్లు ప్రస్తావిస్తాడన్నారు. రా ష్ట్రంలో నేనూ ఉన్నాను అని చెప్పుకోవడం కోసం మళ్ళీవచ్చి ఏదేదో మాట్లాడుతున్నాడని, పక్క రాష్ట్రంలో 26 బిసి కులాలను జాబితానుంచి తొలగిస్తే ఏంచేస్తున్నారు అని ఆయన అడుగుతున్నాడు. నాయకత్వం వహిస్తున్న వారు, రాజకీయాల్లో ఏదో సాధిద్దాం అనేవారు క్షుణ్ణంగా అవగాహనచేసుకుని మాట్లాడాలన్నారు. ఎందుకుప్రశ్నించలేకపో యారు. 2014లో విభజన తర్వాత తెలంగాణా రాష్ట్రంలో 26 బిసి కులాలను తీసేశారు. అప్పుడుమేం అధికారంలో లేకపోయినా ఆ ప్రభుత్వాన్ని తప్పు అని ప్రశ్నించారు. ఆ అంశంపై మేం న్యాయస్థానానికి వెళ్ళడానికికూడా ప్రయత్నాలు చేసాయమని, మా సంగతి సరే..నువ్వేం చేశావ్?2014లో మీరు బిజెపితో కలిసిఎన్నికల్లోకి వెళ్ళారుకదా?అటు కేంద్రంలో మోదీకి వత్తాసు పలికారు. ఇటురాష్ట్రంలో తెలుగుదేశంపార్టీతో జతకట్టివెళ్ళారు కదా? మీ అదృష్టమో లేక దురదృష్టమో రెండు పార్టీలు అధికారం లోకివచ్చాయి. మరి మీరు ఆ 26 కులాల అంశంపై ఎన్నిసార్లుమాట్లాడారు? తెలంగాణ ప్రభుత్వ తప్ు ్పదునిర్ణయంపై మీరుచేసిన పోరాటం ఏదని బొత్స ప్రశ్నించారు. అప్పుడుచంద్రబాబుతో కలిసిమీరు ఎందుకు ప్రశ్నించలేకోపాయారు. కేంద్రంలో బిజెపిని మీరుఎందుకు ప్రశ్నించలేకపోయారు? పవన్‌ను చూస్తే జాలేస్తోందని బొత్స పేర్కొన్నారు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల డిబిటిలో ఇస్తే దానిలో 50 శాతం బిసిల కోసమేఖర్చు చేసిన ప్రభుత్వం మాదన్నారు. ఇది వాస్తవం. లెక్కలతో సహా మేము చెప్పడానికి సిద్ధం. నిజానికి చంద్రబాబు బిసిలకు ఏమిచేయలేదు. అందుకే పవన్‌కళ్యాణ్‌తో మాట్లాడిస్తున్నాడేమో అనిపిస్తోంది. నిన్నగాక మొన్న 18 ఎమ్మెల్సీ ఎన్నికల అబ్యర్థులను ప్రకటిస్తే అందులో 11 మంది బిసిలేనన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ అయినా గతంలో అలా టిక్కెట్లు ఇచ్చిందా అని ప్రశ్నిం చారు. చివరకు కాంగ్రెస్‌పార్టీ కూడా ఆ పనిచేయలేకపోయింది. రాజ్యసభలో బిఇసలకుఇచ్చిన సీట్లు లెక్కలోకి రావా?పవన్ కళ్యాణ్ అసలు ఏం చెప్పదలచుకున్నాడోఅర్థంకావడంలేదు. బిసిలను ఈ ప్రభుత్వం కాపాడలేకపోయిందని చెప్పాలనుకుంటే ఇంతకు ముందు ప్రభుత్వం ఏ రకంగాకాపాడిందో బేరీజు వేసి చెప్పాల్సి ంది. కులం లేదంటాడు కానీ కాసేపు కులం లేదంటాడు..మళ్ళీకాసేపటికి కులం కులం అంటాడు, సమాజంలో అన్ని కులాలు మనకు సమానమే అనేది నా వ్యక్తిగత అభిప్రాయం. అందరూ సమిష్టిగా బతకాల్సి ందే. కానీ అనాధిగా ఒక మతం,కులం అనేది వచ్చింది. నేను కాపుల్లో పుట్టానని గతంలోనేచెప్పాను. నా కులాన్ని ప్రభుత్వం బిసిల్లోచేరి ్చంది. ఆ కులం నుంచే నేను ప్రాతినిధ్యం వహిస్తున్నానని స్పష్టంగాచెప్పాను. పవన్‌కళ్యాణ్‌లా నాకు కులంలేదు. అంటూ గంటకోమాట మాట్లాడడం లేదని బొత్స వివరించారు. తూర్పు కాపుల్లో బొత్స సత్యనారాయణ ఒక్కడే మంత్రి అయితే ఆ కులం బాగుపడుతుంది అనుకుంటే పొరపాటే, నాకంటే ముందు కళావెంకట్రావు ఉనా ్నడు. మృణాళికమ్మ, నారాయణస్వామి, శ్రావన్ లాంటి తూర్పుకాపు నాయకులు చాలా మంది ఉన్నారు. అసలు పవన్‌కళ్యాణ్ ఎటువంటి సందేశంఇవ్వదలచుకున్నాడోచెప్పాలని మంత్రి బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.

### ప్రభుత్వంపై బుదరచల్లడమే ఎజెండా

పవన్‌కళ్యాన్ ఏదో ఒకవిధంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని, బుదజల్లేప్రయత్నం చేస్తున్నాడని, ఏదో ఒకవర్గాన్ని లోబరుచుకోవాలనే తాపత్రంయం ఆయనలో కనిపిస్తోందన్నారు. అసలు ఏమీ లేకుండానే ఏదేదో మాట్లడితే ఎలా? జగన్ ప్రభుత్వం ఎస్సీ, నెస్సీ ట, బిసి, మైనార్టీ లందరికి ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తోంది. బ్యాక్‌వర్డ్ కాస్ట్ అంటేబ్యాక్ బోన్‌క్లాస్ అని జోనమ్హన్‌రెడ్డి స్పష్టంగా చెప్పారు. మనిషికి వెన్నెముక ఎంతా ప్రాధానత్య కల్గిఉందో బలహీనవర్గాలకుకూడా అంతే ప్రాధాన్యత ఉంటుందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జగన్ చెప్పారు. 26 కులాల తీసివేత విషయంలో మేం పట్టించుకున్నాం...అయినా ఆ ప్రభుత్వం తనవిధానంలో వెళ్ళింది. నువెప్పుడైనా ఆ విషయాన్ని తీసుకొచ్చి మాట్లాడావా; సమాధానం చెప్పాలి, నాకంటేముందుపది మంది వరకుతూర్పుకాపులు మంత్రులయ్యారుకదా..వారి వల్ల కావులకు ఏమైనా ఒరిగిందా?

### బిసిలే మాకు వెన్నెముక

మళ్ళీ మళ్ళీచెబుతాం...మా పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ, రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో పార్టీ ఏర్పాటు, రాజశేఖరెడ్డిగారి స్ఫూర్తిఓ చేర్పాటు చేసిన జగన్ అదే దృక్పదంతో ముందుకు వెళ్తున్నారు. అందుకే మా మేనిఫెసట్టను ఒక ఖురాన్, బైబిల్, భగవద్గీత అని మేం స్పష్టంగా చెపు్తన్నాం, ఏలూరు డిక్లరేషన్లో మేం ఏదైతే చెప్పామో బిసిలకు వాటన్నింటిని అమలు చేస్తున్నాం.

### ఓడిపోతేవర్లరామయ్య, గెలిస్తే సుజనా చౌదరి

గతంలో రాజ్యసభలో మండలి బిసిలకు వాల్లెందుకు ఇన్నిపదవులు ఇవ్వలేదో చెప్పాలి, చంద్రబాబుకు ఓడిపోయినప్పుడువర్గరామయ్య లాంటివారు గుర్తుకు వస్తారు గెలిస్తే సుజనాచైదరి వంటివారు గుర్తుకువస్తారు. మాజిల్లాలో తిరిగి మాపై ఎవరైనా వ్యతిరేకతతో మాట్లాడితే అపుపడు పవన్ మాట్లాడితే బాగుంటుంది. అమావాస్యకో...పౌరణమికో సెలబ్రిటి పార్టీ నాయకుడిఆ మేం రావడం లేదు. మేం ఇక్కడే అందరికి అందుబాటులో ఉంటున్నాం, మాది ప్రధానపార్టీ. మేం ఎవరితోనూ పొత్తులకు వెళ్ళం.. మాతోనే ఎవరైనా పొత్తులు వస్తారు అని పవన్ కళా ్యణ్‌నుచెప్పమనండి, అలాచెబితే ఆయన మాటలకు విలువ ఉంటుంది. లా కాకుండా ఎందుకు సొల్లుకబుర్లు మాట్లాడడం అని బొత్స ప్రశ్నించారు.

### 175 స్థానల్లో గెలుస్తాం

అసలు వైఎస్సార్సిపిని ప్రజలు ఎందుకు కాదంటారు అనే దానికి సమాధానం చెప్పాలి, 99శాతం మేం ఇచ్చి హామీలను అమలుచేయడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి ప్రధాన రంగాలపైప్రత్యేక దృష్టితో సేవచేస్తున్నాం అందుకే మా పార్టీకి ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారు. ఢిల్లీని తలదన్ని మన విద్యావిధానం గురించి దేశం చరి ంచుకుంటోంది. వచ్చే ఐదేళ్ళలో మనరాష్ట్రంలో విదా ్యరంగంలో తీసుకున్న సంస్కరణల ఫలితాలుకప్పిస్తాయి. మెడికల్ కాలేజీతో పాటు, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికూడా జిల్లాకు ఒకటి వస్తుంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ ్ట తీసుకొస్తున్నాం. దేశంలో అన్ని రాష్ట్రాల కంటేముందుగా పంటలకు మద్దతుధర ప్రకటించాం. అందుకే 175 సీట్లు గెలుస్తాం అని బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఉగాదికి కాదు, రేపటి నుంచే రాజధానివిశాఖకు రావాలని నా కోరికన్నారు. చాలా మందిదుష్టులు, దుర్మార్గులు ఈ రాష్ట్రంలో ఉన్నారు. వారంతా రాక్షసుల్లాయజ్ఞభంగం చేయాలనిచూస్తారు. వాళ్లనుతట్టుకుని బయటపడాలి. అందుకు కొంత టైమ్ కావాలని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.

# ఆకూస్ ఒప్పందం ఖరారుకు ముగ్గురు అగ్రనేతల భేటీ

## శాండియాగోలో బైడెన్,సునాక్,ఆల్బనీస్‌ల చర్చలు



**శాండియాగో(అమెరికా), మార్చి 12:** అణుఇంధన ఆధారిత జలాం తర్గాముల సరఫరాకు సంబంధించి మూడు అగ్రరాజ్యాలు చర్చలు జరిపేందుకు అధినేతలు భేటీ అవుతున్నారు. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌లు ముగ్గురు కలిసి దక్షిణ కాలిఫోర్నియా నగరం శాండియాగోలో భేటీ అవు తున్నారు. ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో చైనా దూకుడును కట్టడిచేసేందుకు ఇప్పటికే క్వాడ్ దేశాల కూటమి పనిచేస్తోంది. వీటిలో అదనంగా ఇపుడు బ్రిటన్‌కూడా వచ్చి చేరినసంగతి తెలిసిందే. ఇప్పటికే ఆస్ట్రేలియా చైనా చొరబాట్లను ఆర్థిక దోపిడీ, నిర్బంధంగా అభివర్ణిస్తున్న సంగతి తెలిసిందే. అమెరికా బ్రిటన్ దేశాలు మరీముఖ్యంగా చైనా దూకుడును కట్టడి చేసేం దుకు ఆస్ట్రేలియాకు అన్నివిధాలుగా అండగా నిలవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. బ్రిటన్‌ప్రధాని రిషి సునక్ మాట్లాడుతూ ఆకూస్ ఒప్పందం పూర్తయితే అణుశక్తి ఆధారిత జలాంతర్గాములను ఆస్ట్రేలియాకు సరఫరాచేసేందుకు వీలవుతుంది. ఈ భాగస్వామ్యం 2021 సెప్టెంబరులో ప్రకటించారు. దీనిపై రిషిసునక్ కొత్తగా ఇపుడు అగ్రరాజ్యాధినేతలతో భేటీ అవుతుండటం మరింతగా చర్చనీయాంశం అయింది. మా మిత్రులకు రక్షణ, భద్రత, కొత్త టెక్నాలజీ, ఆర్థిక ప్రయోజనాలనను కల్పించే లక్ష్యంతోనే ఈ చర్చలుజరుగుతున్నట్లు తెలిపారు. రిషిసునక్ ఈనెల 12,13 తేదీల్లో ఆసీస్‌ప్రధాని ఆంథోని అల్బనీస్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌లతో సమావేశం అవుతారు. ఇటీవలే అల్బనీస్ భారత పర్యటనను సైతం ముగించుకున్నారు. అక్కడినుంచి నేరుగా అమెరికాకు వెళ్లారు. ఆస్ట్రేలియా నేవీ చీఫ్ మార్క్ హామ్మండ్‌కూడా ఆయనతో ఉన్నారు. అంతేకాకుండా జోబైడెన్ కూడా శాంటియాగోకు సోమవారం బయలుదేరి వెళతారని, అక్కడే అల్బనీస్, సునక్‌లతో ద్వైపాక్షిక చర్చలుజరుపుతారని శ్వేతసౌధం కూడాప్రకటించింది. అంతేకాకుండా ఆకూస్ ఒప్పందం ఖరారు అయ్యేదిశగా చర్చలుజరుగుతాయని ప్రకటించింది. ఇప్పటివరకూ ప్రపంచంలో కేవలం ఆరుదేశాలు మాత్రమే అణుఇంధన ఆధారిత జలాం తర్గాములున్నాయి. భారత్, అమెరికా, యుకె, ఫ్రాన్స్, రష్యా, చైనాలకు ఉన్నాయి. ఆస్ట్రేలియాకు ఇప్పటివరకూ ఆరు డీజిల్ ఆధారిత కాల్లిన్స్ క్లాస్ జలాంతర్గాములు పనిచేస్తున్నాయి. ఒకసారి ఆకూస్ ఒప్పందం పూర్తి అయితే అణుఇంధన ఆధారిత జలాంతర్గామి ఏడో సబ్‌మెరైన్‌గా ఆస్ట్రేలి యాకు అందుతుంది. అంతేకాకుండా ఆసీస్‌కూడా ఐదు వర్జీనియా క్లాస్ జలాంతర్గాములను అమెరికానుంచి కొనుగోలుచేస్తోంది. 2030 నాటికి ఈ డీల్‌పూర్తవుతుంది. ఆకూస్‌పరిధిలోనే ఈ ఒప్పందం జరుగు తున్నట్లు కథనం. అలాగే అమెరికాతోపాటు ఆస్ట్రేలియా బ్రిటన్‌తోకూడా కలిసి పనిచేస్తుందని అల్బనీస్‌ప్రకటించారు. కొత్తతరం జలాంతర్గాముల నిర్మాణానికి అమెరికా టెక్నాలజీని వినియోగించుకుంటామని, 2040 నాటికి ఈ జలాంతర్గాములు సిద్ధం అవుతాయని చెప్పారు. బ్రిటన్ తన విదేశాంగ విదానాలను సోమవారం స్పష్టంచేయనున్న తరుణంలోనే పశ్చిమ అమెరికా కోస్తాతీర నగరం శాండియాగో పర్యటనకు వెళ్లడం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. రష్యానుంచి ఎదురవుతున్న సమస్యలు, చైనా కమ్యూనిస్టుపార్టీ దూకుడు చర్యలు, హైబ్రిడ్ తరహాహెచ్చరికలు, ఆర్థికవ్యవస్థ, ఇంధన భద్రతకు ఎదురయ్యే ముప్పు వంటి వాటిపై రిషిసునక్ ఈ భేటీలో ప్రస్తావిస్తారని బ్రిటన్‌ప్రధాని కార్యాలయం ప్రకటించింది.



# గూఢచారి పావురానికి డిఎన్ఏ పరీక్ష

**కటక్, మార్చి 12:** ఒడిషాలోని జగత్‌సింగ్‌పూర్‌జిల్లాలో లభించిన గూఢచారి పావురం ఎక్కడి నుంచి వచ్చిందనేది తెలుసుకునేందుకు పోలీస్ కమ్యూని కేషన్ విభాగం దర్యాప్తు జరుపుతోంది. డిఎన్ఏ పరీక్ష ద్వారా అది ఏ దేశం నుంచి వచ్చి ఉంటుందో నిర్ధారించేందుకు యత్నిస్తున్నారు. పావురానికి అమర్చిన కెమెరా, మెమొరీ చిప్‌పై ఇప్పటికే భువనేశ్వర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో దర్యాప్తు కొనసాగుతోంది. పావురం రెక్కలపై విదేశీ భాషలో రాసి ఉన్న అక్షరాలపైనా దర్యాప్తు చేస్తున్నారు. పావురం పొడవు, శరీర ఆకృతిని పరిశీలిస్తే అది ఏ ప్రాం తానికి చెందిందో తెలుస్తుందని పోలీస్ పావురాల విభాగం మాజీ అధికారులు చెబుతున్నారు. ఇది శిక్షణ పొందిన పావురమని అనుమానిస్తు న్నారు. అలాంటివి వివరాలు సేకరించిన తర్వాత యజమాని దగ్గరికి వెళ్తాయి. అయితే, ఇది కొత్తగా శిక్షణ పొందినది కావడంవల్ల తిరిగి వెళ్లే దారి మరిచిపోయి సముద్రప్రాంతంలో తిరుగుతూ మత్స్యకారుల చేతికి చిక్కింది.

# పంజాబ్‌లో 813 తుపాకుల లైసెన్స్ రద్దు



**చండీగఢ్, మార్చి 12:** పంజాబ్‌లో తుపాకీ సంస్కృతి కట్టడికి భగవంత్‌సింగ్‌మాన్ నేతృ త్వంలోని ఆప్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో 813 తుపాకుల లైసెన్స్‌ను రద్దు చేసింది. లూధియానా రూరల్‌లో 87, షహీద్ భగత్‌సింగ్ నగర్‌లో 48, గురుదాస్‌పూర్‌లో 10, ఫరీద్‌కోట్‌లో 84, పఠాన్‌కోట్‌లో 199, హోషియాపూర్ లో 47, కపుర్తలాలో 6, ఎస్ఎఎస్ కస్బాలో 235, సంగ్రూర్‌లో 16, అమృత్‌సర్ కమిషనరేట్ పరిధిలో 27, ఇతర జిల్లాల నుంచి 11 తుపాకుల లైసెన్సులను ప్రభుత్వం రద్దు చేసింది. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వంఅధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు 2000కుపైగా తుపా కుల లైసెన్సులను రద్దు చేసింది. తుపాకుల లైసెన్సుల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. బహిరంగప్రదేశాల్లో తుపాకులను ప్రదర్శించడంపై నిషేధం విధించింది. పంజాబ్‌లో 3,73,053 ఆయుధాలకు లైసెన్సులున్నాయి. పంజాబ్‌సింగర్ సిద్ధు మూసేవాలాను గతేడాది దుండగులు పట్టపగలే కాల్చి చంపిన తర్వాత గన్‌కల్చర్‌పై చర్చజరిగింది. సిద్ధు కూడా గన్‌కల్చర్‌ను ప్రోత్స హించినట్లు ఆరోపణలున్నాయి. అతడి వీడియోల్లో ఆయుధాలు పట్టుకున్న సీన్స్ వైరల్ అయ్యాయి.

# 80 యేళ్లు దాటితే ఇంటి నుంచే ఓటు

## కర్ణాటకలో తొలిసారిగా అమలు



**బెంగళూరు, మార్చి 12:** ఇంటి నుంచే ఓటు విధానాన్ని ఈ యేడాది జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి అమలు చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. ఆయన బెంగళూరులో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్‌కు అయిదు రోజులు ముందుగా వెలువరించే నోటిఫికేషన్‌ను అనుసరించే అర్హత ఉన్నవారు ఫార్మ్ 12డి ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గోప్యతను పాటిస్తూ వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తామని ఆయన తెలిపారు. 80 ఏళ్లు పైబడినపనపటికీ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయ డానికి ప్రయత్నించాలని, సాధ్యంకాని పక్షంలోనే ఈ అవకాశాన్ని ఉపయో గించుకోవాలని రాజీవ్ కుమార్ సూచించారు. ఈ ప్రక్రియను మొత్తం వీడియో తీస్తామని, విఎఫ్‌హెచ్ సౌకర్యం కల్పించిన చోట అన్ని రాజకీయ పార్టీలకు సమాచారమిస్తామని తెలిపారు. గతంలో విఎఫ్‌హెచ్ విధానాన్ని పలు ఉప ఎన్నికలతో పాటు గుజరాత్ ఎన్నికల్లోనూ ఎలక్షన్ కమిషన్ అమలు చేసింది. తొలిసారి ఓటు వేసే ఓటర్లతో పాటు వృద్ధులు, యువత, దివ్యాంగులు తమ ఓటును సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు రాజీవ్‌కుమార్ సూచించారు. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ముగి యనున్న మే 24లోపే ఎన్నికలను నిర్వహిస్తామని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన వెల్లడించారు. కర్ణాటకలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షిం చేందుకు రాజీవ్ కుమార్‌తో పాటు ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్‌గోయల్‌లు మూడు రోజులపాటు పర్యటించారు.

# మంచులో చిక్కుకున్న 900మంది పర్యాటకులు



**గ్యాంగ్‌టక్, మార్చి 12:** సిక్కింలో దాదాపు 900మంది పర్యాటకులు మంచులో చిక్కుకున్నారు. నాథులా, సోంగోలేక్ నుంచి సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్‌వైపు శనివారం సాయంత్రం బయలుదేరిన 89 వాహనాలు దట్టమైన మంచులో చిక్కుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్మీ సాయంతో వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్ని స్తున్నామని తెలిపారు. అడ్డంకులను తొలగించడంతో ఇప్పటికే 15 వాహనాలు గ్యాంగ్‌టక్‌వైపు బయలుదేరాయని తెలిపారు. మిగతా వాహనాలు గ్యాంగ్‌టక్‌కు 42 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని తెలిపారు. కొందరు పర్యాటకులను సమీపంలోని శిబిరాలకు తీసుకెళ్తామని వెల్లడించారు. తూర్పు సిక్కిం ప్రాం తంలో భారీగా మంచు కురుస్తుండటంతో నాథులా, సోంగోలేక్ ప్రాంతాల సం దర్శనకు పాసులు జారీ చేయడాన్ని అధికారులు నిలిపివేశారు.

# విమానంలో సిగరెట్ తాగిన ప్రయాణికుడు

## కాళ్లూ, చేతులూ కట్టేసి కూర్చోబెట్టిన సిబ్బంది



**ముంబయి, మార్చి 12:** లండన్ నుంచి ముంబయి వస్తున్న ఎయిరిండియా విమానంలో ప్రయాణికుడు సిగరెట్ తాగడం కలకలం రేపింది. అది గమనించి ప్రశ్నించిన సిబ్బందితో అతడు గొడవకు దిగాడు. దాంతో, అతడి కాళ్లూ, చేతు లూ బంధించి సీటులో కూర్చోబెట్టారు. ఆ తర్వాత అతడిపై సిబ్బంది పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. రమాకాంత్(37) అనే వ్యక్తి ఇటీవల లండన్ నుంచి ముంబయికి ఎయిరిండియా విమానంలో ప్రయాణించాడు. అతడు విమానంలోని బాత్రూంలో స్మోకింగ్ చేస్తుండగా అలారమ్ మ్రోగింది. దాంతో, అప్రమత్తమైన సిబ్బంది బాత్రూందగ్గరికి వచ్చారు. వెంటనే అతని చేతిలో ఉన్న సిగరెట్ తీసేశారు. దాంతో, అరవడం మొదలుపెట్టిన అతడిని సీటు వద్దకు తీసుకెళ్లి కూర్చోబెట్టిసర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అతడు సిబ్బందిని లెక్కచేయ కుండా విమానం డోర్ తెరిచేందుకు యత్నించాడు. అతడి చేష్టలతో భయభ్రాం తులకు గురైన ప్రయాణీకులు జోక్యం చేసుకున్నావినలేదు. దాంతో, అతని కాళ్లూ, చేతులూ కట్టేసి కుర్చీలోనే కూర్చునేలాచేశామని సిబ్బంది తెలిపారు. అతడు కుర్చీలోనూ తలను గట్టిగాతిప్పుతూ ఆగ్రహం వ్యక్తంచేశాడని సిబ్బంది పేర్కొ న్నారు. విమానంముంబయి చేరుకున్న తర్వాత సిబ్బంది ఫిర్యాదుతో ఎయిర్ పోర్టు సెక్యూరిటీ అతడినిఅదుపులోకి తీసుకుంది. ఆ తర్వాత అతనిపై పోలీ సులు కేసు నమోదుచేశారు. ఈనెల 10న ఈఘటన జరిగింది. ప్రస్తుతం, పోలీసులు అతని మానసికపరిస్థితి ఏమిటన్నది నిర్ధారించేందుకు ఆస్పత్రికి పం పించారు. అమెరికా పౌరసత్వంకలిగిన అతడు భారతసంతతి వ్యక్తిగా గుర్తించారు.

# యుపి పట్టణాల్లో ఆస్తిపన్ను తగ్గింపు


## నీటిపన్ను పూర్తిగా రద్దు: ఆప్ హామీల కుమ్మరింత



**లక్నో, మార్చి 12:** ఉత్తరప్రదేశ్‌లో జరిగే పట్టణప్రాంత స్థానిక సంస్థల ఎన్నిక లకుగాను ఆమ్ ఆద్మీపార్టీ తన హామీలను కుమ్మరించింది. ఇంటిపన్నును తగ్గిం చడం, నీటిపనన్ను రద్దుచేయడం వంటి హామీలు వెల్లడించింది. ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ పార్టీ ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. పార్టీ నినాదం కింద ఇంటిపన్ను సగం, నీటిపన్ను మాఫీ నినాదాన్ని వెలుగులోకి తెచ్చారు. చమొత్తం 633 పట్టణప్రాంత స్థానాలకుగాను పార్టీ ప్రతి నియోజకవర్గంనుంచి పోటీచేస్తుందని వెల్లడించారు. ఇటీవలే ఇన్‌ఛార్జిగా సంజయ్‌సింగ్ ఉత్తరప్రదేశ్ పర్యటనకు వచ్చారు. ఆయన తన పర్యటనలో మాట్లాడుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ డిపార్టుమెంట్‌గా మారిందని, కేంద్ర దర్యాప్తుసం స్థలను ప్రతిపక్షాలను టార్గెట్‌చేసేందుకు మోడీ ప్రభుత్వం భారీ ఎత్తున దుర్విని యోగంచేస్తోందని అన్నారు. ఒబిసిలకు రిజర్వేషన్లపై ఉత్తరప్రదేశ కేబినెట్ నిపు ణుల కమిటీ అందించిన నివేదికను ఆమోదించిందని, దీనివల్ల ఇపు డు పట్ట ణప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒబిసిలకు స్థానాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. ఉత్తరప్రదేశ్‌నగరాలను స్వచ్ఛనగరాలుగా మార్చేందుకు తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని రాష్ట్రప్రజలను ఆప్ అభ్యర్థిస్తుందని, త్వరలోనే ప్రజల్లోకి వెళుతున్నట్లు ఆయన ప్రకటించారు.

# ఎంపీ అభ్యర్థి కోసం పార్టీల వెతుకులాట!



విజయనగరం కార్పొరేషన్, మార్చి 12 ప్రభాతవార్త : విజయనగరం పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి ప్రధాన పార్టీలు లోక్‌సభ అభ్యర్థుల కొరతను ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం విజయనగరం ఎంపిగా వైఎస్సార్‌పార్టీకి చెందిన బెల్లాన చంద్రశేఖర్ తిరిగి ఎం.పిగా పోటీ చేసేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సారి ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఎం.పిగా పోటీ చేసి ఓటమి చెందిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజును ఈ సారి విజయనగరం ఎమ్మెల్యేగా రంగంలోకి దించేందుకు ఆ పార్టీఅధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఎం.పిగా పోటీ చేసేందుకు అశోక్‌గజపతిరాజు ఆసక్తి చూపుతున్నప్పటికీ, సమర్థవంతులైన ఎమ్మెల్యే అభ్యర్థులు లేకపోవడంతో అశోక్‌గజపతిరాజును ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేలా నచ్చజెప్పినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని ఢీ కొనాలంటే అశోక్‌గజపతిరాజే సమర్థుడని ఆ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో బిజెపి, కాంగ్రెస్‌లకు ఏ మాత్రం పట్టులేదు. జాతీయ పార్టీలుగా కొనసాగుతున్న ఈ రెండు పార్టీలు కనీసం ఉనికిని కూడా ప్రదర్శించలేకపోతున్నాయి. దీంతో ప్రధానంగా ప్రాంతీయ పార్టీలపైనే పోటీ ఉంటుంది. ఎం.పి అభ్యర్థులు కన్నా ఎమ్మెల్యేలే అతిముఖ్యంగా భావిస్తున్న టీడీపీ, వైసీపీ సమర్థవంతమైన అభ్యర్థుల ఎంపికలో వేట ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈసారి శాసనసభ ఎన్నికలు రెండు పార్టీలకు కీలకం కావడంతో తమ శక్తియుక్తులను ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారిస్తున్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వానికి మద్దతుదారులుగా ఉన్నాయి. ఇక్కడి నుంచి ఎం.పిగా గెలుపొందినప్పటికీ ఎం.పిలే కాకుండా ఆయా పార్టీలు కూడా స్వయం నిర్ణయం తీసుకునే పరిస్థితులు లేవు. దీంతో ఎం.పిగా గెలుపొందినా ఒరిగిందేమీలేదనే యోచనలో ఎం.పి అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తోంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త 25 Glorious years
సోమవారం, 13 మార్చి 2023

## జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సూరిబాబు





విజయనగరం, మార్చి 12 ప్రభాతవార్త : జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా కొత్తవలసకు చెందిన సీనియర్ క్రీడాకారుడు గవర సూరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని సిటీ క్లబ్‌లో ఆదివారం జరిగిన అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలో సూరిబాబును నూతన అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ చైర్మన్‌గా టి.వి.భగవాన్‌దాస్‌ను, చీఫ్ పాట్రన్‌గా కనకల కృష్ణను, చీఫ్ అడ్వయిజర్‌గా కె.వి.బాలకృష్ణను ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఎన్.వెంకటనాయుడు, ఎస్.శివున్నా యుడు, ఎస్.నాగన్న, ఎం.ఎ.సలీమ్, ఎం.ఎ.శ్రీనివాస్, సిహెచ్.సాంబమూర్తిరాజు, ఎం.రామకృష్ణ, ఎల్‌జిఎన్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా కెవిఎన్ రాజు (చిన్నారి), సంయుక్త కార్యదర్శిగా కె.కృష్ణంరాజు, కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.వైకుంఠరావు, కోశాధికారిగా కొంచాడ సన్యాసినాయుడు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వి.ఉమామహేశ్వరరావు, డిబిఎస్‌జిఎస్ వర్మ, బి.ప్రసాదరావు, వి.శ్రీగౌరి, ఎ.దేవమణి, కె.రమణ, ఎం.గోపాలరావు, పి.శ్రీనివాస రావు, పి.భవాని నియమితులయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా విశాఖపట్నం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రసాదరాజుతో పాటు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శ్రీనివాస రావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి వివి రమణ హాజరయ్యారు.

**టివి భగవాన్‌దాస్‌కు ఘన సత్కారం :**

జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నిర్వహణతో పాటు వాలీబాల్ క్రీడ పురోగమనంలో గత నాలుగు దశాబ్దాల కాలంగా నిర్విరామంగా కృషి చేస్తున్న మాజీ కార్యదర్శి, నూతన గౌరవ చైర్మన్ టి.వి.భగవాన్‌దాస్‌ను క్రీడాకారులు, అభిమానులు ఘనంగా సత్కరించారు. దుశ్శాలువలు, పూలమాలలతో ముంచెత్తారు. అలాగే ఈయనతో పాటు నూతన అద్యక్షుడు సూరిబాబుకు, కార్యదర్శి చిన్నారికి, కోశాధికారి కొంచాడ సన్యాసినాయుడుకు, సంయుక్త కార్యదర్శి కృష్ణంరాజుకు, ఇటీవల బొబ్బిలిలో అంతర జిల్లా వాలీబాల్ పోటీల నిర్వహణ, విజయవంతం చేయడంలో పతాక స్థాయిలో సహాయ సహకారాలు అందించిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు వెంకటనాయుడుక ఘనంగా సత్కరించారు. ఈ సమావేశానికి హైదరాబాద్‌లో ఉన్న జిల్లా సీనియర్ క్రీడాకారులు ఎం.ఎ.సలీమ్,ఎస్‌విఎల్ జగన్నాధరావు హాజరు కావడం ఆనందకరమంటూ సభ్యులంతా వారిని ప్రశంసించారు.


## ఎస్.కోటలో ట్రాఫిక్ సమస్యలు





శృంగవరపుకోట, మార్చి 12 ప్రభాతవార్త : ఎస్.కోట పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు అధికమవుతు న్నాయి. పట్టణంలో దేవిబొమ్మ జంక్షన్ నుంచి ఒన్ వే జంక్షన్ వరకు ఈ ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఎదురవుతున్నాయి. దేవిబొమ్మ జంక్షన్ నుంచి బాలికల హైస్కూల్ వరకు ఒకరకంగా రోడ్డు పైనే అక్రమంగా కూరగాయలు షాపులు, టీ దుకాణాలు తదితర షాపులు ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అదేవిధంగా దేవిబొమ్మ జంక్షన్ నుంచి ఒన్ వే జంక్షన్ వరకు రోడ్డుకి ఇరువైపుల పెద్ద ఎత్తున పలు వ్యాపారషాపులు ఉన్నాయి. దీంతో నిత్యం షాపులు వద్ద ఆటోలు, మినివ్యాన్‌లు, మొటారుసైకిల్ తదితర వాహనాలు నిలిపివేయడంతో పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు స్తంభించుకుపోతున్నాయి. ఇక గంటల తరబడి ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొక తప్పడం లేదు. ఇటు అక్రమంగా రోడ్లపై ఏర్పాటు చేసిన కూరగాయలు, టీ దుకాణాలు వలన అలాగే అటు వ్యాపార షాపులు వద్ద రోడ్డు కిరువైపుల నిలిపివేస్తున్న పలు వాహనాలు వల్ల ఇలా విపరీతమైన ట్రాఫిక్ సమస్యలతో వాహన దారులు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా ఎస్.కోటలో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. అందువల్ల సంబంధింత పోలీసు అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం : కలెక్టర్ సూర్యకుమారి



జామి/వేపాడ/ఎల్.కోట, మార్చి12 (ప్రభాత వార్త) : జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయని, సర్వం సిద్దంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. ఆమె ఆదివారం సాయంత్రం జామి, ఎల్.కోట, వేపాడ మండలాల్లో పర్యటించారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. క్యూలైన్లు, పోడియం, ఇతర ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓటింగ్ వేగంగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రక్కప్రక్క పోలింగ్ బూత్‌లు ఉన్నచోట, ఓటర్లుకు ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు వేర్వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లకు ప్రక్కనే త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఓటర్లకు తగిన అవగాహన కల్పించేందుకు క్యూలైన్ల వద్ద నమూనా బ్యాలెట్ పేపర్లను ప్రదర్శించాలని చెప్పారు. ఎండ తగలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, టెంట్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్లు మినహా ఇతరులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దని ఆదేశించారు. కెమేరాలకు పోలింగ్ కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారని, ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారని చెప్పారు. ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 4 గంటలు వరకు పోలింగ్ జరుగుతుందని, అయినప్పటికీ ఆఖరి నిమిషం వరకు వేచిచూడకుండా, ఉదయమే వచ్చి ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూము నుంచి, వెబ్ కాస్టింగ్ ద్వారా, పోలింగ్‌ను పర్యవేక్షించడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు జిల్లాలోని 72 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు తగిన అన్ని రకాల చర్యలనూ తీసుకున్నామని, ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### – జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొత్స



గజపతినగరం, మార్చి 12 ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పార్టీ జెండాను తొలుత ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక సామాజిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలకు సాధ్యం కాని సంక్షేమ పాలన రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో, పాదయాత్రలో ఇచ్చిన ఏ ఒక్క హామీని వదలకుండా తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్మోహన్‌డ్డికే దక్కుతుందన్నారు. ప్రధా నంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. నాడు-నేడు కింద 60 వేల కోట్లతో విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. అలాగే ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ మంజూరు చేయడం జగన్మోహన్‌రెడ్డికి సాధ్యమైందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు భరోసా కేంద్రాలు వరంలా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తౌడు, ఎంపీపీ చల్ల చల్లంనాయుడు, సీనియర్ వైకాపా నాయకులు ప్రభూజీరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, సచివాలయ కన్వీనర్ కనకాల సుబ్రహ్మణ్యం, నాయకులు మండల సురేష్ ,బెల్లాన త్రినాధ రావు, కరణం ఆదినారాయణ, కర్రీ రామనాయుడు, రేగ సురేష్, మండల లక్ష్మ నాయుడు పాల్గొన్నారు.

## వేడుకగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం : డిప్యూటీ సీఎం



సాలూరు, మార్చి 12 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, గిరిజనశాఖ మంత్రి పీడిక రాజన్నదొర ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆయన నివాసం వద్ద వైఎస్ ఆర్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ నాయకులు కార్యకర్తలు వేడుకగా ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలను ఏవిధంగా రాష్ట్ర ప్రజలకు అందించారో అదే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా రాబోవు రోజుల్లో సీఎం జగన్ పాలనలో మరింత అభివృద్ధిని రాష్ట్రంలో చూస్తామని భరోసా కల్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం చేతుల మీదుగా కేక్‌కట్ చేసి పార్టీ నాయకులకు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు. వైకాపా పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, జారజాపు ఈశ్వరరావు, సూరిబాబు, రాపాక మాధవరావు, గిరి రఘు, గొర్లె జగన్, పిరిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 145 మద్యం బాటిల్స్ స్వాధీనం



విజయనగరం క్రైం, మార్చి 12 ప్రభాతవార్త : పట్టణంలో ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన మద్యం బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం రెండవ పట్టణ సి.ఐ సి.హెచ్. లక్ష్మణరావుకు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు లంకాపట్నంలో దాడిచేసి, మద్యం అక్రమంగా కలిగిన ఒకరిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 145 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్ తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీరామనవమి ముహూర్తపురాట



సాలూరు, మార్చి 12 ప్రభాతవార్త : శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా పట్టణ వెలంపేట రామమందిరం వద్ద ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా వీధి పెద్దలు ఆధ్వర్యంలో గుల్లిపిల్లి రవి దంపతులు చేతుల మీదుగా ముహూర్తపు రాట వేయడం జరిగింది. ఈ నెల 22వ తేదీన అత్యంత వైభవంగా శ్రీరామనవమి వేడుకలను ఇక్కడ నిర్వహిస్తారు. అందులో భాగంగా వెలంపేటలో ఉన్న శ్రీరామమందిరం వద్ద వేద పండితుల మంత్రోచ్చరణలతో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా శ్రీరామనవమి రోజు శ్రీ సీతారాముల కల్యాణాన్ని లోక కల్యాణం కోసం కన్నుల పండవుగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు రామమందిరం వద్ద చేస్తున్నారు. శ్రీరామనవమి ఉత్సవాలు నేటికీ 36 సంవత్సరాలు నిర్వహిస్తున్న నవోదయ వెలంపేట సేవా సమితి పెద్దలు యూత్ పాల్గొన్నారు.

## పోలింగ్‌కు సర్వం సిద్ధం ఆర్‌డిఓ



బొబ్బిలి, మార్చి 12 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసామని ఆర్‌డిఓ శేషశైలజ తెలిపారు. సోమవారం జరగనున్న పోలింగ్‌కు అధికార్లు సర్వం సిద్ధం చేశారు. తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన సామగ్రి పంపిణీ కార్యక్రమం ఆర్‌డిఓ శేషశైలజ ఆద్వర్యంలో జరిగింది. బొబ్బిలి, గజపతినగరం నియోజక వర్గాలకు చెందిన మండలలాలలో 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఒకోక్క కేంద్రానికి ఒక పిఓ, ఎపిఓ ఇద్దరు ఒపిఓలు నియమించారు. వారంతా ఆదివారం మధ్యాహన్నికి సామగ్రితో చేరుకున్నారు. రేపు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలవరకు పోలింగ్ జరగనుంది. బొబ్బిలి సిఐ నాగేశ్వరరావు పర్యవేక్షణలో భారీ మందోబస్తు ఏర్పాటు చేశారు. 5436 మంది ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. రెండు రోజులు ముందే ఓటర్లకు స్పిప్పులు పంపిణీ కార్యక్రమం పూర్తి చేశారు. రాజా కళాశాలలో 6 పోలింగ్ కేంద్రాల వద్దకు పోలింగ్ సిబ్బంది చేరుకుని పోలింగ్ ఏర్పాటు పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధికార్లు ఉమాశంకర్,శ్యామ్ కుమార్, దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు.

## ఎస్.కోటలో అగ్ని ప్రమాదం



శృంగవరపుకోట, మార్చి12 (ప్రభాత వార్త) : ఎస్.కోటలోని పట్టణంలో ఆదివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పట్టణంలో షిర్డీసాయి ఆలయం సమీపంలో కొంతమంది అక్కడ పేరుకపోయిన వ్యర్థ పదార్థాలుకు మంట పెట్టడంతో ఒక్క సారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈమేరకు పక్కనే వున్న ఏసీ కూలర్లు, మెకానిక్ షెడ్‌లకు మంటలు వ్యాపించి షాపులు అగ్నికి ఆహుతయ్యాయి. అదేవిధంగా పక్కనే వున్న టైర్ల షాపులకు మంటలు వ్యాపించడంతో స్థానికలు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఏసీ కూలర్, మెకానిక్ షాపులు పూర్తిగా ధ్వంసం అవడంతో సుమారు 80 వేల రూపాయలు వరకు ఆస్థి నష్టం వాటిల్లినట్లు సమాచారం.

## మామిడితోటలు దగ్ధం

బొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త : మండలంలోని ఎం.కొత్తవలస గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో పలువురు రైతులకు చెందిన మామిడి తోటలు దగ్ధమయ్యాయి. స్థానికులు అప్రమత్తం కావడంతో మంటలు వ్యాపించకుండా అదుపులోకి తీసుకొచ్చారు. కాగా గ్రామానికి చెందిన రైతులు పిన్నింటి కృష్ణ, పిన్నింటి లక్ష్మి, పిన్నింటి పైడిరాజు, కర్రోతు శ్రీనివాసరావు, కర్రోతు శంకరరావులకు చెందిన మామిడి తోటలు అగ్నికి దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

## ఎంఎల్‌సి ఎన్నిక పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



నెల్లిమర్ల, మార్చి 12 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు నెల్లిమర్లలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంగటా ఏర్పాటయింది. ఈ కేంద్రంలో బూత్ నం.109, బూత్ నం.110 లను అధికారులు ఏర్పాటు చేశారు. నెల్లిమర్ల నగర పంచాయతీతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 2180 మంది ఓటర్లు సోమవారం ఈ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే నెల్లిమర్ల ఎస్‌ఐ పి.నారాయణరావు ఆధ్వర్యంలో గట్టి పోలిస్ బందోబస్తు ఏర్పాటయింది. ప్రశాంత పోలింగ్ నిర్వహణలో భాగంగా కేంద్రానికి సుమారు వంద మీటర్ల వరకు 144 సెక్షన్‌ను అమలుచేయనున్నారు.గుంపులు గుంపులుగా తిరగడం నిషేదమని పోలీసులు తెలిపారు.ఈ ఎన్నికల్లో సుమారు 37 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

## పెద్దగెడ్డలో పడి యువకుడు మృతి



పాచిపెంట, మార్చి 12 (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన పాచిపెంట కూత వేటు దూరంలో ఉన్న పెద్ద గెడ్డ రిజర్వాయర్‌లో పడి యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం... ఆదివారం సాలూరు పట్టణానికి చెందిన పెంట రాము (30) మద్యం మత్తుకి బానిస కావడంతో పుట్టింటిలో ఉన్న భార్యను రమ్మని ఆయన కోరగా, ఆమె మద్యం మానివేస్తే గాని ఇంటికి రానని నిరాకరించడంతో రాము మనస్థాపానికి గురై పాచిపెంట పెద్దగెడ్డ రిజర్వాయర్‌లో పడిపోయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్టు ఏఎస్‌ఐ ముసలయ్య తెలిపారు. ఆమేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు.

## మంచి నీటి పైపులైన్‌కు మరమ్మతు




విజయనగరం కార్పొరేషన్, మార్చి 12 ప్రభాతవార్త : ముషిడిపల్లి వాటర్‌వర్క్స్ పరిధిలోని అయ్యన్నపేట సమీపంలో దెబ్బతిన్న ప్రధానపైపు లైన్‌కు నగరపాలక సంస్థ ఇంజనీరింగి అధికారులు ఆదివారం మరమ్మతు చేపట్టారు. 'విజయ నగరంలో దాహం కేకలు' అనే శీర్షికతో వార్తలో వచ్చిన వార్తపై నగరపాలకసంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు స్పందించారు. ఈ మేరకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. విజయనగరంలో దాహం కేకలు వార్తపై నగరపాలకసంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆరా తీసినట్లు తెలిసింది. ఈ విషయమై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావుతో కమీషనర్ మాట్లాడారు. గత కొంతకాలంగా ముషిడిపల్లి వాటర్‌వర్క్స్ పరిధిలో ప్రధాన పైపులైన్ల లీకుల వల్ల మంచినీరు వృధాగా పోవడమే కాకుండా బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా జరుగుతోంది. దీంతో మంచినీటి కోసం సుమారు రెండు లక్షల మంది నగర ప్రజలు నరకయాతనలు పడుతున్నారు. ఎప్పటికప్పుడు పైపులైన్ల లీకులవల్ల ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా జరగని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనే విషయంలో నగరపాలక సంస్థ అధికారులు పెద్దగా దృష్టిసారించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని మంచినీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం, అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం



## – కేంద్రాల వద్ద 144 సెక్షన్

**గజపతినగరం, మార్చి 12 ప్రభాతవార్త :**

మండలంలో ఉత్తరాంధ్ర పట్టభద్ర ఓటర్ల పోలింగ్ నకు సంబంధించి సంబం ధిత అధికారులు సర్వం సిద్ధం చేశారు . మండలంలో మొత్తం పట్టభద్ర ఓటర్లు 1641 మంది ఉండగా, ఇందుకుగాను స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠ శాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం నెంబర్ 99 లో 805 మంది ఓటర్లు, పోలింగ్ కేంద్రం100 లో 836 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను తహసీల్దార్ మరడాన అరుణ కుమారి, ఉప తాసిల్దార్ సత్యనారాయణ ఆదివారం పర్యవేక్షించారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. ఎన్నికల సామాగ్రి అంతా పోలింగ్ కేంద్రాలకు చేరుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు, ఎస్ఐ సి.హెచ్.గంగరాజు ఈ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం పరిధిలో ఎటువంటి వాహనాలు లోపలికి అనుమతించబడవని అన్నారు. అలాగే పోలింగ్ సజావుగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఘనంగా వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



**బొబ్బిలి, మార్చి 12 ప్రభాతవార్త :**

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపి పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీకి చెందిన పెద్దలంతా సంబరాలు చేసు కున్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి సుధీర్ఘ పాదయాత్ర చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 95శాతం పూర్తి చేసి చరిత్ర సృష్టించారని అన్నారు. ఎన్నోఆటుపోట్లు కు ఎదురీదుకొని 2011మార్చి 12తేదీన పెట్టిన పార్టీ18 అసెంబ్లీస్థానాలకు 15స్థానాలు చోట్ల, రెండులోక్ సభస్థానాలనువైసీపి కైవసం చేసుకొంది అన్నారు.తండ్రి అడుగుజాడలలో నడుస్తూ పార్టీ పార్టీని మహా శక్తివంతమై నా పార్టీగా తీర్చిదిద్దారన్నారు. రానున్న రోజుల్లో పార్టీ అసమాన రీతిలో తయారుచేసి ప్రజలకు అన్నివిధాలుగా ఆదుకొంటారని మన్ననలు పొందుతామని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, ఇంటి గోపాలరావు, చెలికాని మురళీకృష్ణారావు, శంబంగి వేణుగోపాల నాయుడు, రేజేటి ఈశ్వరరావు తదితర పెద్దలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు భారీ బందోబస్తు: సిఐ



**రాజాం, మార్చి 12 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు రిజర్వుడ్ పోలీస్ బలగాలు, సివిల్ పోలీసులు, ఎస్సై స్థాయి అధికారులు, మొబైల్ స్క్వాడ్ బృందాలు, మొత్తం 50 మంది పోలీసులతో, ఎటువంటి గొడవలు, అసంఘటన పరిస్థితులు తలెత్తకుండా, ప్రతిష్ట బందోబస్తును ఏర్పాట్లు చేశామని, 144 సెక్షన్ విధించామని రాజాం టౌన్ సిఐ కె.రవికుమార్ తెలిపారు.

# మాకుమార్తె వివాహానికి రండి..

## – రఘురాజు దంపతులుకు జెడ్పీ చైర్మన్ పిలుపు



**శృంగవరపుకోట, మార్చి 12 ప్రభాతవార్త :**

మాకుమార్తె వివాహానికి తప్పకుండా రావాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు(చిన్న శ్రీను) ఆదివారం శుభలేఖల పంపిణీ చేశారు. ఈమేరకు మండలంలోని బొడ్డవర గ్రామంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నివాసంలో రఘురాజు దంపతులుకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు శుభలేఖను అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎన్నికల జోనల్ అధికారి



**పాచిపెంట, మార్చి 12 (ప్రభాతవార్త) :**

మండల కేంద్రమైన పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరగబోయే పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ స్టేషన్ ఆదివారం ఎన్నికల జోనల్ అధికారి సత్యంనాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందితో ఆయన మాట్లాడారు. పోలింగ్ స్టేషను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ సిబ్బందికి కోరారు.

## అవనాపు భావన, విక్రమ్ ఆధ్వర్యంలో

# వైభవంగా వైకాపా ఆవిర్భావ వేడుకలు



**విజయనగరం, మార్చి12 (ప్రభాత వార్త) :**

వైసీపి 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ యువజన విభాగం (శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా) జోనల్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అవనాపు విక్రమ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలన్న లక్ష్యంతో ఏర్పడిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని, నేడు తన ఆకాంక్షలకు అనుగుణంగా తమ నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్ కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని, ముఖ్యంగా యువశక్తి అందుకు కట్టుబడి ఉందని విక్రమ్ స్పష్టం చేసారు. సీఎం జగన్ నేతృత్వంలో తమ పార్టీ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకుంటుందని ఉమ్మడి విజయనగరం జిల్లా డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే తలమానికంగా ఉన్నాయని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.కృష్ణంరాజు, వి.గురుమూర్తి, సంపత్ రాజు, భీంసింగ్, ముని లక్ష్మణరావు, ఏర్నింటి నర్సింగరావు, రాంబాబు, కాదర్, వంకర శ్యామ్, గౌతం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు పోలైనట్లు చూడాలి

## – మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



**విజయనగరంటౌన్, మార్చి12 (ప్రభాత వార్త) :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం జరిగే పోలింగ్‌లో ప్రతి తొలి ప్రాధాన్య ఓటు తెలుగుదేశం పార్టీ బలపరిచిన డాక్టర్ వేపాడ చిరంజీవిరాకు వేసేలా చూడాలని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత పార్టీ శ్రేణులను, కార్యకర్తలను కోరారు. ఆదివారం ఆమె విజయనగరంలోని తన కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అందరూ ఉదయమే కార్యాలయానికి చేరుకుని, అక్కడి నుంచి పోలింగ్ సరళి పరిశీలించేందుకు బయల్దేరుతారన్నారు. తెలిసిన ఓటర్లందరూ ఓటు వినియోగించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సైలాడ త్రినాధరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పద్మశాలి కన్వీనర్ మాడిమి దేవేంద్రనాథ్ (భాను), మాజీ కౌన్సిలర్ సుంకర విజయలక్ష్మి, కిలన మహేష్ కెల్ల సూరిబాబు, పనస భీమా రావు, అంబళ్ళ సూర్యప్రకాష్, పేర రామయ్య పంతులు, గోగుల రమేష్, ప్రణయ్ బలరాం, రమేష్, చిప్పాడ స్వామి, బమ్మిడిలక్ష్మణ, సుంకర శ్రీను, గుప్తా, రాజు (ఆర్.ఎం.పి), చందక సురప్పడు, చందక నారాయణరావు, చందక రాజు, రవి, మీసాల సూరిబాబు, నారాయణరావు, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## దర్మాన కృష్ణదాస్, దర్మాన ప్రసాదరావులను

# మర్యాదపూర్వకంగా కలిసిన అవనాపు విక్రమ్





**విజయనగరం టౌన్, మార్చి12 (ప్రభాత వార్త) :**

శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు వై.ఎస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్‌గా పార్టీ అధిష్టానం అవనాపు విక్రమ్‌ని నియమించిన నేపథ్యంలో ఆయన మాజీ మంత్రి, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అవనాపు విక్రమ్‌కి యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వైసిపి బి.సి.సెల్ జోనల్ ఇన్‌ఛార్జ్ డా.కృష్ణచైతన్యతో అవనాపు విక్రమ్ సమావేశమై, పరస్పర అభినందలు తెలియజేశారు.

**రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును కలిసిన అవనాపు విక్రమ్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును అవనాపు విక్రమ్ శ్రీకాకుళంలో మర్యాద పూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సత్కరించారు. పార్టీ అవిర్భావం నుంచి అవనాపు కటుంబం అందించిన సేవలను ఈ సందర్భంగా ధర్మాన కొనియాడారు. అవనాపు విక్రమ్‌కి యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించడంపై హర్షం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయకేతనాన్ని ఎగురవేయ్యాలంటే యువత కీలక పాత్ర వహించాల్సిన అవసరం ఉందని ధర్మాన అన్నారు. మూడు జిల్లాలలో యువ శక్తిని చైతన్య పర్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని అవనాపు విక్రమ్‌కి మంత్రి ధర్మాన ప్రసాదరావు సూచిం చారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామరావు పాల్గొన్నారు.

## శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# బీపీ, షుగర్ పరీక్షల శిబిరం ఏర్పాటు



**విజయనగరం, మార్చి 12 (ప్రభాత వార్త) :**

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న వాకర్స్ నడక మైదానంలో ఆదివారం ఉదయం సభ్యులు నడుపూరు వెంకట రమణ పుట్టినరోజు సందర్భంగా పి.జి.స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో బి.పి, షుగర్ పరీక్షా శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు(సి.హెచ్.రమణ) నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రజలంతా ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపాలని, ప్రతీ ఒక్కరూ ఎప్పటికప్పుడు బీపీ, షుగర్ తనిఖీలు చేసుకొని, అవసరమైనవారు మందులు వాడుకొని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. మన ఆరోగ్యం బాగుంటే సమాజం బాగుంటుందన్నారు. సుమారు 60 మంది వాకర్స్ క్లబ్ సభ్యులు బిపి, షుగర్ తనిఖీలు చేసుకున్న ఈ వైద్య శిబిరానికి పి.జి.స్టార్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎ.కామేశ్వర రావు, లాబ్ టెక్నీషియన్ కాంత, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ అభిషేక్ సేవలందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోట్ల సత్యనారాయణ, కోశాధికారి జి.గోవిందరావు, ఉపాధ్యక్షుడు వై.నలమారాజు, వాకర్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్-102, మాజీ గవర్నర్లు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు, యడ్ల గణేష్, డిప్యూటీ గవర్నర్ పతివాడ నారాయణరావు, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతి రావు, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు ప్రజలకు చేరువ చేయాలి

## – పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం, మార్చి12 (ప్రభాత వార్త) :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజలకు చేరువయ్యే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నివాసంలో జరిగిన ఆవిర్భావ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జోహార్ వైయస్ఆర్, జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పార్టీ నాయకులు, కార్యకర్తల నినాదాలు మధ్య ఆ ప్రాంతమంతా మారు మోగింది. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 12 వసంతాలు పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి, అధికారాన్ని కైవసం చేసుకుని ప్రజాభీష్టంగా పాలన సాగుతోందన్నారు. కేవలం ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యేతో ఆవిర్భవించిన పార్టీ అనతి కాలం లోనే ప్రజాభిమానాన్ని చూర గొని, 22 మంది పార్లమెంట్ సభ్యులు, 151 ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకొని రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా సచివాలయ వ్యవస్థను తెచ్చి, నవరత్నాలను అమలు చేస్తూ, సంక్షేమ అభివృద్ధి పాలనను ప్రజలకు అందిస్తోందని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడాది కాలంలో చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను క్యాలెండర్ రూపంలో ప్రకటిస్తూ అమలు చేస్తున్న ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, తద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉండడం వల్లనే పదవులు పొందామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పార్టీ శ్రేణులకు చెప్పారు. ప్రజలకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అండగా నిలుస్తాయని మరోసారి భరోసా ఇచ్చారు. మాట తప్పని, మడమ తిప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని అన్నారు. నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు అధ్యక్షతన జరిగిన ఆవిర్భావ వేడుకలలో మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతి దేవి, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జిలు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఆయా విభాగాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలకు సర్వం సిద్ధం



**పార్వతీపురం, మార్చి 12 (ప్రభాత వార్త) :**

జిల్లాలో పట్టభద్రులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్వ శ్రీకాకుళం జిల్లా పాలకొండ శాసన సభ నియోజక వర్గంలో జరుగుతుందని ఆయన వివరించారు. పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 8 మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని చెప్పారు. 18,520 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 2017 నాటి పట్టభద్రుల ఓటర్లు కంటే రెండు వందల శాతం ఎక్కువగా ఓటర్లను నమోదు చేశామని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఎన్నికలకు ఐదు సెక్టార్లుగా విభజించి, సెక్టార్ అధికారులను నియమించి మేజిస్ట్రీరియల్ అధికారాలను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగు తుందని ఆయన వివరించారు. ఓటర్లకు సమాచారం నిమిత్తం ఓటరు రశీదులను పంపిణీ చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం పరిధిలో వాహనాలను అనుమతించడం జరగదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అన్ని పార్టీలు, అందరు అభ్యర్థులు విధిగా పాటించాలని ఆయన సూచించారు. ఎన్నికల ఎజెంట్లకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గుర్తింపు కార్డులు జారీ చేశారని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను సూక్ష్మ పరిశీలకులుగా నియమించామని, పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా లైవ్ టేలికాస్ట్ ఏర్పాటు చేశామని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు అనుసంధానం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. నాలుగు వందల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో బృందాలు పనిచేస్తాయని అన్నారు. మొబైల్ పార్టీలు ఏర్పాటుతో సహా నాలుగు స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు డి.ఎస్.పి ఆధ్వర్యంలో ఉంటాయని, పోలీసు సూపరింటెండెంట్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. రిజర్వ్ సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఓటర్లు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు శత శాతం పాటించి ఎన్నికలు సజావుగా, సాఫీగా జరుగుటకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం జరిగే పోలింగ్‌కు ఆదివారం ఎన్నికల సామాగ్రిని పోలింగ్ అధికారులు, సిబ్బందికి పంపిణీ చేశామని ఆయన వివరించారు.

**ఫోటో గుర్తింపు కార్డులు ఉండాలి :**

ఓటరు విధిగా ఫోటో గుర్తింపు కార్డును తీసుకు వెళ్లి ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఎన్నికల కమీషన్ సూచించిన ఏదైనా ఫోటో గుర్తింపు కార్డు విధిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అంతకముందు జిల్లా కలెక్టర్ ఎన్నికల సామగ్రి పంపిణీ పర్యవేక్షణను పరిశీలించారు. అధికారులు, సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, సెక్టారల్ అధికారులు, పోలింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కళామతల్లి సేవకుడు రామచంద్రుడు



**గరివిడి, మార్చి 12 ప్రభాతవార్త :**

ఆయన రంగస్థలంపై నటించే ప్రతి సన్నివేశం అపురూపం,పౌరాణిక, జానపద, సాంఘిక నాటక, నాటికల్లో ఆయన వేసిన ప్రతి వేషం అద్భుతం.కళాకారునిగానే కాకుండా రచయితగానూ రాణిస్తూ,తనలోని ప్రతిభను ప్రదర్శించుకుంటూ నిరంతరం కళామతల్లి సేవకునిగా, కళామతల్లి ముద్దుబిడ్డగా ఎదుగుతున్న డొంకాడ రామచంద్రరావు నటనా కౌశలం అత్యద్భుతం,. ఆయన నారద మునిగా, రంగస్థలంపై తన నటనా కౌశలంతో ప్రదర్శించే ప్రతి సన్నివేశం ప్రేక్షకుల్ని పరవశింపజేస్తుంది. వశిష్టుని పాత్ర, విశ్వామిత్రుని పాత్రల్లోనూ లీనమైనటించే రామచంద్రుడు ప్రతిభ అమోఘం.నాటకం ప్రేక్షకుల్ని రంజింపజేస్తుంది అయితే రామచంద్రుని నాటకంలో ఉంటే ఆ నాటకం రసజ్ఞులైన ప్రేక్షకుల్ని తన్మయత్వ పరుస్తుంది. నాటక రంగానికి ఆదరణ తగ్గుతున్నా కళామతల్లి పై ఉన్న మమకారం, ప్రేమతో డొంకాడ చేతి చమురు వదిలించుకుని ముఖానికి రంగు వేసుకుని రంగస్థలంపై పాత్రల్లో పాత్రోచితంగా నటించడమే కాకుండా పౌరాణిక పద్యాలు అవలీలగా ఆలపిస్తూ ప్రేక్షకుల్ని రసడోలికల్లో ఓలలాడించే ప్రతిభ ఈయనది. గరివిడి రామేశ్వర కాలనీలో నివసిస్తున్న డొంకాడ రామచంద్రరావు విఆర్ఓగా రిటైర్ అయినా కళాభిమానంతో పౌరాణిక నాటకాల్లో నటిస్తూ,రచనలు చేస్తూ రెవెన్యూ పరమైన సలహాలు అందిస్తూ సేవలు చేస్తూ శేష జీవితాన్ని కళామతల్లి సేవకు అంకితం చేయడం ముదావహం.

డొంకాడ రామచంద్రరావు కళా ప్రతిభకు,సేవలకు గుర్తింపుగా దేశ నలుమూలల్లో అనేక సత్కారాలు, అవార్డులు, రివార్డులు లభించాయి. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ద్వారా అవార్డు పొందిన ఈయన ఒడిషా ప్రభుత్వం నటరాజ్ అవార్డుతో సత్కరించింది.విజయవాడ మానస సాహిత్య సాంస్కృతిక అకాడమీ నుంచి కళా పురస్కారం, విశాఖపట్నం స్వా కల్చరల్ అకాడమీ ద్వారా సంక్రాంతి పురస్కారం పొంది రామచంద్రుడు, మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, రెవెన్యూమంత్రి దర్మాన ప్రసాదరావు, మాజీఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహననాయుడు లద్వారా సత్కారాలు, రివార్డులు పొందిన డొంకాడ ప్రతిభకు కొదవలేదు. ఆయన సుమధుర గానంతో సంగీత ప్రియుల్ని కట్టిపడేస్తారు. నటనతో రసజ్ఞులైన ప్రేక్షకుల్ని రసమయం చేస్తారు. తన రచనలతో విజ్ఞులైన రచయితలు, మధావులను ఆలోచింపజేస్తారు. రచయితగా ప్రారంబమైన ఆయన ప్రస్థానం కళాకారునిగా కొనసాగడం ఎంతైనా అభినందనీయం. సామాజిక చైతన్యానికి, సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణకు నాటకం రంగం ద్వారా రామచంద్రుడుచేస్తున్న కృషి అపురూపం,అజరామరం. రామచంద్రరావు సేవలను ప్రభుత్వం గుర్తించి సముచిత సత్కారంతో గౌరవించాలని ఆశిద్దాం.డొంకాడ కళాసేవలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిద్దాం.





## ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఘనంగా వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం పార్టీ నాయకులు అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆనాడు ముఖ్యమంత్రిగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన ఆశయాలు కొనసాగించాలనే మంచి ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగిందని 2014లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 67 స్థానాల్లో విజయం సాధించి బలమైన ప్రతిపక్షంగా ఏర్పడి ప్రతిపక్ష నాయకుడిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలను శాసన సభలో ప్రస్తావించి ప్రజా సంక్షేమం కోసం పరితపించే వారని అన్నారు. అయినప్పటికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలు సమస్యలను పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న తరణంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ప్రారంభించి రాష్ట్రమంతా పాదయాత్ర వారి సమస్యలను తెలుసుకొని ప్రజాసంక్షేమం కోసం నవరత్నాలు పథకాలతో పాటు అనేక రకాల పథకాలను రూపొందించి ప్రజలకు వివరించడం జరిగింది. 2019లో జరగిన ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 151 స్థానాల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి ముఖ్యమంత్రిగా



వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టటం జరిగిందని నాటి నుంచి నేటివరకు ప్రజా సంక్షేమ పథకాలను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేశారని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజాదరణ ఎక్కువగా ఉండటంతో ప్రతిపక్షాలకు ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు, కె.అనిల్‌కుమార్‌రాజు, ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు చల్లా రజిని ఈశ్వరరావు, వార్డు అధ్యక్షులు నీతి రవి, కెపి రత్నాకర్, మాజీ కార్పొరేటర్లు పోతు సత్యనారాయణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, సీనియర్ నాయకులు ఐహెచ్ ఫరూకి, జిల్లా వక్స్ బోర్డు చైర్మన్ కె వి బాబా, ఎయిర్‌పోర్టు అడ్వజర్ అంబటి శైలేష్, యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి ఎం.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయితీరాజ్ వింగ్ ఇన్‌చార్జిని సన్మానించిన డిప్యూటీ సీఎం బూడి



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయితీరాజ్ వింగ్ జోనల్ ఇన్చార్జిగా నియమితులైన మెరపల సత్యనారాయణను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును కోటపాడులో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మెరపల సత్యనారాయణను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్రెడ్కాప్ డైరెక్టర్ చలుమూరి సత్యవతి, నిరుజోగి శ్రీనివాసరావు, ఎస్సీ విభాగం అధ్యక్షులు డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గైనకాలజీలో రోబోలిక్స్‌పై సీఎంఈ, లైవ్ వర్క్‌షాపు




ఆరిలోవ, మార్చి 12, ప్రభాతవార్త

ఆరిలోవ అపోలో హాస్పటల్స్ ఓజీఎస్‌వితో కలిసి ఆదివారం గైనకాలజీలో రోబోటిక్స్‌పై సీఎంఈ అండ్ లైవ్ వర్క్ షాపు ను నిర్వహించారు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శశిప్రభ హాజరై కార్యక్రమానికి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్ అపోలో హాస్పటల్స్ చెందిన డాక్టర్ రూమా సినా సీనియర్ కన్సల్టెంట్ లాప్రోస్కోపిక్ డి రోబోటిక్ సర్జన్ల బృందంతో కలిసి డాక్టర్ కిరణ్మయి సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీదేవి మాట్ల సీనియర్ కన్సల్టెంట్, డాక్టర్ విద్యాకొండారి కన్సల్టెంట్ రోబోటిక్ మైయోమెక్టమీ, రోబోటిక్ హిస్టెరెక్టమీ వంటి క్లిష్టమైన లైవ్ సర్జరీలను ప్రదర్శించారు. ఈ రంగంలో తమ అపారమైన అనుభవాన్ని ప్రతినిధులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా అపోలో సీఈఓ మరియు సీఓఓ రామచంద్ర మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఉన్న రోగులకు అధునాతన చికిత్సను అందించడంలో అపోలో హాస్పటల్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని, అపోలో హాస్పటల్స్, హెల్త్ సిటీ మా రోగులకు అత్యుత్తమ మినిమల్ ఇన్వాసివ్ సర్జికల్ కేర్ ను అందించడానికి అత్యాధునిక ల్యాప్రోస్కోపిక్ అండ్ రోబోటిక్ ఫెసిలిటీ మరియు అనుభవజ్ఞులైన సర్జన్లతో పూర్తిగా అమర్చబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి దాదాపు 150 మంది ప్రతినిధులు గైనకాలజిస్టులు హాజరయ్యారు.

## గ్లకోమా నేత్ర సమస్యల గురించి అవగాహన ర్యాలీ




ఆరిలోవ, మార్చి 12, ప్రభాతవార్త

గ్లకోమా వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆలోచనతో ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు ఆదివారం ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద నుండి వైఎంసిఏ వరకు ర్యాలీ నిర్వహించినట్టు ఎల్వీప్రసాద్ కంటి వైద్యనిపుణులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ గ్లకోమా అవేరెనెస్ వాక్-గ్లకోమా అనేది కంటి ఒత్తిడి పెరుగుదలతో మొదలై ఉన్న కంటి సమస్య అని, ఇది కోలుకోలేని అంధత్వానికి దారితీసే ఆప్టిక్ నరాల దెబ్బతినడం ద్వారా వర్గీకరించబడుతుందన్నారు. గ్లకోమా వ్యాధి నుండి కంటి రక్షణ గురించి ప్రజలకు తెలియజేయడానికి ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు.

## నేడు స్వరబ్రహ్మ కెవి మహదేవన్ సూపర్ హిట్స్

### పోస్టర్ ఆవిష్కరించిన హైకోర్టున్యాయవాది ఎస్ఎన్కె మహంతి



జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కె.వి.మహాదేవన్ జయంతిని పురస్కరించుకుని ఘంటసాలస్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేసన్, అమ్మాజమ్మా, సూర్యప్రకాశరావు మెమోరియల్స్ ఆధ్వర్యంలో ఈనెల 14న ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సాయంత్రం 6 గంటలకు కె.వి.మహాదేవన్ సూపర్ హిట్స్ సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు హైకోర్టు న్యాయవాది, ఆయా సంస్థల అధ్యక్షుడు ఎస్ఎన్కె మహంతి తెలిపారు. ఆదివారం రామ్‌నగర్‌లో గల ట్రస్టు కార్యాలయంలో రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ డైర్‌పర్సన్ అనూషా పట్నాయక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎన్కె మహంతి మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా కళారంగానికి తన గాన మాధుర్యంతో అలరిస్తున్న జామి శివ అప్పలరాజుకు స్వరకళా పురస్కారం అవార్డు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. నగరానికి చెందిన పలువురు గాయనీ, గాయకులుకెవి మహాదేవన్ స్వరపరచిన చిత్రగీతాలు ఆలపిస్తారని తెలిపారు. కలాకారులు, సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు, సింగర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవల పట్ల ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు హర్షం వ్యక్తం చేసి ట్రస్టు ప్రతినిధులు అభినందించారు. ఏ.కోడూరులోని జెడ్పీ హైస్కూల్ ఏర్పాటు చేసిన మోగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్త దాతలకు ప్రశంసల పత్రాలు మెమోంటోలను ప్రదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి స్థానికంగా ఉన్న యువకులు స్వచ్ఛందంగా వచ్చి 58మంది రక్తదానం చేశారు. మన ప్రాతంలో శస్త్ర చికిత్సలు, ప్రమాదాలు జరిగినప్పుడు మహిళలు కాన్పు సమయంలో వారి




ప్రాణాలు కాపాడటం కోసం రక్తం అవసరంమైనప్పుడు ఇటువంటి క్యాంప్‌లు చాలా ఉపయోగపడుతున్నాయని ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు అన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం జయప్రదం చేసిన రక్తదాతలకు స్థానిక పెద్దలకు పేరు పేరున అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారు హృదయ పూర్వకం ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, పైలా ప్రసాదరావు స్థానిక ఎంపిటిసిలు సర్పంచ్‌లు హెచ్ఎం అనురాధ, అమ్మ బ్లడ్ బ్యాంక్ ఎండి వినోద్‌బాలు, సూరెడ్డి బాబురావు, మాస్టర్ లెక్కల ఎరుకనాయుడు, ఎన్‌సిసి టీమ్ లెక్కల కోటేశ్వరరావు, సెక్రటరీ సింగంపల్లి అచ్చిబాబు, సత్యనారాయణ, వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున ట్రస్ట్ సభ్యులు ఆర్‌కె నాయుడు సింగంపల్లి రామారావు లెక్కల శ్రీధర్, లెక్కల మధు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో సందడి చేసిన కథ వెనుక కథ చిత్ర బృందం



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

దండమూడి బాక్స్ ఆఫీస్ పతాకంపై దండమూడి అవనీంద్రకుమార్ నూతనంగా నిర్మించిన కథ వెనుక కథ చిత్రం యూనిట్ విశాఖలో సందడి చేసింది. నగరంలోని ఒక హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర బృందం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి మాట్లాడుతూ కథ వెనుక కథ చిత్రం ఈనెల 24న విడుదలకు సిద్ధమైంది అన్నారు. ఆద్యంతం అందరినీ ఆకట్టుకునే సస్పెన్స్ థ్రిల్లర్‌గా దీన్ని రూపొందించారు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునే విధంగా ఈ సినిమాని తీర్చిదిద్దడం జరిగిందని సాయి పేర్కొన్నారు. ఇంతకుముందు ఎప్పుడు చెయ్యని ఒక వినూత్నమైన పాత్రను పోషించారన్నారు. అనంతరం ప్రముఖ కమెడియన్ గా నటించి ప్రేక్షకుల ఆదారాభిమానాలు పొందానని అన్నారు. ఈ చిత్రంలో ఓ వైవిధ్యభరితమైన పాత్రను పోషించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో చిత్ర దర్శకుడు కృష్ణ చైతన్య, హీరోయిన్లు శ్రీజిత ఘోష్, శుభశ్రీ, తదితరులు పాల్గొన్నారు. ఈనెల 24న ప్రేక్షకులకు ముందుకి వస్తున్న తమను ఆదరించి సినిమాను సక్సెస్ చేయాలని కోరారు.

## కళాకారుల క్రికెట్ టోర్నీ విజేత డాల్ఫిన్ డ్యాన్స్

### కోలాహలంగా ముగిసిన కళాకారుల క్రికెట్ పోటీలు



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

కళాకారుల క్రికెట్ టోర్నమెంట్‌లో డాల్ఫిన్ డాన్ విజయం సాధించింది. రెడ్ హిల్స్ రైడర్స్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. గడచిన మూడు రోజుల పాటు ఉత్సాహంగా కొనసాగిన కళాకారుల క్రికెట్ టోర్నీ ఆదివారంతో విజయవంతంగా ముగిసింది. వైజాగ్ ఆర్టిస్ట్స్ క్రికెట్ సత్ గీత్ క్రియేషన్స్, శ్రీ విష్ణుస్కూల్ సంయక్త ఆధ్వర్యంలో జ్ఞానాపురం సోఫియా జూనియర్ కాలేజీ గ్రౌండ్స్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్ మాచ్చ్‌లో ఇరుజట్లు పోటాపోటీగా తలపడ్డాయి ఆరు వికెట్లు తేడాతో రెడ్ హిల్స్ రైడర్స్ జట్టుపైడాల్ఫిన్ డాన్స్ గెలుపొందారు. మహిళల విభాగంలో నైటింగ్ గేల్ టీం పై మదర్‌థెరీసా జట్టు గెలపొందింది. ఈ సందర్భంగా నిర్వహకులు గణేష్ రథో, రెడ్డెం యాదకుమార్ మాట్లాడుతూ ప్రజలకు తమ కళా ద్వారా వినోదాన్ని పంచే కళాకారులు కూడా విజయం కోసం పోరాడడం గొప్ప విషయమని అభివర్ణించారు. రెడ్డెం యాదకుమార్ మాట్లాడుతూ తమ గడిచిన నాలుగు సంవత్సరాలుగా కళాకారుల క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది కూడా మరింత ఉత్సాహబరిత వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త ఎస్ ఫణిస్వామి, భూమాత ఈడీ కిరణ్, సంగీత కళాకారుల అధ్యక్షులు మహ్మద్‌ఖాన్, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షుడు, క్యాలుజనార్ధన్, అపాపరావు రాపేటి అప్పారావు, మోహన్, వినోదిని ప్రకాష్, శివజ్యోతి, హేమ నాంచారయ్య, ధనుంజయ, చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నిబంధనలు కచ్చితంగా అమలు

### : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, మార్చి 12, ప్రభాతవార్త

సోమవారం జరిగే ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన పోలింగును పీఓలు, సిబ్బంది నిబంధనలు తు.చ.తప్పకుండా అనుసరిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. ఆదివారం స్థానిక ఏంఎంఏ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పోలింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పోలింగ్ అధికారి డైరీలో సూచించిన విధంగా ఎప్పటికప్పుడు వచ్చే ఆదేశాలను అనుసరిస్తూ ప్రశాంతంగా పారదర్శకంగా పోలింగ్ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ అదికారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆర్డీవోలు తహశీల్దార్లు తగిన ఏర్పాటు చేశారన్నారు. సామాగ్రి తీసుకున్న నాటినుంచి పోలింగ్ పూర్తిచేసి తిరిగి అప్పగించేంతవరకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చిన్న పొరపాటు కూడా చేయరాదన్నారు. పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్ట్ జరుగుతుందని ఇబంధనలను అనుసరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ ఆధికారి అనుమతి లేనిదే ఎవరూ బూత్ లోనికి కాకూడదనే నిబంధన తప్పక పాటించాలన్నారు. జిల్లాలో ఉన్న 49 పోలింగ్ కేంద్రాలకు పది రూట్ బస్సులు బయలుదేరుతాయని పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే తిరిగి అదే బస్సులో రావాలని చెప్పారు. అంతకుముందు సహాయ ఎన్నికల అధికారి డిఆర్ఓ పోలింగ్ నిర్వహణపై అవసరమైన సామాగ్రిని తీసుకోవడం తిరిగి అప్పగించడం మొదలైన విషయాలపై దిశా నిర్దేశం చేశారు. అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరాం ఆయనకు సహకరించారు పోలింగ్ సమాగ్రిని స్వీకరించి సరిచూసుకొని మధ్యాహ్నం పోలింగ్ అధికారుల సిబ్బంది బస్సులలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సందీప్, ప్రత్యేక ఉపకలెక్టర్లు జ్ఞానవేణి, రమామణి, కలెక్టరేటు ఆర్డిఓ కార్యాలయాల పరిపానాధికారులు శ్రీనివాసరావు నరసింహామూర్తి గంగాధర్ రావు, సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మీదేవి కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రావ్యంగా అభినయ్ గానామృతం



జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

రాగమయి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో వర్ధమాన గాయకుడు గంటి అభినయ్ మూడు గంటలపాటు సినీ గీతాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఆదివారంసాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'చెప్పవే చిరుగాలి-చల్లగా ఎదగిల్లి' పేరిట నిర్వహించిన సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంది. అభినయ్‌తో గాయనీమణులు కందరప్రరాధ, జ్యోఇ,సత్యశ్రీ, లయ,నిషిత, లక్ష్మిసాత్విక, జగదాంబ పలుచిత్రాల్లోని గీతాలను శ్రావ్యంగా ఆలపించి ప్రశంసలందుకున్నారు. టి.రాధారాణి వ్యాఖ్యాతగా వ్యహరించారు. సంస్థ అధ్యక్షురాలు కందర్పరాధ కార్యక్రమానికి సారథ్యం వహించగా, విజయ్‌నిర్మాణ్‌సంస్థ అధినేత ఎస్.విజయ్‌కుమార్,సంగీత కళాకారుల గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కళారంగ ప్రముఖులు చెన్నా తిరుమలరావు, మహమ్మద్‌ఖాన్,సన్‌మూర్తి, సిహెచ్‌సత్యనారాయణ, జిఎంఆర్‌నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

## 102వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్

### ఈ ఆరోగ్య కార్యక్రమం కింద 450 మందికి పైగా కంటి పరీక్షలు

విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి





వైద్యశిబిరానికి 480 మంది హాజరు కాగా 435 మందికి కంటి చూపు పరీక్షించారు ఇందులో 20మంది చిన్నారులు కూడా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ చికిత్సలతో పాటుగా 310కి ఉచిత అద్దాలు అందించి మిగతా 97 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 33మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలినవారికి 103వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ పలహారాలు భోజనం, సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటి ఇండియా పార్ట్నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సిబ్బంది ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

పార్టీ అధిస్టానం ఆదేశాల మేరకు ఆదివారం విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 29వ వార్డు జగదాంబ జంక్షన్‌లో వైస్సార్ విగ్రహం వద్ద 29వ వార్డు ప్రెసిడెంట్ స్టేట్ ఫారెస్ట డైరెక్టర్ జెసిఎస్ ఇంచార్జి పీతల వాసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రదాత డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలన్నింటిని గడిచిన మూడు సంవత్సరాలలో 98శాతం ప్రజల వద్దకుక చేర్చే ఘనత రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డి కే దక్కుతుందన్నారు. నేను ఆ గడప చూశాను ఈ గడప చూశాను ఈ ప్రభుత్వం లో సీఎం సుపరిపాలన లో సముద్రం అంతా తేడా కనిపిస్తుందని, మహిళలకు 50శాతం కోటా కల్పించటమే కాకుండా ఎస్సీ, బీసీలకు 50శాతం కోటా మినిస్టర్స్ గా అనేక పదవులు మరి ముఖ్యంగా మత్స్యకారుల్లో ఒక మినిస్టర్ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా ప్రాధాన్యత కల్పించే మహానేత మన సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఆనందం వ్యక్తం చేశారు. ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023లో ఎప్పుడు రాని అనేకమంది డెలిగేట్స్ వచ్చి 13 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టటానికి సిద్ధంగా ఉన్నారంటే అప్పుడే తెలుస్తుందని రాబోయే ప్రభుత్వం మన వైస్సార్సీపీ దే అని ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పీతల వాసు, స్టేట్ డైరెక్టర సౌత్ మహిళా ప్రెసిడెంట్ నీలాపు లక్ష్మీ, మాజీ కార్పొరేటర్ ఎస్‌కెఎంఎల్ ట్రస్టీ బుద్దల అనురాధ, స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ కోరాడ సురేష్, జెసిఎస్ ఇంచార్జి కర్రి నీలకంఠం, సిటీ పార్లమెంట్ సెక్రటరీ బోద్దేటి ప్రసాద్, లండా రమణ, సౌత్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ బోణి దేవా, దూడ అప్పారావు, కంటుముచ్చు సాగర్, అచ్యుత్, వైఎస్సార్సీపీ కార్యకర్తలు సచివాలం సిబ్బంది కన్వీనర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 14న యుఎస్ఎ అడ్మిషన్స్ డే



జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

విదేశీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు యూని ఎక్స్పర్ట్స్ సంస్థ అవకాశం కల్పిస్తున్నారు.దీనికి సంబంధించి 'యుఎస్ఎ అడ్మిసన్స్ డే'ను ఈనెల 14వ తేదీన యూనిఎక్స్పర్ట్స్ కార్యాలయంలో నిర్వహిస్తామని వైజాగ్ బ్రాంచి మేనేజర్ అనిత కొమ్మరాజు తెలిపారు. ఈ సందర్భంగా యుఎస్ఎ అడ్మిషన్స్‌డే పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ 14వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటల నుండియుఎస్ఎ అడ్మిషన్స డే రపారంభం అవుతుందన్నారు. ఇందులో 15కి పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు పాల్గొంటాయన్నారు. ఈఫెయిర్‌కి హాజరుకావడం ద్వారా అప్లికేషన్ ప్రోసెస్ వీసా సర్వీస్, స్కాలర్షిప్ ఎంపికలు తెలుసుకోవచ్చన్నారు. విద్యార్థులు పూర్తి చేసిన చదువు,పని అనుభవాలు ప్రకారం ఆన్‌స్పాట్ ప్రొఫైల్ అసెస్మెంట్ పొందుతారన్నారు. ఈ ఫెయిర్‌కి హాజరయ్యే విద్యార్థులు నేరుగా విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మాట్లాడవచ్చన్నారు. పూర్తి వివరాలకు సెల్: 7785968968లో సంప్రదించవచ్చన్నారు. ఈ సమావేశంలో బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ రావాడ నాయుడు షారోన్‌సైదా రేఖ భవ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు



ఆరిలోవ, మార్చి 12, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్‌లో ఆదివారం సేవస్ఫూర్తి భవన్‌లో అపోలో డయాగ్నొస్టిక్ మరియు సేవస్ఫూర్తి అసోసియేషన్ సంయుక్తంగా మహిళలకు ఉచిత బీపీ, షుగర్ పరీక్షలు నిర్వ హించారు. ఈ శిబిరంలో 70 మంది మహిళలు సేవలు వినియోగించుకున్నారు. అదేవిధంగా విటమిన్ డి పరీక్షలో 20 మంది మహిళలు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వకుంటే క్రిమినల్ కేసులు

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

జగదాంబ, మార్చి 12, ప్రభాతవార్త

ఫీజులు కట్టలేదన్న నెపంతో ఏ ఒక్క ఇంటర్మీడియేట్ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించినట్టు ఫిర్యాదు అందినా, విద్యాసంవత్సరం కోల్పోయినట్టు గుర్తించినా ఆయ కళాశాలల గుర్తింపును 2023-2024 విద్యా సంవత్సరం నుండి రద్దుచేఏందుకు సిఫార్సులు చేయనున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారామ్ అన్నారు. పరీక్షలు దగ్గరపడుతున్నా చివరి నిమిషం వరకు విద్యార్థులను మానసికంగా ఫీజులుపేరిట వేధిస్తున్నట్టు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి తమకు అందుతున్న ఫిర్యాదులను పరిశీలలోకి తీసుకుని ఆయా యామాన్యాలపై అవసరమనుకుంటే క్రిమినల్ చర్యలకు కమిషన్ తరుపున సిఫార్సులు చేయనున్నామని అన్నారు.అలాగే పరీక్షల కేంద్రాల్లోకనీస మౌలిక సదుపాయాలు, దివ్యాంగ విద్యార్థలకు ప్రత్యేక సదుపాయాలు లేమిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి అందే ప్రతీ ఫిర్యాదును యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆర్ఐఓలకు ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. ఇంటర్మీడియేట్ బోర్డు సూచించిన టోల్‌ఫ్రీ నెంబర్ 18004257635తోపాటు ఎపిఎస్‌సిపిసిఆర్ 2018 అట్‌దిరేట్‌ఆఫ్ జిమెయిల్.కామ్ కు ఫిర్యాదులు అందిస్తే చర్యలు చేపట్టేందుకు కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలోరాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సిద్దంగా ఉందని డా.సీతారాం తెలిపారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PUVVULA SATYA SHAILENDRA S/o Puvvula Narendra R/o VILLA 466, APR Praveens Nature, Patancheru, Cyderabad, Telangana changing my name from Puvvula Satya Shailendra to Puvvula Satya Sailendra S/o Puvvula Narendra henceforth being called as PUVVULA SATYA SAILENDRA for all purposes.
(Ro.No.57969)

★ I, VATTIKUTI SUNEETHA W/o Vantipalli Sri Krishna Prasad, R/o 9-166/25, FF-2, Smart Villa Apts., Kommadi, VIZAG changing my name from Vattikuti Suneetha to Vantipalli Sunitha W/o Vantipalli Sri Krishna Prasad henceforth being called as VANTIPALLI SUNITHA for all purposes.
(Ro.No.57972)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## 13వ వసంతంలోకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**ఇందుకూరుపేట స్థానిక సెంటర్లో రాజశేఖర్ విగ్రహానికి పూలమాల వేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు -వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి -2024లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రాష్ట్రవ్యాప్తంగా ఎగురుతుంది : దేవీపట్నం సచివాలయ మండల కన్వీనర్ కందుల బాబ్జి**



దేవీపట్నం, మార్చి 12 ప్రభాతవార్త

మండలంలో ఇందుకూరుపేట స్థానిక సెంటర్లో దేవీపట్నం మండలం నాయకులు సచివాలయం మండల కన్వీనర్ కందుల పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా పూల మాల వేశారు. కందుల బాబ్జి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ వసంతంలో అడుగు పెట్టిందని 2011వ సంవత్సరం మార్చి 12న కడప జిల్లా ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సాక్షిగా పార్టీ స్థాపించారని అప్పుడు నుండి ఇప్పుడు వరకు నిత్యం ప్రజల్లో ఉంటూ గెలుపొందారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని మరోసారి 2024లో కూడా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని సచివాల కన్వీనర్ కందుల బాబ్జి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ కందుల బాబ్జి గండి పోచమ్మ చైర్మన్ కట్టా సత్యనారాయణ సర్పంచ్ లక్ష్మణ్ వైఎస్ ఎంపీపీ గారపాటి మురళి బండారు పెద్ద పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ సూచనలు



యలమంచిలి, మార్చి 12 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ బూతులు వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీసు విధులు నిర్వహించే సిబ్బందికి ఆదివారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐ గఫూర్ పలు సూచనలు, విధులు నిర్వహించవలసిన బాధ్యతలను తెలిపారు. పోలింగ్ సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నతి అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ పాపి నాయుడు, ఏఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



యలమంచిలి, మార్చి 12 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యలమంచిలి పట్టణంలో ఆదివారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎంపీపీ బోదుపు గోవిందు కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపాలిటీ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త జడ్పిటిసి సంధ్యారాం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర వైఎస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు త్రినాథ్ స్థానిక కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది



యలమంచిలి, మార్చి 12 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు పోలింగ్ సామాగ్రితో సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాలను అసిస్టెంట్ ఎన్నికల అధికారి తహశీల్దార్ రాణి అమ్మాజీ సీఐ గఫూర్, టౌన్ ఎస్ఐ పాపినాయుడు, రూరల్ ఎస్సై సన్నీబాబు పరిశీలించారు.

## చేపల మార్కెట్లో తూనికల మాయాజాలం

**తూనికల్లో తేడా వస్తుందని వినియోగదారులు ఆవేదన -పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన పంచాయితీ**



యలమంచిలి, మార్చి12 ప్రభాతవార్త

మున్సిపాలిటీలోని చేపల మార్కెట్లో తూనికల్లో సగానికి సగం తేడా వస్తుండడంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. చాపల మార్కెట్లో తూనికలు విషయంలో మాయాజాలం మాదిరిగా కొందరు వ్యాపారులు వినియోగదారులను బురిడీ కొట్టిస్తున్నా సరే పట్టించుకునే అధికారే కరువయ్యారని వినియోగదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం యలమంచిలి చేపల మార్కెట్లో చేపలు కొనుగోలు చేసిన వినియోగదారుడు స్థానిక వ్యాపారి మోసం చేశాడంటూ పోలీసులకు తెలిపారు. ఇంత జరుగుతున్నా యలమంచిలి చేపల మార్కెట్లో కొందరు వ్యాపారులు తూనికల్లో తేడాలు సృష్టిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్న సరే నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన తూనికలు కొలతలు శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో వినియోగదారులు వ్యాపారుల చేతిలో మోసపోవాల్సి వస్తుందని వినియోగదారులు వాపోతున్నారు. యలమంచిలి చేపల మార్కెట్లో ఆదివారం వ్యాపారి వద్ద ఓ వినియోగదారుడు చేపను కొనుగోలు చేసుకుని వెంటనే ఉన్న తూనిక దగ్గర పరిశీలించుకోగా 300 గ్రాములకు పైగా వ్యత్యాసం వచ్చిందని ఆ లెక్కన ప్రతిరోజు వినియోగదారులు వేలల్లో నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక చేపల వ్యాపారి కొలతలు వ్యత్యాసం చూపించి తనను చీటింగ్ చేసినందుకు చర్యలు తీసుకోవాలని ఆ వ్యాపారి పోలీసులను ఆశ్రయించినప్పటికీ పోలీసులు ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చి పంపించేశారు. మున్సిపాలిటీగా పేరుగాంచిన యలమంచిలిలో కొందరు వ్యాపారులపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ మోసానికి పాల్పడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం అధికారులపై ఉందని అంటున్నారు. మార్కెట్లో కొందరు వ్యాపారులు తాము ఆడిందే ఆటగా పాత తరం నాటి తూకాలను వినియోగిస్తూ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసి అభివృద్ధి చెందుతున్నారు. తూనికల్లో మోసం చేస్తూ వినియోగదారులను బురిడీ కొట్టిస్తున్న వ్యాపారులపై అటు మున్సిపల్ అధికారులు ఇటు తూనికలు కొలతలు శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ఘనంగా మూడవరోజు రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలు



యలమంచిలి, మార్చి 12 ప్రభాతవార్త

మూడు రోజులపాటు హోరాహోరీగా సాగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలు ఆదివారం మూడవరోజు ఘనంగా ముగిశాయి. యలమంచిలి పట్టణంలో వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీల్లో 13 జిల్లాల నుంచి 420 మంది బాలబాలికలు పాల్గొన్న ఈ పోటీల్లో సబ్ జూనియర్, క్యాడెట్ విభాగాలు మొదటి స్థానాన్ని ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కైవసం చేసుకుంది. సబ్ జూనియర్ ద్వితీయ స్థానం విజయనగరం తృతీయ స్థానం అనంతపురం కైవసం చేసుకోగా క్యాడెట్ రెండవ స్థానం తూర్పుగోదావరి మూడవ స్థానం శ్రీకాకుళం జిల్లా జట్టు దక్కించుకున్నాయి. కాగా ఈ పోటీల్లో బంగారు పతకం సాధించిన రెండు విభాగాలకు చెందిన 42 మంది బాలబాలికలు ఈనెల 29న రాజస్థాన్లో జరిగే జాతీయస్థాయి టైక్వాండో పోటీల్లో పాల్గొంటున్నట్లు న్యూ ఆంధ్ర ప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రకటించింది. న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ సహాయ కార్యదర్శి సిహెచ్.వేణుగోపాల్ యలమంచిలి టౌన్ ఎస్ఐ పాపి నాయుడు, వేణుగోపాల్, ట్రెజరర్ బి.అర్జునరావు వైస్ ప్రెసిడెంట్ ఎం.అచ్చనాయుడు క్రీడాకారులకు ఛాంపియన్‌షిప్ ట్రోఫీలు, పతకాలు అందజేశారు. అసోసియేషన్ 13జిల్లాల కార్యదర్శులకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ సగిరెడ్డి సత్యనారాయణ ధన్యవాదాలు తెలియజేశారు.

## మార్కెట్లో హాట్ కేక్‌లా ప్రకృతి సిద్ధంగా పండించిన తోడం రాజు మిర్చి



వి.ఆర్.పురం, మార్చి 12,ప్రభాతవార్త

మండలంలోని శ్రీరామగిరి గ్రామ పంచాయితీ పరిధిలోగల చొక్కనపల్లి గ్రామానికి చెందిన సన్నకారు రైతు, తోడం రాజు తన 2 ఎకరాల భూమి లో ప్రకృతి సిద్ధంగా (రసాయన ఎరువులు, కీటక నాశిని మందులు) వాడకుండా పండించిన మిర్చి మార్కెట్లో హాట్ కేక్లా అమ్ముడు పోతుంది. గత 5 ఏళ్ళుగా మండలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న తోడం రాజు అందరికి సుపరిచితుడే. రైతు తోడం రాజు వ్యవసాయ రంగంలో సాటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రైతు రాజు చేస్తున్న ప్రకృతి సేద్యాన్ని స్థానిక ఎపిసిఎన్ఎఫ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు గుర్తించి, రైతు సహాయ వేదిక విశాఖపట్నం వారికి సిఫార్సు చేశారు. 2022 డిసెంబర్ 23న రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని, విశాఖపట్నంలో రైతు సహాయ వేదిక రాజును భూమిపుత్ర పురస్కారంతో సన్మానించింది.

**24 గంటల్లో 5 క్వింటాళ్ళు హాట్ కేక్ లా అమ్మకం**

రైతు తోడం రాజు ప్రకృతి సిద్ధంగా పండించిన 5 క్వింటాళ్ళ మిర్చి 24గం.ల్లో హాట్ కేక్‌లా అమ్ముడు పోయింది. రాజు తాను పండించిన మిర్చి కిలోల చొప్పున అమ్ముతున్నట్లు వాట్సప్ గ్రూపుల్లో పోస్టు పెట్టాడు. దీంతో ప్రకృతి సేద్యాన్ని కోరుకునేవారు ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించి రాజు నుండి మిర్చి కొంటున్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోత్రనామాలతో హోమం



యలమంచిలి, మార్చి 12 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ధర్మవరం కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో సమరసతా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ధర్మాన్ని కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సమరసతా సేవ ఫౌండేషన్‌లో సంస్థకు సభ్యత్వం తీసుకున్న కుటుంబాలన్నీ సుఖసంతోషాలతో ఉండాలని ఈ హోమం నిర్వహించినట్లు నిర్వాహకులు గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ పరివార్ నాగేశ్వరావు శాస్త్రోక్తంగా హోమం నిర్వహించగా ఈ మహాయజ్ఞంలో ఉత్తరాంధ్ర జోనల్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్, జిల్లా ధర్మ నిధి ప్రముఖు కొన్ని అర్జున్ రావు, మండల కన్వీనర్ రాజన సత్యనారాయణ, మహిళా కన్వీనర్ సత్యవేణి పాల్గొన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం పానిపూరీ మేళా



మాధవధార, మార్చి 12 ప్రభాతవార్త

గాజులరేగ పరిధిలో వున్న సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఒక ప్రత్యేక కార్యక్రమం పానిపూరీ మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా 250 మంది సీతం ఇంజనీరింగ్, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ విద్యార్థినులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. నేటి తరాల వారికి పానీపూరి ఎంతో ప్రీతిపాత్రమైన తిను బండారం, మంచి పోషక విలువలు కలిగిన భారతీయ వంటకం అని విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి వినూత్న కార్యక్రమం అయినా పానిపూరి మేళ ఎంతగానో దోహద పడిందని సత్య కళాశాల సంచాలకులు డా.మజ్జి శశిభూషణరావు అన్నారు. ఇటువంటి వినూత్న కార్యక్రమం చేపట్టిన సీతం ఇనిస్టిట్యూషనల్ ఇన్నోవేషన్ కౌన్సిల్‌కి ఆయన ప్రశంసలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పానీ పూరీలను (దహి పూరి, జీర, తీక, పుదీనా, మసాలా పూరీ) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పానీపూరి ఎందుకు ఇష్టమో తమ మాటల్లో వ్యక్తపరచడం, ఒక నిమిషంలో ఎక్కువ పానీ పూరీలను ఎవరు తినగలరు పానీ పూరిని తింటూ అద్భుతమైన భావోద్వేగాలను వ్యక్తపరచడం వంటి వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థినులు ఉత్సహంగా పాల్గొన్నారు. గెలిచిన వారికి ప్రశంసా పత్రాలు, వివిధ రకాల బహుమతులను అందజేశారు. విద్యార్థినులు ఇటువంటి సరికొత్త కార్యక్రమంను మొట్ట మొదట సరిగా చూస్తున్నాం అంటూ ఈ కార్యక్రమం నిర్వహించిన సీతం మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు డా.మజ్జి శశిభూషణ్‌రావు, హాస్టల్ వార్డెన్ కెప్టెన్ సత్యవేణి, సీతం కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మనాభం జంక్షన్లో భారీ వైద్య శిబిరం



పద్మనాభం మార్చి 12 ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో పద్మనాభ జంక్షన్ లో ఉన్న ఆటో స్టాండ్ దగ్గర ఆదివారం పద్మనాభం మండలం ఆర్ఎంపి వైద్యుల అధ్యక్షులు ఆర్.అప్పారావు ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని పద్మనాభం మండలం ఎంపీపీ కే రాంబాబు పద్మనాభ మండల వైసిపి పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విజయనగరంలో ఉన్న శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డా.ఎ.శ్రీరామ మూర్తి హాస్పిటల్, డాక్టర్ల బృందం డా. అక్కెనా బాలనాగ శ్రీకర్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డా.షేక్ సహబీర్ ఆలీ విచ్చేసి వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లకు ఉచితంగా పరీక్షలు జరిపి మందులు ఇచ్చారు. ఈ శిబిరానికి వచ్చిన పేషెంట్లలో అవసరం ఉన్నవారికి ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు పూర్తిగా ఉచితమని అవసరమైన మందులు కొనుక్కోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 250 మంది పేషెంట్లు వైద్య పరీక్షలు నిమిత్తం వచ్చారని తెలిపారు. పద్మనాభ మండలాలు ఎంపీపీ కే రాంబాబు చేతులమీదుగా హాస్పిటల్లో వైద్యానికి అయ్యే ఖర్చులో 50 శాతం ఉచిత రాయితీ ఉన్న కార్డులను పేషంట్లకి పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎక్స్ ఎంపిటిసి జి.పద్మనాభ స్వామి అన్నమయ్య రెడ్డిపల్లి జగదీష్ బి సన్యాసినాయుడు నాయుడు, లాయర్ ఈర్ల ఈశ్వరరావు, ఎస్ ఆదినారాయణ, మరగడ అప్పారావు, తాలాడ నరసింహనాయుడు మండల ఆర్.ఎం.పీ. అధ్యక్షులు ఆర్.అప్పారావు, పద్మనాభం జంక్షన్ డా.కే.ఎస్ నాయుడు, బోని గ్రామ డా.రామనారాయణ ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరగాలి

**తెదేపా పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి**



చింతపల్లి మార్చి 12 ప్రభాతవార్త

నేడు జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆదివారం చింతపల్లి వచ్చిన ఆమె మండల కేంద్రంలో సోమవారం జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరి శీలించారు. ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందిని వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రులంతా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికార పార్టీ వైఫల్యాలను దృష్టిలో ఉంచుకొని దూర దృష్టితో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు రాష్ట్ర పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచం ద్రరావు, ఉపాధ్యక్షుడు మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ ఖాసిం వల్లి, లక్కోజు నాగభూషణం, గోసరెడ్డి సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చింతపల్లి మార్చి 12 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 12సం.లు పూర్తి చేసుకుని 13వసం.లోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు చొక్కకుల వెంకటరావు ఆధ్వర్యంలో 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12సం.లు పూర్తి చేసుకుని 13వసం.లో అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నించడానికి తావు లేకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలన జరుగుతుందని అటువంటి పార్టీలో చోటు ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. పార్టీ నాయకులు పార్టీ బలోపేతానికి కృషిచేసి ఇంకా ఇలాంటి ఆవిర్భావ దినోత్సవం జగన్మోహన్ రెడ్డి పాలనలో జరుపుకోవాలన్నారు. అనంత కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టి సెల్ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య సర్పంచులు అధ్యక్షురాలు దురియా పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సంఘం కార్యక్రమంలో పాల్గొన్న అల్లూరి జిల్లా అధ్యక్షుడు దూనబోయిన రమణ



చింతపల్లి మార్చి 12 ప్రభాతవార్త

విజయవాడలో కాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు చెగొండి హరిరామజోగయ్య అధ్యక్షతన పలు అంశాలపై చర్చించడం జరిగిందని అల్లూరి జిల్లా కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు దూనబోయిన రమణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో ముఖ్యంగా కాపులకు 5% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ సాధించే దిశగా అడుగులు వేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా కాపులకు ఉపయోగపడే సంక్షేమాల కోసం పలువురితో చర్చించమన్నారు. రాబోయే రోజుల్లో కాపు సంఘం మరింత బోలోపేతం కావడానికి నిర్ణయాలు తీసుకున్నారు అని తెలిపారు. ఈ సమావేశంలో కాపు సంక్షేమ శాఖ వైస్ ప్రెసిడెంట్ మలినేడి బాబి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జ్ గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటిలో ఘనంగా వార్షికోత్సవం



ఆనందపురం మార్చి 12 ప్రభాతవార్త

మండలంలోని సొంత్యాం నడింపల్లి సత్యంరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ ఉప కులాధిపతి వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఇంజనీరింగ్ విద్యార్థి కలలు కనాలని, ఆ కలలు సంకల్పం కావాలని, సంకల్పం రూపకల్పన జరగాలని అని పిలుపునిచ్చారు. నైతిక విలువ కలిగిన విద్యా విధానం ఇంజనీరింగ్ అని టెక్నాలజీ నిరంతరాయంగా మారుతోందని దానికి తగ్గట్టుగా విద్యార్థులు మారాలని చెప్పారు. ఇంజనీరింగ్ బ్రాంచి ఏదైనా ఒకటేనని, సామర్థ్యం, నిపుణతగల గలవారు ఏ బ్రాంచైనా, ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ మురుగు దాస్ విద్యార్థులు వివిధ ఐఐటి పొందిన ఇంజనీరింగ్ కళాశాలలో సాధించిన విజయాలను ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థు లకు జ్ఞాపికాలను అందచేశారు. మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సత్యనారాయణ రాజు, సెక్రటరీ ప్రసాద్ రాజు, ట్రెజరర్ కనక రాజు, విభాగ ఆధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మాడుగుల మార్చి12 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మాడుగుల నియోజవర్గంలో ఘనంగా నిర్వహించుకున్నారు. దీనిలో భాగంగా దేవరపల్లి మండలంలోని కలిగోట్ల గ్రామంలో వైసిపి పార్టీ ఆవిర్భావ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని కేక్ కట్ చేశారు. రానున్న రోజులలో పార్టీకి కార్యకర్తలు, అభిమానులు మరింత అండగ ఉండాలని అయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబూ రావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఫేర్వేల్‌డే వేడుకలు



భీమునిపట్నం, మార్చి 12, ప్రభాతవార్త

శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలో నూతన భవనం వద్ద ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు కళాశాల కరస్పాండెంట్, చైర్మన్ బి.నర్సింగ్ రావు ఆధ్వర్యంలో జరిగింది. నర్సింగ్ రావు విద్యార్థు లని ఉద్దేశించి ప్రసంగించారు. కృష్ణ కళాశాలలో నైతికతో కూడినటువంటి విద్య అలాగే ఉన్నతమైనటువంటి రిజల్ట్ ఇవ్వడమే ప్రథమ ధ్యేయంగా నడిపించడం జరుగుతుందని తెలిపారు. ఫేర్వెల్ వేడుకలలో విద్యార్థులు నృత్యాలు, ఆట పాటలతో అలరించారు. కే. సింహాచలం వైస్ ప్రిన్సిపల్, తాతారావు అకాడమిక్ ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, డిగ్రీ ప్రిన్సిపల్ జెసతీష్ కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## టిడీపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావుని గెలిపించాలి

**వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్**



ఆనందపురం మార్చి 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపర్చిన వెంపాడ చిరంజీవిరావును ఓటు వేసి గెలిపించాలని కోరాడ నవీన్ జ్ఞానేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్సీ ప్రసారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు, నిరుద్యోగులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనుక్షణం తపించే విద్యావేత్త, విద్యార్థుల పాలిట ఆధరణ డా.వేపాడ చిరంజీవిరావని వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు 1 వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారం చేయాలన్న తపనతో ఎమ్మెల్సీగా పోటీ చేయుచున్నారని అన్నారు. అర్ధశాస్త్రంలో ఎన్నో మెలుకవులతో కూడిన పుస్తకాన్ని రచించి లక్షా ఏభై వేలకు పైగా కాపీలను విద్యార్థుల పోటీ పరీక్షల కోసం ప్రచురించిన గొప్ప విద్యా సేవకుడు వేపాడ చిరంజీవిరావు అని అన్నారు. పట్టభద్రులమీద మమకారం, వారి సమస్యల పట్ల అవగాహన, ప్రస్తుతం వారికి ఎటువంటి సహకారం అవసరం అని గుర్తించి పరిష్కారం కోసం నిబద్ధతతో అడుగులు వేసే చిరంజీవి రావు లాంటి మంచి వ్యక్తి ఉత్తరాంధ్రకు అవసరమని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని ఓటరులకు విజ్ఞప్తి చేశారు.

## దేశ వ్యాప్తంగా ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసన చేసిన మాజీ వీర సైనికులు

భీమునిపట్నం, మార్చి, 12, ప్రభాతవార్త

ఛలో ఢిల్లీ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఆదివారం భారీ సంఖ్యలో వీర సైనికులు తరలి వచ్చి నిరసన తెలియజేసి ముక్త కంఠంగా వన్ ర్యాంకు ఒన్ పే విషయం సరిచేయాలని, భారత మాతా కీ జేజేలు పలుకుతూ ప్రభుత్వం స్పందించేటట్టు సైనిక ప్రతినిధులు చక్కగా కార్యక్రమం నడిపారని ఆంధ్రప్రదేశ్ హక్కులు పోరాట సమితి పిలుపు మేఱకు వివిధ (ఐ.వి.ఒ అండ్ ఎన్.వి.ఒ) తదితర రాష్ట్ర సంఘాలు వారి వారి బేనర్లతో పాల్గొని నిరసన తెలియ జేయటం జరిగినదని, ఆంధ్రప్రదేశ్ అఖిలపక్ష ఆర్గనైజింగ్ సెక్రటరీ చిల్ల వెంకటరెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికులు హక్కులు పోరాట సమితి జనరల్ సెక్రటరీ కుచ్చులపాటి కుమార్, వై.స్ప్రెసిడెంట్ ఎస్.ఎన్ మూర్తి, ఐ.వి.ఒ ప్రెసిడెంట్ డి షేకన్న(వయస్సు-74) సెక్రటరీ చంద్రారెడ్డి(69) హానరరీ కెప్టెన్ ఉమా మహేశ్వరావు(68) హుస్సేన్ బాషా (67) ఆర్.ఎస్ నాగరాజు(66) హుస్సేన్(63) ఐ.ఎన్.వి.ఒ యొక్క వైస్-ప్రెసిడెంట్ గోవిందరావు, ట్రెజరర్ తిరుపతి రావు, వీరనారి సీతాదేవి (58) ఎన్ గోవింద రాజులు, పి మోహన్ రావు, కోటేశ్వర రావు (69) దేవ సహాయం (65) లక్ష్మణ బాబు (68), శంకర్ రెడ్డి (61) పి.వి రావు (66) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నర్సీపట్నం మార్చి 12 ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ స్థాపించి 13 సంవత్సరాల అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి పార్టీ స్థాపించినప్పటి నుండి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర ద్వారా 3648 కిలో మీటర్లు తిరిగి ప్రజలు కష్టాలు తెలుసుకొని మేనిఫెస్టో ఏర్పాటు చేశారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో అన్ని హామీలు నవరత్నాల పేరుతో అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. సీఎం జగన్మోహన్రెడ్డి సారధ్యంలో మరో 30 ఏళ్లు వైసిపి అధికారంలో ఉంటుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్మన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, తమరాన అప్పల నాయుడు, మాజీ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, కౌన్సిలర్లు, ఎంపిపిలు సర్పంచ్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ



నర్సీపట్నం మార్చి 12ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నర్సీపట్నం పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం నర్సీపట్నంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలతో పాటు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఉండేవారికి తప్పనిసరిగా పాసులు ఉండాలన్నారు. ఆయనతో పాటు ఎస్సై గోవిందరావు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు : ఎస్.పి.సతీష్ కుమార్

పాడేరు, మార్చి12,ప్రభాతవార్త

ఈ నెల 13న జరగనున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు అల్లూరి జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించటానికి అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలిస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు. ఎన్నికల నిర్వహణకు ఐదు వందల మంది పోలీస్ అధికారులను, సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అందులో భాగంగా ఒక అదనపు ఎస్పీ, ఇద్దరు డి.ఎస్పీలు, ఆరుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లుతో పాటు 13 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 48 మంది ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, 85 మంది పోలీస్ కానిస్టేబుల్స్, 15 మంది మహిళా పోలీస్ కానిస్టేబుల్స్, ఎఆర్ నుండి 75 మంది, ఎపిఎస్పీ నుండి 56 మంది సిబ్బందిని నియమించటం జరిగందని, వీరు కాకుండా మరో 200 మంది స్పెషల్ పార్టీ సిబ్బందిని కేటాయించడం జరిగిందని ఎస్పీ వివరించారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్పీ

ఎస్.రాయవరం, మార్చి 12, ప్రభాతవార్త



సోమవారం జరిగే ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ధర్మవరం పోలింగ్ బూత్‌ను నర్సీపట్నం డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సంద ర్భంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈయన వెంట తహశీల్దార్ వై.శ్యామ్ కుమార్, సి.ఐ. నారాయణ రావు, ఎస్.ఐ. ప్రసాద రావు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు అందుబాటులో ఉన్నత విద్య

## - విశ్వవిద్యాలయాలకు ఎన్ఐఆర్ఎఫ్‌లో ర్యాంకింగ్‌లు పెంచేందుకు చర్యలు - ఐఐటిలకు దీటుగా త్రిపుల్ఐటిలు : సిఎం జగన్

**విజయవాడ, మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్యను అందించే దిశలో చర్యలు చేపట్టింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ఆ దిశలో ఏపీ ప్రభుత్వం నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు అడుగులు వేస్తోంది.ఇంజినీరింగ్,వైద్యం,డిగ్రీలతో పాటు పీజీ రంగాల్లో పేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు పలు సంస్కరణలను ఇప్పటికే చేపట్టింది. విశ్వవిద్యాలయాల్లో,వైద్య,ఇంజినీరింగ్ కళాశాలల్లో అనేక సంస్కరణలు చేపట్టింది.ఉన్నత విద్యావస్థలో చేపట్టిన ఈ నూతన సంస్కరణల విషయంలో ఏపీ సీఎం జగన్ దృష్టిని కేం ద్రీకరించి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలను ఇస్తోంది.ఇందులో భాగంగానే ఆయా కోర్సులో నైపుణ్యాభివృద్ధి అంశాలను కీలకంగా చేసింది.దీని వలన విద్యార్థిత్రిపుల్ఐటీలు,పాలిటెక్నిక్,ఐటిఐ సాంకేతిక విదా య్యవస్థలో ప్రభుత్వం పాఠ్యంశాల దగ్గర నుంచి బోధనా విధానాల్లో మార్పులు తీసుకుని వస్తోంది. కళాశాల,విశ్వవిద్యాలయాల చదువులు పూర్తి కాగానే ఉపాధి,ఉద్యోగాలు లభించే దిశలో చర్యలను చేపట్టింది.జాతీయ స్థాయిలో అత్యున్నత విద్యను అందించే దిశలో ఏపీ తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా నిరే ్దశిత వ్యవధిలో ఈ కార్యక్రమాలు చేపట్టింది.సమాచార శాఖ ద్వారా లభించిన వివరాల ఆధారంగా గమనిస్తే ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి స్వయం పర్యవేక్షణ చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలపై సీఎం జగన్ కీలక మార్గదర్శకాలు,ఆదేశాలు జారీ చేస్తున్నారు..దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రా ష్ట్ర యూనివర్శిటీలుండాలన్నారు.ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా,అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యాచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలనా న్నరు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు.కాకినాడ,అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ.పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కుడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 19వ స్థానంలోను,ఎస్వీ విశ్వవిద్యాలయం 38వ స్థానంలో ఉన్నాయన్నారు.రాబోయే రెండేళ్ళలో వీటి ర్యాంకులను అనుహ్యంగా వృద్ధి చేయాలన్నారు.అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉత్తమస్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్ధతులను అధ్యయనం చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు,బోధనా పద్ధతు,బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సిన పద్ధతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిబ ఉన ఓన వారినే యూనివర్శిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలన్నారు.ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రి క్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్ధతులను రూపొందించాలన్నారు.విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్శిటీల పద్ధతులను,విధానాలను కుడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్శిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలన్నారు.బోధనతో పాటు,కోర్శులకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ట్రిపుల్ ఐటీలపై సీఎం జగన్ ఇదే సమావేశంలో సమీక్షను నిర్వహిస్తూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్థులున్నారన్నారు.శ్రీకాకుళం,ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హాయంలో త్రీపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లుకు పైగా నిధులను మళ్ళించారు.మళ్ళీ ట్రిపుల్ ఐటీలు మెరుగుపడాలన్నారు.ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు.దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు.ట్రీపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్శులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కోర్సు లు అత్యుత్తమంగా ఉండాలన్నారు.ఇంజినీరింగ్ కోర్సు లను కుడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించే విధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికిల్ కాలేజీలు మా త్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికిల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన మెడికల్ సీట్లు సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు.ఆ కాలేజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలు పాటించాలనా న్నరు.ఆ కాలేజీల్లో 70శాతం సీట్ల కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు.సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.అంతేకాకుండా ప్రతి కాలేజీ కుడా స్వయం సమృద్ధితో నడుస్తుందన్నారు.దీంతో నిర్వహణ ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. విద్యాసంవత్స రం నుంచి నూతన మార్పులు ఉన్నత విద్యావ్యవస్థలో అందుబాటులోకి రానున్నాయి..విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లుతో ఖర్చు చేస్తున్నామన్నారు.అందుకోసం పెద్ద ఎత్తున నాడు,నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.ఈ సంస్థలన్నింటిని అత్యుత్తమంగా నడుపుకునేలా చక్కటి విధానాలను తీసుకునిరావాలన్నారు.వీటన్నింటిపైనా అధికారులు,మూడు,నాలుగు సార్లు విధానాలను రూపొందించాలన్నారు.అదే విధంగా సంస్కరణలు తీసుకురావాలన్నారు.ఆ మేరకు అవసరమైన బిల్లులను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలన్నారు.ఇంకా గ్రామ సచివాలయాల సిబ్బందికి ఇచ్చే శిక్షణను ట్రీపుల్ ఐటీలతో కలిసి నిర్వహించాలన్నారు.ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలకు కుడా త్రీపుల్ ఐటీలు నిర్వహించాలన్నారు.పాఠశాల విద్యలో కేంద్ర సిలబస్‌ను ప్రవేశపెట్టాలనుకుంటున్నామనే విషయంలో అందరికి అవగాహన రావాలన్నారు.పాఠశాల,ఉన్నత పాఠశాలల విద్యా అనంతరం మన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించడానికి మనం నిర్ణయం దోహదం చేస్తోందన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద మనం పాఠశాలల్లో తీసుకుని వచ్చిన మార్పుపైన అందరికి అవగాహన కలుగజేయాల్సి ఉందన్నారు.పాఠశాలలు గతంలో ఏలా ఉన్నాయనే విషయంలో ఫోటోలు చూపించాలన్నారు.మొదటి విడుత నాడు,నేడు కార్యక్రమం ద్వారా ఏర్పడిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రెండవ విడుత పనుల్లో నాణ్యత కన్పించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అన్ని విధాలుగా స్థిరంగా ఉందన్నారు.విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు.ప్రతి పాఠశాలల్లో రీపొజిషన్ చేయాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నిష్పత్తిని కచ్చితంగా పాటించాలన్నారు.విద్యార్థులసంఖ్యకు తగినట్టుగా టీచర్లను నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు.అలా ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు బోధన సులభతరమవుతుందన్నారు.అంతే కాకుండా విద్యార్థులకు పాఠ్యంశాలపై పట్టు ఏర్పడుతుందన్నారు.అందువలనే మనం పాఠశాలల్లో బోధన మెరుగుపడాలంటే ఉపాధ్యాయుల,విద్యార్థుల సంఖ్యపైన దృష్టి పెట్టాలన్నారు.ఏయే పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారన్న దానిపై మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలన్ని అందమైన ఆకృత్తుల్లో ,రంగులతో ఆకర్షణీయంగా ఉండాలని.ఇవి మా బడులంటూ విద్యార్థులు గర్వపడే విధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.



# అందరి చూపు 'ఆస్కార్' వైపే

≫ చిత్రబృందం అమెరికాకు బయలుదేరి వెళ్లారు. నటులు జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, దర్శకుడు రాజమౌళి, సంగీతదర్శకుడు కీరవాణి ఇతర నిర్మాతల బృందం కూడా ఆస్కార్ వేడుకల్లో పాల్గొనేందుకు తరలివెళ్లింది. అంతేకాకుండా ఈ వేడుకల్లోనే ఆంగ్లభాషతోపాటు విదేశీ భాషలకు ఉత్తమ చిత్రాలు, ఉత్తమ దర్శకులు, ఉత్తమ సాంకేతిక విలువల కోణం నుంచి అవార్డులను బహూకరించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హాలివుడ్ బాలివుడ్ నటీమణులు అందరూ అక్కడకు చేరుకున్నారు. 95వ అకాడమీ అవార్డుల్లో ఈసారి భారత్‌వైపునుంచి ఎక్కువ ఆశిస్తున్నారు. భారత చలనచిత్రరంగానికి చెందినప్రముఖులందరూ కూడా ఆస్కార్ ఆహ్వానాలమేరకు అమెరికా పయనం కట్టారు. ఇపుడు ఆస్కార్ గోల్డెన్ అవార్డు ఎవరికి దక్కుతుందన్న ఉత్కంఠ అన్నివర్గాల్లోను నెలకొంది. ప్రత్యేకించి ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటునాటు పాటపై అందరికీ ఆసక్తి పెరిగింది.

**కోట్లల్లో బెట్టింగ్..!**

భారత్‌నుంచి ఆస్కార్‌బరిలో నిలిచిన ఆర్ఆర్ఆర్‌పై కోట్ల రూపాయల్లో బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్, ముంబయి నగరాల్లో మకాంవేసిన బుకీలు, బెస్ట్ ఒరిజినల్‌సాంగ్‌కు నామినేట్ అయిన నాటు నాటు పాటకు ఆస్కార్‌వస్తుందా లేదా అంటూ బెట్టింగ్ వేస్తున్నారు. బెట్టింగ్ వ్యవహారం మొత్తం ఆన్‌లైన్ లోనే నడిపిస్తున్నారు. 1:4 నిష్పత్తితో నడుస్తున్న ఈ బెట్టింగ్‌లో కోట్లరూపాయలు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. సామాన్యులతోపాటు టాలివుడ్‌కు చెందిన పలువురు నిర్మాతలు టెక్నీషియన్స్ కూడా బెట్టింగ్‌లో పాల్గొంటున్నారు. తొలిసారి ఒక తెలుగుసినిమా ఆస్కార్ బరిలో నిలవడంతో టాలివుడ్‌ప్రేక్షకులంతా ఈ వేడుకకోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. సోషల్‌మీడియాలో ఎక్కడ చూసినా ఆర్ఆర్ఆర్ నాటు నాటుపాటగురించే చర్చనడుస్తోంది. బెస్ట్ ఒరిజినల్‌సాంగ్ విభాగంలో మరో నాలుగుపాటలతోపోటీపడు తున్న నాటునాటుకి ఆస్కార్‌వస్తుందా రాదా అన్న ఉత్కంఠ అభిమానుల్లో పెరిగిపోతోంది.

**అవార్డుల కేటగిరీలు**

ఆస్కార్ అవార్డుల్లో 23 విభాగాల్లో విజేతలనుప్రకటించి అవార్డులు ఇస్తారు. భారత్‌నుంచి మూడు విబాగాల్లో నామినేషన్స్ లభించాయి. బెస్ట్ ఒరిజినల్ సాంగ్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్‌ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్‌లకు నామినేషన్స్ లభించాయి. ఈ మూడు విభాగాల్లోను అవార్డులు రావాలనే సినీప్రేమికులు కోరుతున్నారు. పాటలకేటగిరీలో నాటునాటు పాటకు ఆస్కార్ వచ్చేఅవకాశం పుష్కలంగా ఉంది. ఆస్కార్ వేడుకల్లో కొన్ని కీలకమార్పులు కూడాచేసారని, అతిథులకు స్వాగతం రెడ్‌కార్పెట్‌పై కాకుండా విడిగా ఉంటుంది. షాంపైన్ పేరుకుమాత్రమే రెడ్‌కార్పెట్‌కానీ రంగుమాత్రం అదికాకుండా షాంపైన్‌కలర్‌కు మార్చారు. ఈ రెడ్‌కార్పెట్‌ను తొలిసారి మారుస్తున్నారు. 50వేల చదరపు అడుగులు ఉండే ఈ కార్పెట్ ధర 24వేల 700 డాలర్లు. అంటే ఏర్పాటుకు 600 గంటలు సమయం పట్టిందని సమాచారం. 60 ఏళ్లుగా కొనసాగిస్తున్న ఈ విధానానికి తొలిసారిగా స్వస్తిచెప్పారు. ఈసారి అవార్డులకోసం 56.6 మిలియన్ డాలర్లు వ్యయంచేస్తున్నారు. మనకరెన్సీలో అక్షరాలా 463.92 లక్షలకుపైబడి ఉంటుంది. కార్పెట్‌వద్ద ఓ నటివేసుకునే రడెస్ ఖరీదే పదిమిలియన్ డాలర్లు ఉంటుందని చెపుతున్నారు. ఇక ఆస్కార్ ఈవెంట్‌లో ఏదైనా యాడ్ ఇవ్వాలి అనుకుంటే 30 సెకన్లుకుగాను రెండుమిలియన్ డాలర్లుచెల్లించాలి. ఆస్కార్ వేడుకలకు హోస్ట్‌గా ఈసారి అమెరికన్ కమెడియన్ జిమ్మీ కిమ్మెల్ వ్యవహరిస్తున్నాడు.

# రూ.2 వేలకు పడిపోయిన పత్తి ధర

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** మార్కెట్‌లో పత్తి ధరలు పడిపోయి రైతన్నల పరిస్థితి దయనీయంగా తయారైంది. గత యేడాది క్వింటాలు పత్తి ధర 9,500 రూపాయలు ఉండగా ఈ ఏడాది ఏకంగా 7,500 రూపాయలకు పడిపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పత్తి క్రయ విక్రయాలకు ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న రాష్ట్రంలోని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంట కొనుగోళ్లు ర ప్రారంభమైనప్పటి నుండి రైతులు పలు సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తోంది. కమిషన్ కోసం ఏజెంట్లు పట్టుపడుతూ తమ ద్వారానే పత్తి క్రయవిక్రయాలు జరగాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రైతులు భారీగా నష్టపోతున్నారు. అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంతో పత్తి కొనుగోళ్లలో వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లదే ఇష్టారాజ్యంగా కొనసాగుతోందనే విమర్శలు ఉన్నాయి.

# ఆత్మీయ సమ్మేళనాలను 2 నెలల్లోపు పూర్తి చేయండి

## జిల్లా పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 12:** భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత బలోపేతం చేస్తూ 60లక్షల పార్టీ శ్రేణులను మరింత చైతన్యపరిచేలా విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సూచనల మేరకు పార్టీ కొన్ని కార్యక్రమాలను స్థూలంగా రూపొందించింది. ప్రజాప్రతినిధులు వీలైనంత వరకు ప్రజల్లోనే ఉండాలన్న ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణ చేపట్టాలని నిర్ణయించినట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. పార్టీలో పనిచేసే కింది స్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ప్రజాప్రతినిధులు,రాష్ట్ర స్థాయి నాయకులందరి మధ్య ఒక ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.

ఈ మేరకు ఆదివారంనాడు జిల్లా పార్టీ అధ్యక్షులు,జనరల్ సెక్రెటరీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని, వారితో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని,ఇందుకు ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సూచన చేశారు. ప్రతీ పది గ్రామాలను యూనిట్‌గా తీసుకొని ఎమ్మెల్యేలు పార్టీ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పట్టణాల్లో ఒక్కో పట్టణానికి లేదా పట్టణాల్లోని డివిజన్లను కలుపుకుని ఈ సమ్మేళనాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమ్మేళనాల్లో స్థానిక ఎంపీలు, ఎమ్మెల్సీ లను,ఎమ్మెల్యేలను,కార్పొరేషన్ చైర్మన్లను డిసిసిబి,డిసిఎంఎస్ తదితర పార్టీ ముఖ్యులను కలుపుకొని పోవాలని, ఈ ఆత్మీయ సమ్మేళనాలను రెండు నెలల్లోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఏప్రిల్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఈ ఆత్మీయ సమ్మేళన నిర్వహణ పూర్తి కావాలని పేర్కొన్నారు.

ఆ దిశగా జిల్లా అధ్యక్షులు తమ పరిధిలోని అన్ని గ్రామాలను కవర్ చేసేలా,10 గ్రామాలకు ఒక యూనిట్లుగా విభజించి ఆయా యూనిట్లలో జరిగే ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించిన సంపూర్ణమైన షెడ్యూల్(క్యాలండర్) పార్టీకి వెంటనే అందించాలని తెలిపారు. ఏ రోజు ఏఏ యూనిట్‌లో ఎక్కడ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నారో తేదీలతో సహా పార్టీ వివరాలు అందించాలని తెలిపారు.

వీటితో పాటు జిల్లా పార్టీ కార్యాలయాలు అన్నింటినీ ప్రారంభించుకోవాలని, ఈ కార్యక్రమం కూడా ఏప్రిల్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి పూర్తి కావాలని తెలిపారు. దీనికి సంబంధించన షెడ్యూల్ వెంటనే సిద్దం చేయాలని, ఈ విషయంలలో పార్టీతో సమన్వయం చేసుకొని,కార్యాలయాల ప్రారంభోత్స వ తేదీలను నిర్ణయించాలని తెలిపారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని, ఈ దిశగా జయంతి ఉత్స వాల కార్యక్రమాలను రూపొందించుకోవాలని సూచించారు. దేశంలోని అతిపెద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, మరోవైపు పరిపాలన ఆత్మగౌరవ చిహ్నాం అయిన నూతన సచివాలయానికి సైతం బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టామని తెలిపారు. దళితబంధు కార్యక్రమాన్ని ప్రారంభించి విజయవంతంగా ముందుకు తీసుకుపోతున్నామన్నారు.

దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా అంబేద్కర్ వారసత్వాన్ని స్ఫూర్తిని ఇంత గొప్పగా గౌరవించుకోలేదు. జూన్ 1న అమరవీరుల స్థూపం ఆవిష్కరణ నేపథ్యంలో విస్తృతంగా పలు కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు 2023-24 విద్య సంవత్స రం జూన్ నెల నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.

పార్టీ విద్యార్థి విభాగ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాల్సి ఉంటుంది. పార్టీ విద్యార్థి విభాగం నూతన కమిటీలను వేసుకోవడం, ఇంటర్మీడియట్, డిగ్రీ,ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్య కాలేజీల్లో నూతన విద్యార్థులకు స్వాగత సభల పేరుతో కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25నాడు నియోజకవర్గాల వారీగా పార్టీ ప్రతినిధుల సమావేశాలను నిర్వహించుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నేపథ్యంలో ఏప్రిల్ 25న పార్టీ జెండాల ఆవిష్కరణ అనంతరం నియోజకవర్గ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజాప్రతినిధుల సభ నిర్వహించాలని సూచించారు.

టెలికాన్ఫరెన్స్ లో పేర్కొన్న అంశాలను పార్టీ ఇచ్చిన కార్యాచరణపై ఈ వారంలోనే నేరుగా పార్టీ కార్యాలయంలో సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశం నాటికి ఆదివారం చర్చించిన కార్యక్రమాలపైన ఒక స్థూలమైన ప్రణాళికను సిద్ధం చేసుకొని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా అందరం కలిసికట్టుగా పనిచేయాలని కెటిఆర్ పిలునిచ్చారు.

# ఎస్‌బిఐలో మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఎస్‌బిఐలో మహిళా దినోత్స వం జరిగింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు క్విజ్‌లను నిర్వహించింది. ఉత్తమమైన మహిళలకు పురస్కారాలను అందచేశారు. ప్రతిభావంతులైన బాలికలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ అధ్యక్షులు నూపుర్‌జింగన్ పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు జస్టిస్ డాక్టర్ చిల్లకూరు సుమలత ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం అమిత్ జింగ్రాన్, జిఎం మంజుశర్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాజయ్యకు షాక్

## మహిళా సర్పంచ్ లైంగిక వేధింపుల ఆరోపణలపై విచారణకు మహిళా కమిషన్ ఆదేశం

**హైదరాబాద్, మార్చి 12. ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ బిఆర్ఎస్ ఎంఎల్ఎ డాక్టర్ తాటికొండ రాజయ్యపై అదే పార్టీకి చెందిన జానకీపురం మహిళా సర్పంచ్ నవ్య చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలపై రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై సుమోటోగా విచారణకు స్వీకరించిన మహిళా కమిషన్ దీనిపై సమగ్రంగా విచారణ జరిపి తమకు నివేదిక ఇవ్వాలని ఛైర్‌పర్స న్ సునీతా లక్ష్మారెడ్డి డిజిపి అంజనీ కుమార్‌ను ఆదేశించారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా సునీతా లక్ష్మారెడ్డి వెల్లడించారు. తనను ఎంఎల్ఎ రాజయ్య లైంగికంగా వేధిస్తున్నారని సర్పంచ్ నవ్య శనివారం ఆరోపణలు చేయగా ఆదివారం రాజయ్య సర్పంచ్ ఇంటికివెళ్లి తన ప్రవర్తన వల్ల ఇబ్బంది కలిగివుంటే క్షమాపణలు చెబుతున్నట్లు చెప్పడం గమనార్హం. ఈ క్రమంలో దీనిపై పోలీసు శాఖ విచారణ ఏ విధంగా వుంటుందనేది ఆసక్తిగా మారింది.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వండి

## ఇంకా 6 జిల్లాల్లో ఫిబ్రవరి వేతనాలే అందలేదు

## ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ ప్రతి నెలా 1వ తేదిన వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. మార్చి 13వ తేది వచ్చినా ఇంకా 6 జిల్లాల్లోని ఉద్యోగులకు ఫిబ్రవరి వేతనాలు ఇవ్వలేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఉద్యోగుల వేతనాలతోపాటు పెన్షనర్లకు పెన్షన్లు కూడా ఇవ్వలేదన్నారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేదన్నారు. గత మూడు నెలలుగా ఎయిడెడ్ టీచర్లకు జీతాలు లేవన్నారు. వెంటనే ఉద్యోగులందరికీ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జనగామ, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్స్, కేజీబీవీ సిబ్బందికి వేతనాలు జమకాలేదన్నారు. గత 5 నెలలుగా పీఆర్‌సీ బకాయిలు, ఇతర సప్లిమెంటరీ బిల్లులు ఏవీ మంజూరు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల కోసం ఉపాధ్యాయులకు నగదు, మద్యం పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురిచేస్తున్న అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. బీజేపీ మరియు పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థుల పక్షాన వారి మనుషులు ఓటర్లకు మద్యం బాటిళ్లు, రూ. 2000 నుంచి రూ. 5000 వరకు నగదు బదలీ చేస్తూ ఓట్లు వేయమని కోరుతున్నారని ఫిర్యాదు చేశారు. కేజీబీవీ, గురుకుల ఉపాధ్యాయులకు ఇరువురు అభ్యర్థులు నగదు పంపిణీ చేయబోగా పలువురు ఉపాధ్యాయులు తిరస్కరించారని వారు తెలిపారు. అనైతికంగా వ్యవహరిస్తున్న అభ్యర్థులను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

# రూ.11 వేల కోట్ల నష్టాల్లో ప్రగతి చక్రాలు



## త్వరలో 1,360 ఎలక్ట్రిక్ బస్సులు అద్దెకు

## మొక్కుబడిగా కొత్త బస్సుల కొనుగోలు

## సర్వీసుల రద్దు, తగ్గిన ప్రయాణికులు

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) నష్టాలు 11 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. సంస్థలో బస్సు ల సంఖ్య తగ్గిపోవడంతో, డిపో లను మూసివేస్తూ, మరోపక్క సమయానికి బస్సు లు నపడక, సర్వీసుల్లో కోత పెడుతూ, ఆదాయం వచ్చే రూట్లను నిర్లక్ష్యం చేస్తుండటం వంటి కారణాలతో ప్రయాణీకులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ఆర్టీసీ బస్సు ల్లో ప్రయాణీకుల సంఖ్య తగ్గిపోతూ నష్టాలు మూటకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతీ రోజూ 1.77 కోట్ల రూపాయల మేర నష్టం వస్తోంది. మరోపక్క ప్రభుత్వ ఆర్థిక సాయంలో కూడా కోత పడుతోంది. 2022-23 ఆర్థిక సంవత్స రంలో బడ్జెట్‌లో 1,500 కోట్ల రూపాయలను ఆర్టీసీకి కేటాయించినా, కేవలం 600 కోట్ల రూపాయలు కూడా విడుదల చేయలేదు. ఈ విధంగా కోత పెడుతూనే 2023-24 సంవత్స రంలో కూడా మళ్లీ 1,500 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయింపులు జరపడం పట్ల సంస్థ కార్మికుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క ఆర్టీసీకి ఆర్థిక సహాయం చేయకపోగా, వాహనాలపై పన్ను, డీజిల్‌పై వ్యాట్‌ను ముక్కుపిండి మరీ వసూలు చేస్తోంది. అంతేకాకుండా సంస్థకు చెల్లించాల్సి న కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయడం లేదు. కాగా ఆర్టీసీలో ఇప్పటికే విలువైన స్థలాలను ప్రైవేటు పరం చేసిన యాజమాన్యం, వర్క్‌షాపులు, మెకానికల్, క్లీనింగ్ వంటి వాటిని ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేసింది. రూట్లను కూడా ప్రైవేటుకు ఇవ్వాలని గతంలోనే నిర్ణయం తీసుకుంది. తాజాగా కొత్త విద్యుత్ బస్సు లను పెద్ద ఎత్తున అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా త్వరలో అద్దెకు 1,360 ఎలక్ట్రిక్ బస్సు లను నడపనుంది. మరోపక్క బస్సు లను తగ్గిపోతూ కాలం చెల్లిన బస్సు ల స్థానంలో కొత్త వాటిని కొనుగోలు చేయడం లేదు. అద్దె బస్సు లకే ప్రాధాన్యతన నిస్తోందని కార్మికుల్లో సైతం అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

మరోపక్క హైదరాబాద్‌లో అయితే డీజిల్ బస్సు లకు స్వస్తి చెప్పి నగరమంతా అద్దె ప్రాతిపదికన ఎలక్ట్రిక్ బస్సు లను నడపాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. అద్దె బస్సు ల వల్ల కొత్తగా నియామకాలు చేపట్టాల్సి న పని ఉండదు. ఈ విధంగా తీసుకున్న బస్సు లకు అద్దె చెల్లిస్తూనే వాటి నిర్వహణ ఖర్చులను సంస్థ భరిస్తుంది. మోటారు వాహనాల పన్ను, బీమా ప్రీమియం వంటి వాటిని చెల్లిస్తోంది. ఈ విధంగా నాలుగేళ్ల క్రితం అద్దె బస్సు ల నిర్వహణకు సంస్థ 1,066 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇక బీమా ప్రీమియం, ఎంవీ టాక్స్ రూపంలో 2019లో మరో 430 కోట్ల రూపాయల వరకూ చెల్లించింది. ఉన్న వారిపైనే పని వత్తిడి పెంచుతూ వారంతలో వారే పదవీ విరమణకు దరఖాస్తు చేసుకునే పరిస్థితికి తీసుకువెళుతుందనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గత కొన్నేళ్లుగా కొత్త బస్సు ల కొనుగోళ్లు మొక్కుబడిగానే ఉన్నాయి.

మోటారు వాహన చట్టం ప్రకారం 12 లక్షల కిలోమీటర్లు తిరిగిన లేదా 15 ఏళ్లు పూర్తయిన బస్సు లు కాలం చెల్లినవాటి కింద పరిగణించి వాటిని పక్కన పెట్టాల్సి ఉంది. అయితే ఆర్టీసీలో 17 లక్షల కిలోమీటర్లు తిరిగిన వాటిని ఇంకా దూర ప్రాంతాలకు సైతం నడుపుతూనే ఉంది. ప్రస్తుతం 15 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగిన 424 బస్సు లు, 16 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగినవి 338 బస్సు లు, 17 లక్షల కిలోమీటర్లకు పైగా తిరిగినవి 331 బస్సు లు ఉండగా, వాటిని ఇంకా రోడ్లు మీద నడుపుతూనే ఉంది. వీటితోపాటు, 15 ఏళ్లకు పైగా నడిని బస్సు లు 2 వేల వరకూ ఉన్నాయి. ప్రైవేటు బస్సు లు విషయానికి వస్తే సంస్థలో 9,092 బస్సు లు ఉండగా వీటిలో 6,047 మాత్రమే సొంతవి ఉన్నాయి. మిగిలినవన్నీ ప్రైవేటు బస్సు లే కావడం గమ నార్హం. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లో 3,600 బస్సు లతో రోజూ 33 లక్షల మంది ప్రయాణీకులతో కళకళాడే ఆర్టీసీ ప్రస్తుతం 2,600 బస్సు లకే పరిమితం చేశారు. దీంతో ప్రయాణీకుల సంఖ్య 21 లక్షల మందికి పడిపోయింది. డిపోల మూసివేత విషయానికి వస్తే హైదరాబాద్‌లోని రాణిగంజ్, ముషీరాబాద్‌కు చెందిన రెండు డిపోలను ఇతర డిపోల్లో కలిపివేయడంతో రాష్ట్రంలో మూసివేసిన డిపోల సంఖ్య 96కు చేరుకుంది. ఈ విధంగా ఆర్టీసీ నష్టాల ఊబిలో కూరుకుపోతోందనే ఆందోళన సంస్థ కార్మికుల్లో వ్యక్తమవుతున్నాయి.




'ఆస్కార్' ప్రీఈవెంట్‌లో 'యంగ్‌టైగర్'ఎన్టీఆర్.



లాస్‌ఏంజిల్స్‌లో అభిమానులతో గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్

## 14న నాని దసరా. ట్రైలర్ విడుదల

నాచురల్‌స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కీర్తసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్ అపీలింగ్ ప్రమోషనల్



మెటీరియల్‌తో ఈచిత్రం భారీ అంచనాలను పెంచేసింది.. టీజర్, పాటలు సెన్సేషన్ క్రియేట్ చేశాయి.. తాజాగా మేకర్స్ ఈచిత్రం ట్రైలర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. మార్చి 14న ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీక్షిత్‌శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ తదితరులు నటిస్తున్నారు. ఈనెల 30న ఈచిత్రం పాన్‌ఇండియస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'భారీతారాగణం' ట్రైలర్ లాంచ్

బివిఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై సదన్, దీపికారెడ్డి, రేఖ నిరోష, నటీనటులుగా శేఖర్ ముత్యాల దర్శకత్వంలో బివిరెడ్డి నిర్మించిన చిత్రం భారీ తారాగణం.. ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించింది.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని





విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి, కమెడియన్ ఆలీ పాల్గొన్నారు.. ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దర్శకుడుశేఖర్, నిర్మాత బివి రెడ్డి మంచి కంటెంట్ ఉన్న కథనుసెలక్ట్ చేసుకుని చాలాబాగా తెరకెక్కించారన్నారు.. ఈసినిమాకు సుక్కు అద్భుతమైన సంగీతం అందించారని అన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలి పారు. ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి మాట్లాడుతూ, ఆలీగారు ఈచిత్రంలో చాలా చక్కగా నటించారన్నారు. ఈ చిత్రం విడుదల తర్వా త దర్శక, నిర్మాతలకు మంచి పేరొస్తుందని అన్నారు.. కమెడియన్ ఆలీ మాట్లాడుతూ,. ఈచిత్రం మేకర్స్‌కు బిగ్ హిట్ అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రంలో మా అన్న తమ్ముడు సదన్ హీరోగా చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నా రు. కార్యక్రమంలో నిర్మాత బివిరెడ్డి, చిత్ర దర్శకుడు శేకర్ ముత్యాల,హీరో సదన్, హీరోయిన్లు తదితరులు పాల్గొన్నారు.

## 'కల్యాణమస్తు' నుంచి మరో లిరికల్ సాంగ్



ఎస్ఎంఎస్ క్రియేషన్స్‌న పతాకంపై శేఖర్ వర్మ, వైభవి జంటగా ఓ సాయి దర్శకత్వంలో బోయపాటి రఘు బాబు నిర్మించిన చిత్రం కల్యాణమస్తు.. ఈసినిమా నుంచి ఇంతకు ముందు విడుదల చేసిన ముక్కు పుడక లిరికల్ సాంగ్‌కు మంచి స్పంద న వచ్చింది. ప్రేక్షకులు ఆ పాటను మరువక ముందే తాజాగా ఏమైందో.. ఏమైందో అని సాగే మరో మంచి లిరికల్ సాంగ్‌ను విడుదల చేసింది యూనిట్.. ఈ పాటకు లిరిసిస్ట్ అలరాజు చక్కటి లిరిక్స్ అందిం చారు.. చిత్ర నిర్మాత బోయపాటి రఘుబాబు మాట్లా డుతూ, ఈసినిమా నుంచి ఇంతకు ముందు మేం విడుదల చేసిన పాటలకు మంచి స్పందన వచ్చిం దన్నారు. ఇందులో హీరోహీరోయిన్లు పోటీపడి మరీ నటించారన్నారు.. అందరి సహకారంతో సినిమా బాగా వచ్చిందన్నారు. త్వరలో విడుదల చేస్తామన్నారు.

## పిసి ఈవెంట్‌లో గ్లోబల్‌స్టార్ జంట సందడి

ఆస్కార్.. ఈవెంట్‌లో పాల్గొనేందుకు మెగా పవర్‌స్టార్, గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ ఆసక్తిగా వెయిట్ చేస్తన్నారు. అదే సమయంలో పలు ఈవెంట్స్‌లో ప్రత్యేకంగా పాల్గొంటున్న సంగతి తెలిసిందే.. లాస్ ఏంజిల్స్‌లోని పార మౌంట్ పిక్చర్స్ స్టూడియోలో ప్రియాంక చోప్రా హోస్ట్ చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రామ్‌చరణ్ పాల్గొ న్నారు. దక్షిణాసియాకి చెందిన చిత్రాలు ఆస్కార్‌కు నామినేట్ అయిన నందర్భంగా పారమౌంట్ సంస్థ ఈ పార్టీ ఇచ్చింది.. ఈ కార్యక్రమంలో దక్షిణాసియాకు చెందిన నటు లు, నిపుణులు, ఆస్కార్ నామినీస్, ఇతర సెలబ్రిటీలు పాల్గొన్నారు.



రామ్‌చరణ్‌తో పాటు ఆయన సతీమణి ఉపాసన కొణిదెల కూడ ఈవెంట్‌కు హాజరయ్యారు.. ఈసందర్భంగా ప్రియాంకకు ఉపాసన తన సోషల్‌మీడియా అకౌంట్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. మాకు అండగా నిలిచేందుకు వచ్చిన ప్రియాంకకు కృతజ్ఞతలు అని తెలిపారు. తన భర్త రామ్‌చరణ్ ప్రియాంక చోప్రతాతో కలిసి ఉన్న ఫొటోలను ఆమె షేర్ చేశారు.. వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నప్పటికీ రామ్‌చరణ్ పార్టీ సమయాన్ని కేటాయించి హాజరయ్యాడు. అంజుల ఆచార్య, కలింగ్, కుమైఔల్ నంజైని, కల్‌పెన్, అజీజ్ అన్సారీ, బెలా బజ్రియా, రాధికా జోన్స్, జోసెఫ్ పటేల్, శ్రుతి గంగూలీ, అనితా చటర్జీ తదితరులు పాల్గొన్నారు.


## 'మీటర్' నుంచి లిరికల్ సాంగ్ రెడీ

హీరోగా ప్రత్యేక టాలెంట్‌ను సంతరించుకున్నారు కిరణ్ అబ్బవరం.. ఇటీవల వినరోభాగ్యము విష్ణుకథ తో విజయం అందుకున్నారు.. ఇపుడు హీరోగా చేసుత్ను పక్కామాస్ మూవీ మీటర్.. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చిరంజీవి, హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమేష్ కాదూరి ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రం ప్రమోషన్స్ వేగాన్ని పెంచారు.. టీజర్‌కు ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈచిత్రంలోని చమక్ చమక్ పోరి అనే మాస్ లిరికల్ పాటను తొలి లిరికల్ సాంగ్‌గా ఈనెల 15న విడుదల చేస్తున్నారు. . ఈ



పాటలో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ అతుల్య రవి మాస్ డ్యాన్స్‌ను చూడబోతున్నారు. సాయి కార్తీక్ సంగీతం అందిస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో నిర్మిస్తున్న మాస్‌ఎంటర్‌టైనర్ అన్నారు. ఆయనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ దర్శకుడు ఈచిత్రాన్ని తీర్చిదిద్దారన్నారు. ఈచిత్రంలో కిరణ్ అబ్బవరం పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్‌గా నటిస్తున్నారు.

## గీత్ ఆనంద్..'గేమ్ ఆన్'



గీత్ ఆనంద్, నేహాసోలంకి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం గేమ్ స్టార్ట్.. కస్తూరి క్రియేషన్స్ ప్రొడక్షన్, గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి నిర్మిస్తున్నారు. రిచో రిచ్ అనే ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. నిర్మాత మాట్లాడుతూ, టీజర్‌కు ఇప్పటికే మంచి స్పందన వచ్చిందన్నారు. తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని ఎంకరేజ్ చేస్తారన్నారు.. అందరూ ఎంతోకష్టపడి టీం వర్క్‌చేశారన్నారు. ఇన్‌టెన్స్ క్యారెక్టర్స్ మధ్య జరిగే ఎమోషనల్ జర్నీ మూవీ అన్నారు. హీరో ఒక లూజర్‌గా తన లైఫ్‌లో మిగిలిపోతున్న టైమ్‌లో తన లైఫ్‌లో ఒక గేమ్ స్టార్ట్ అవుతుంది. తనని ఆ గేమ్ ఏ లెవల్‌కు తీసుకెళుతుందనేది కథ అన్నారు. ఈసినిమాచూసిన ప్రతిఒక్కరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు, నటీనటులు, టెక్నీషియన్లు చాలా చక్కగా సపోర్ట్‌చేశారన్నారు. త్వరలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామన్నారు.. దర్శకుడు దయానంద్ మాట్లాడుతూ, రొటీన్ సినిమాలకు భిన్నంగా ఉంటుందన్నారు. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్, అన్నిరకాల ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటాయన్నారు.

## సహజంగా, అందంగా, ఆకట్టుకునేలా..

యువ హీరో నాగశౌర్య, దర్శకుడుశ్రీనివాస్ అవసరాల కాంబినేషన్‌లో హ్యాట్రిక్ ఫిల్మ్‌గా రాబోతున్న చిత్రం పలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి, పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తోంది.. ఈచిత్రంలో మాళవికనాయర్ హీరోయిన్.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. ఈచిత్రం ఈనెల 17న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు యువహీరో అడివి శేష్, ప్రముఖ నిర్మాతలు అశ్వనీదత్, సునీల్ నారంగ్, రవిశంకర్, దామోదర ప్రసాద్, కోన వెంకట్, దర్శకుడు బాబీ కొల్లి, మారుతి, నందినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అడివి శేష్ మాట్లాడుతూ, ట్రైలర్ చూస్తుంటా సినిమాపై ఆసక్తి




పెరుగుతోందన్నారు. హీరోహీరోయిన్ల జోడీ బాగుందన్నారు. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అశ్వనీదత్‌మాట్లాడుతూ, ఈచిత్రం కచ్చితంగా సూపర్‌హిట్ అవుతుందన్నారు..కల్యాణ్‌మాలిక్ సహా టీంకు అభినందనలు అని అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీని వాస్ అవసరాల మాట్లాడారు. నాగశౌర్య అద్భుతమైన నటుడు అనిఅన్నారు..1960 నాటి నాకిష్టమైన పాటను ఇందులోరీమిక్స్ చేశామన్నారు..టీం అందరికీ థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో హీరో నాగశౌర్య మాట్లాడుతూ,అతిథులుగా వచ్చిన వారంతా నాకు కుటుంబ సభ్యులు లాంటి వారని, వారి ఆశీస్సులు ఎపుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సినిమాతో ప్రేక్షకుల మనస్సులో కుర్చీలు వేసుకుని కూర్చుంటామని, దీని తర్వాత 10,15 ఫ్లాపులు వచ్చినా మమ్మల్ని క్షమిస్తారని, అంత మంచి సినిమా అన్నారు. హీరోయిన్ మాళవిక నాయర్, చిత్ర నిర్మాత దాసరి పద్మజ, సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్, కోన వెంకట్, దర్శకుడు బాబీకొల్లి ప్రముఖ

## 'అరి' మూవీ ట్రైలర్ విడుదల



ఆర్ఏరెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారం రెడ్డి నిర్మిస్తున్న సినిమా అరి.. పేపర్‌బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్ చేతులమీదుగా విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. టైటిల్ బాగా నచ్చిందన్నారు. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. అందరూ తెలిసిన నటులే ఉన్నారని, మంచి ప్యాండింగ్ కన్పిస్తోందన్నారు. రీసెంట్‌గా మంగ్లీ పాడిన పాట బాగా నచ్చిందన్నారు.. ఈచిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.ఇలాంటి కథలు చేయాలంటే ధైర్యం ఉండాలని, నిర్మాతలకు ఇది తొలి ప్రయత్నమైనా వారిని మెచ్చుకోవలాన్నారు. కార్యక్రమంలో నిర్మాతల్లో ఒకరైన శిశూ మారంరెడ్డి, దర్శకుడు జయశంకర్ తదితరులు మాట్లాడారు.ఇప్పటికే ఈచిత్రం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.

## 'దసరా' రోల్ కోస్టర్ రైడ్ లాంటి మూవీ: దీక్షిత్ శెట్టి

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా మూవీ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తుననఆనరు. ఈచిత్రం ఈనెల 30 విడుదల




కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రాబోతోంది. ఈసందర్భంగా నటుడు దీక్షిత్‌శెట్టి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే... మీట్ క్యూట్ వెబ్‌సిరీస్‌లో చేవాను.. దసరాలో ఈ పాత్రకు ఆడిషన్ జరిగినపుడు మీట్ క్యూట్‌లో పనిచేసిన కో డైరెక్టర్ వినయ్ ఈ పాత్రకు నన్ను రిఫర్ చేశారు. అక్కడ నుంచి జర్నీ మొదలైంది.. ఇందులో నా పాత్ర పేరు సూరి.. క్లోజ్ ఫ్రెండ్ క్యారెక్టర్ సినిమా అంతా ఉంటుంది.. చాలా కీలకమైన పాత్ర. .రోల్ కోస్టర్ రైడ్ లాంటి సినిమా దసరా.. మంచి కంటెంట్‌తో అన్ని ఎలిమెంట్స్ మిక్స్ చేసిన అద్భుతమైన ఎంటర్‌టైనర్. దసరా ఆలాంటి పాన్‌ఇండియా మూవీలో భాగం కావటం చాలా గొప్పగా , ఆనందంగా ఉంది.. ఈసిఇమా రావటమే ఒక సక్సెస్‌గా భావిస్తున్నాను.. ఒక సినిమాలో పని చూసి మరో మూడు సినిమాల్లో అవకాశం రావటమే అసలైన వజియమని మీట్ క్యూట్ ప్రెస్‌మీట్‌లో చెప్పాను. నా వరకూ దసరా ఆల్‌రెడీ ఒక పెద్ద విజయం.. ఈచిత్రంలో తెలంగాణ యాస, బాడీ లాంగ్వేజ్ ,నడవడిక చాలా విషయాలు నేర్చుకున్నాను. అంతేకాదు చాలా ఎంజాయ్ చేశాను. ఈచిత్ర దర్శకుడికి ఒక స్ట్రక్చర్ ఉంది.. తనకు ఎలా కావాలో ఫుల్ క్లారిటీ ఉంది. ఆయన అనుకున్న పాత్రను ఆయన కోరుకున్నట్టు చేయటం వల్లే దృష్టిపెట్టాను. నానిగారితో దాదాపు 10 నెలలపాటు ప్రయాణం చేశాను. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నాను. నానిగారు ఆల్‌రెడీ నాచురల్‌స్టార్.. చాలా సహజంగా పెర్ఫార్మ్ చేస్తారు. క్రమశిక్షణగల స్టార్ ఆయన. పాటలన్నీ సూపర్‌హిట్ అయ్యాయి.. దీనికి కారణం సంతోష్ నారాయణ్., దర్శకుడు శ్రీకాంత్ ఓదెల.. ఇపుడు సినిమాలకు భాషతో అడ్డంకులులేవు..

## ధాన్యం దళారుల పాలు



గార, మార్చి 12 ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోలేక ఉంచుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అయితే ప్రభుత్వ విధి విధానాలతో రైతుకు బస్తాకు సుమారు రూ.1600లు దాటి వస్తుంది. కాని గత నెల రోజులుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు నిలిపి వేయడం తాము పండించిన పంట అమ్ముకోలేక ఇంటిలో ఉంచుకోక అప్పుల బాధతో తక్కువ ధరకు అమ్ముతున్నారు. దీంతో ఒక బస్తాకు సుమారు 300 రూపాయల నష్టం వాటిల్లుతున్నందున రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల ఈ సమస్యపై మంత్రి ధర్మాన ప్రసాదరావు సిఎం జగన్ దృష్టికి తీసుకు వెళ్లిన విషయం విధితమే. అయినా అప్పులకు వడ్డీలు కట్టుకోలేక చిన్న, చితక రైతులు ధాన్యం అమ్మేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

గార, మార్చి 12 ప్రభాతవార్త

నేడు సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ సనప సుధాసాగర్ అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని గార ఎస్సై మధుసూధనరావు తెలిపారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారిణి



కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్, పారాపురం ప్రాథమిక పాఠశాల కుంటిభద్ర కాలనీలోని ఉన్నత పాఠశాలలను శనివారం జిల్లా విద్యాశాఖా ధికారిణి జి.పగడాలమ్మ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ మేరకు డీఈఓ పగడాలమ్మ పారాపురంలోని ప్రాథమిక పాఠశాలను సందరి ్శంచి నేరుగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల విద్యా ప్రమాణస్థాయిని విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో నైపుణ్య కలిగి ఉన్నారని కితాబు ఇచ్చినట్లు తెలిసింది. అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా మంచి బోధనా నైపుణ్యాలు కలిగి ఉండడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే కుంటిభద్ర కాలనీ పాఠశాలలో కూడా విద్యార్థులు ఆంగ్ల భాషలో మంచి ప్రావీణ్యం నైపుణ్యాలు కలిగి ఉన్నారని జిల్లాలోని అన్ని మండలాల్లో కొత్తూరు మండలం ఒక ఉత్తమ మండలమని జిల్లా విద్యాశాఖాధికారిణి పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ 13వ ఆవిర్భావ వేడుకలు



మెళియాపుట్టి, మార్చి 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సా ర్‌సీపీ పార్టీ స్థాపించి 12 వసంతాలు పూర్తి చేసుకుని 13వ ఏడాదిలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మెళియాపుట్టిమండల కేంద్రంలో దివం గత నేత, అపర భగీరథుడు, కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వైఎస్సా ర్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెళియాపుట్టి మండల సీనియర్ వైఎస్సా ర్‌సీపీ నాయకులు మరియు మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి పాడి అప్పారావు, వైస్ ఎంపీపీ సవర ఆదినాయుడు, పెద్దపద్మాపురం ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లాన రుషి, జాడుపల్లి సర్పంచ్ ప్రతినిధి మరియు సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు జనపరెడ్డి, కన్నబాబు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, బాణాపురం సర్పంచ్‌ప పెద్దింటి చంద్రరావు, ఇళ్లైపురం సర్పంచ్ సిద్దిపాలెం గౌరీష్, వైఎస్సా ర్‌సీపీ యువ నాయకులు పాడి ఈశ్వరరావు, వాబ జగన్ పాల్గొన్నారు.

## కళింగ జాతి ఆత్మ గౌరవం రాజగోపాలరావు



కళింగజాతి ఆత్మ గౌరవం దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు ఆశయ సాధనకు తన తాత వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న వ్యక్తిగా ఆశయాలను కొనసాగిస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డేపల్లి రమేష్ అన్నారు. అక్కులపేట గ్రామంలో శత జయంతి ఘనంగా నిర్వహించారు. ఆదివారం బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆరుసార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై వ్యవసాయరంగ, పారిశ్రామిక రంగ అభివృద్ధికి కృషి చేశారని వివరించారు. వంశధార ప్రాజెక్టుకు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి సంజీవయ్యను తెచ్చి శంకుస్థాపన చేసిన ఘనత రాజగోపాలరావుకే దక్కుతుందన్నారు. వంశధార సాగునీటి ప్రాజెక్టు ద్వారా జిల్లాలో వ్యవసాయ రంగానికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. జిల్లాలో వంశధార నదిపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు వంశధార ప్రాజెక్టుగా నామకరణం చేయడం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారని వివరించారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అంది పుచ్చుకుని ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, మాజీ సర్పంచ్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## వైకాపా నేతల ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త

కొత్తూరులో స్థానిక వైకాపా నేతలు పార్టీ మండల అధ్యక్షులు మరియు పిఏసిఎస్ అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, చింతాడ సూర్యనారాయణల ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆనాడు ఎన్నో ఉన్నత ఆశయాలు, విలువలు, లక్ష్యాలతో పార్టీ ఉద్భవించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకే ముఖ్యమంత్రి జగనన్న ముందున్న లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించిన ఘనత సిఎం జగనన్నకే దక్కిందన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం చారిత్రక అవసరంగా అభివర్ణించారు. కాగా రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రజలంతా కలిసికట్టుగా ఉండి వైకాపా ప్రభుత్వానికి ఓటు వేసి తిరిగి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ రావాలని వీరంతా ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మళ్లీ నాయకురాలిగా కొనియాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆమె నాయకత్వం నియోజకవర్గానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాల్లో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, జెడ్పీటీసీ ప్రతినిధి కామక ప్రతాపరావు, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మెట్టూరు ఉపసర్పంచ్ మొజ్జాడ చక్రపాణి, పారాపురం ఎంపీటీసీ వనమయ్య లక్ష్మీనారాయణ, నివగాం మాజీ ఎంపీటీసీ రాడ రాజు, జిల్లా వ్యవసాయసలహా మండలి కమిటీ సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో 'బొడ్డేపల్లి' సేవలు చిరస్మరణీయం



ఆమదాలవలస, మార్చి 12 ప్రభాతవార్త

ప్రజాహితంలో ప్రజలు మనసులను గెలిచి ప్రజాక్షేత్రంలో రాజకీయ లెజెండ్‌గా దివంగత నేత బొడ్డేపల్లి రాజగోపాలరావు నిలిచారని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. దివంగత ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు జయంతి సందర్భంగా ఆతని విగ్రహానికి పూలమాల వేసి స్పీకర్ తమ్మినేని ఘనంగా నివాళులు అర్పించారు. ఆరు పర్యాయాలు శ్రీకాకుళం ఎంపీగా ఎన్నికైన బొడ్డేపల్లి రాజగోపాలరావుజిల్లా అభివృద్ధిలో కీలకంగా పని చేశారన్నారు. పార్టీ అధిష్ఠానం, ప్రభుత్వ పెద్దల వద్ద చక్కని సంబంధాలు కలిగి ఉన్న శ్రీకాకుళం జిల్లాతో పాటు, ఆమదాలవలస నియోజకవర్గం ప్రగతికి కృషి చేశారన్నారు. కళింగ సామాజిక తరగతికి ఆయన ఎనలేని సేవలు అందించారన్నారు. ఆరుసార్లు ఎంపీగా పని చేసి మంచి సేవలు అందించారని గుర్తు చేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ సహకారంతో కళింగ సామాజిక వర్గాన్ని వెనుకబడిన సామాజికవర్గంలోకి (బిసి-ఎ) చేర్పించేలా దోహదపడ్డారన్నారు. ఈ వర్గ వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. దీని కారణంగా కళింగ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడంలో, సామాజిక ఉన్నతికి బాటలు వేసాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడంలో ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఆమదాలవలసలో సహకార చక్కెర కర్మాగారం ఏర్పాటు, నైర, రాగోలు, ఆమదాలవలసలలో వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయించడంలో ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. దివంగత ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావును ఒక పార్టీకి చెందిన వ్యక్తిగా కాకుండా, యావత్ జిల్లా అభివృద్ధి ప్రదాతగా చూడాలన్నారు. జిల్లా అభివృద్ధికి, నియోజకవర్గ ప్రగతికి ఎనలేని కృషి చేసిన రాజగోపాలరావు ఆదర్శనీయుడని ఈ సందర్భంగా స్పీకర్ బొడ్డేపల్లి సేవలను గుర్తు చేసుకున్నారు.

## బంధన్ మ్యూచువల్ ఫండ్‌గా ఐడీఎఫ్‌సీ ఎంఎఫ్

సరుబుజ్జిలి, మార్చి 12 ప్రభాతవార్త

ఐడీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ ఇప్పుడు బంధన్ మ్యూచువల్ ఫండ్‌గా నూతన గుర్తింపును పొందింది. మార్చి 13, 2023 నుంచి ఈ గుర్తింపుతోనే అది కొనసాగనుంది. తదనుగుణంగా ఈ ఫండ్ హౌస్ యొక్క ప్రతి పథకానికి ఐడిఎఫ్‌సి పదంకు బదులుగా బంధన్ పదం కనిపించనుంది. అయితే పెట్టుబడుల వ్యూహాలు, ప్రక్రియలు, బృందం మాత్రం అదే కొనసాగుతుంది. మదుపరులు, ఇక తమ అత్యున్నత నాణ్యత కలిగిన పెట్టుబడుల విధానంతో ప్రయోజనం పొందగలరు. బ్రాండ్ గుర్తింపు మార్పు గురించి ఎంఎఫ్ సిఈఓ విశాల్‌కపూర్ మాట్లాడుతూ తమ నూతన పేరు నూతన స్ఫూర్తిని ప్రతిబింబించడంతో పాటుగా బంధన్ గ్రూప్‌లో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. తమ స్పాన్సర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వారసత్వం, గుడ్‌విల్, అందరినీ కలుపుకుని పోవడం వంటి లక్షణాలతో మా మదుపరులు ప్రయోజనం పొందుతారని ఆశిస్తున్నామన్నారు. ఈ రీ బ్రాండింగ్‌తో పేరు, లోగో మారనుంది. బంధన్ మ్యూచువల్ ఫండ్ ఈ ఫండ్ హౌస్ నూతన అధ్యాయానికి ప్రతీక నిలుస్తుందని చెప్పారు.

## సులభతరంలో హిందీ భాష



కంచిలి, మార్చి 12 ప్రభాతవార్త

భారతజాతి భాష హిందీ భాష అని దీన్ని సులభంగా నేర్చుకోవచ్చుని హిందీ ప్రచారక్‌లు నిరంజన్ ఖడంగా అన్నారు. ఆదివారం కంచిలి మండలం ఎంఎస్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 10వ తరగతి విద్యార్థులకు హిందీ భాష పట్ల గల భయాన్ని తొలగించేందుకు గానుఅవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీని చాలా సులభంగా నేర్చుకోవచ్చని, ఏ విధంగా సులభ రీతిలోరాయాలి, మార్కులు పొందాలి వంటి అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చ జరిపారు. వ్యాకరణాంశాలపై, భాషాంశాలపై వర్ణవిచ్ఛేదులపై అనేక సందేహాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్‌పాఠశాల విద్యార్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సందేహాలను ఖడంగాతో నివృత్తి చేసుకున్నారు. పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## జీవామృతం ద్వారా అధిక దిగుబడి

కంచిలి, మార్చి 12 ప్రభాతవార్త



కూరగాయల పంటలకు జీవామృతం వాడినట్లయితే అధిక దిగుబడి కాకుండా కూరగాయల పంటలు పురుగులు లేకుండా పండుతాయని చెప్పారు. ఆదివారం బూరగాం గ్రామంలో ఎంపీటీసీ మద్దు వెంకటరావుకు చెందిన టమాటా, బరబటి కూరగాయలు పండించే పొలంలో జీవామృతం తయారు చేయడం నేర్పించారు. ఈ జీవామృతం తయారీకి 200 లీటర్ల డ్రమ్ములో 180 లీటర్ల నీరు, రెండు కేజీల బియ్యం, రెండు కేజీల పప్పుల పిండి, 10లీటర్ల ఆవు మూత్రం, 10 కేజీల ఆవుపేడ, గుప్పెడు పుట్టమన్ను డ్రమ్ములో వేసి ఉడకబెట్టి ఆరు రోజుల తర్వాత తయారైన జీవామృతంను పంటలకు ఉపయోగించుకోవచ్చని చెప్పారు. జీవామృతం వాడకం వలన పంటల దిగుబడే కాక భూమిలోఉన్న సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో మండల యాంకర్ శివానంద లోహిదాసు, డివిజనల్ యాంకర్ యశోద, కుమారి, ఐసిఆర్‌పి చిట్టిబాబు, కామరాజు, ప్రమీల, ఢిల్లేశ్వరి పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం

కంచిలి, మార్చి 12 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేసినట్లు తహశీల్దార్ హైమావతి పేర్కొన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ కంచిలి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నట్లు తెలిపారు. దీనికి ఒక ప్రీసైడింగ్ ఆఫీసర్, ఎపిఓ ఓపిఓ, బిఎల్‌ఓ, జోనల్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఇద్దరు విఆర్‌ఓలు, 5గురు వీఏఓలు కూడా ఉంటారని చెప్పారు. పోలింగ్ కేంద్రాల 144 సెక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## వైస్ ఎంపీపీ 'లోతుగెడ్డ' ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ 13వ ఆవిర్భావ వేడుకలు

కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త




పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులోని పాలకొండ రోడ్డులో గల బయ్యాల చిట్టిబాబు కళ్యాణ మండపంలో పాతపట్నం వైఎస్సా ర్‌సీపీ నాయకులు, కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సా ర్‌సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ ఇప్పటికీ పేద ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందుతున్నాయంటే అందించిన ఘనత కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైకాపా అధికారం చేపట్టి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి రావాలని ఆయన ఆకాంక్షించారు. అంతకంటే ముందుగా లోతుగెడ్డ అభిమానుల నడుమ వైకాపా నేతలతో కలిసి ముందుగా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. వీటితో పాటు పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చివరిగా పలువురు వికలాంగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కొత్తూరు మజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతబాబు, చల్ల ధర్మారావు, ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, లోతుగెడ్డ ఇందిరరామ్, అంపిలి ప్రశాంత్‌కుమార్, పొట్నూరు మధు, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, కలమట తిరుపతిరావు, టోంపల గోపీ, వడమ శ్రీను, టోంపల వెంకటరావులతో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం






సంతబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త

సోమవారం జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు తహశీల్దార్ చలమయ్య ఆధ్వర్యంలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల కేంద్రం సంతబొమ్మాళి పోలింగ్ స్టేషన్ నెంబర్32, ఎంపీయుపీ స్కూల్‌లో ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరుగునున్న నేపథ్యంలో మ ండలం మొత్తంగా 1067 ఓట్లు వేయనున్నారని, పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## రెండు వేర్వేరు ఘటనల్లో మందు సీసాలు, నాటుసారా స్వాధీనం

కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త

కొత్తూరు మండలం మాతల చెక్‌పోస్టు వద్ద శనివారం రాత్రి పదిన్నర గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి రూ.2500 రూపాయల విలువ గల ఎటువంటి అనుమతులు లేని మందుసీసాలు ఒడిశా నుంచి తెస్తుండగా అప్పటికే మాతల గ్రామం వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా యూనిఫార్మ్‌లో ఉన్న పోలీసు సిబ్బందిని చూసి నిషేదిత ఎటువంటి అనుమతులు లేని సరుకు కావడంతో భయపడి పారిపోయినట్లుగా కొత్తూరు పోలీసులు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఇదిలా ఉండగా దీంతో పాటుమెట్టూరు గూనభద్ర మధ్యలో ఉన్న కుంచాలపేట కూడలి వద్ద సుమారు 2వేల రూపాయలు విలువ కలిగిన 20 లీటర్ల నాటుసారా క్యాన్‌తో వస్తూ వాహన తనిఖీలుచేపడుతున్న పోలీసులను చూసి క్యాన్ విడిచిపెట్టి పారిపోయినట్లు పేర్కొన్నారు. రెండు వేర్వేరు ఘటనలపై కొత్తూరు ఎస్సై మురపాక గోవింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## త్రాగునీటి బావిలో బ్లీచింగ్ చేసి శుభ్రమైన తాగునీరు పంపిణీ

కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త



కొత్తూరుమండలంలోని పారాపురం గ్రామంలో నిత్యం అందిస్తున్న త్రాగునీరు బావిలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లినీటిని శుభ్రపర్చి త్రాగునీటి బావిలో ఎటువంటి క్రిమి కీటకాలు లేకుండా చర్యలు చేపట్టడం విశేషం. ఈ మేరకు ఆదివారం పంపు ఆపరేటర్ గేదెల శ్రీను త్రాగునీటి బావిలో బ్లీచింగ్ చల్లి పరిశుభ్రమైన త్రాగునీటిని గ్రామస్తులకు అందిస్తు ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఇదే విషయమై ప్రభాతవార్త ప్రతినిధి పంపు ఆపరేటర్ శ్రీనును అడుగగా ఆర్‌డబ్ల్యుఎస్ మరియు గ్రామ పంచాయతీ సచివాలయ అధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు బావిలో బ్లీచింగ్ చల్లి నీటిని క్లోరినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలు ఆరోగ్య దృష్ట్యా నిరంతరం త్రాగునీటిని పర్యవేక్షణ చేస్తూ కుళాయిలు ద్వారా నీటిని పంపిణీ చేస్తున్నట్లు పంపు ఆపరేటర్ శ్రీను తెలిపారు. పంపు ఆపరేటర్ గేదెల శ్రీను సేవలు పట్ల గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేయడం నిజంగా అభినందనీయమనే చెప్పవచ్చు.


## గంజాయి తరలిస్తూ ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

పాతపట్నం, మార్చి 12 ప్రభాతవార్త



ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులో గల పాతపట్నం చెక్‌పోస్టు వద్ద ఆదివారం సాయంత్రం సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్న పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు, ఆయన బృందానికి ఒడిశా నుంచి గంజాయి తరలిస్తూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. ఈ మేరకు సీఐ ఎం.వినోద్‌బాబు స్థానిక పోలీస్ ఠాణాలో విలేకర్లతో మాట్లాడారు. ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లా మోహన బ్లాక్ దింగసురగి, గుడ్రిపదర్ అనే గ్రామాలకు చెందినముకుంద నాయక్, శంభోమాలిక్ అనే ఇద్దరు వ్యక్తులు గంజాయిని మోహన బ్లాక్ నుంచి పాతపట్నం మీదుగా విజయవాడకు తరలిస్తున్నట్లు నిందితులు విచారణలో తెలిపారని సిఐ ఎం.వినోద్‌బాబు విలేకర్లకు తెలిపారు. వీరిద్దరూ నువాగడ సమితి, పోయిపదర్ గ్రామానికి చెందిన ఐబోరైతో అనే వ్యక్తి వద్ద కిలో వెయ్యి రూపాయలు చొప్పున 25 కిలోల గంజాయిని కొనుగోలు చేశామని విచారణలో నిందితులు తెలిపారన్నారు. వీరిద్దరూ కలిసి విజయవాడలో ఉంటున్న రమారైతో అనే వ్యక్తికి గంజాయి అమ్మకానికి తీసుకు వెళ్తున్నట్లు అంగీకరించారన్నారు. ఆయనతో పాటు ఎస్సై ఎన్.కామేశ్వరరావు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలన



కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త

నేడు సోమవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి ఆదివారం సాయంకాలం పరిశీలించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను పరిశీలించి వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈయనతో పాటు ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## ఘనంగా ముగిసిన రెండోరోజు శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ప్రతిష్టా కార్యక్రమం

కొత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త



మండలానికి చెందిన పారాపురం గ్రామంలో ఆదివారం రెండవ రోజు పరివార దేవతా సుబ్రహ్మణ్యేశ్వర దివ్య ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభవంగా పిఠాపురం పుణ్యక్షేత్ర వాస్తవ్యులు శతాధిక ప్రతిష్టాచార్యులు, ప్రముఖ వేద వైదిక జ్యోతిష మంత్ర శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో వేద పండితులచే స్వయంభుహు శ్రీషిర్డీసాయి ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్మాణదాతలు కొత్తూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి ఊన్న కామేశ్వరరావు విజయకుమారి దంపతుల కుమారుడు ఊన్న ప్రదీప్‌కుమార్ నగీన దంపతులచే నూతనంగా నిర్మించబడిన శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమం వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా జరిపారు. మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు ఆలయ నిర్మాణ దాతలతో పాటు కొత్తూరు పారాపురం గ్రామాలకు చెందిన పలువురు దంపతులచే గణపతిపూజ, గోపూజ, మండప పూజలు, వేదపారాయణ, క్షీరాదివాసం, ధాన్యాదివాసం, మూలమంత్ర, అంగ హోమం, స్పర్శా హోమ, కళాహోమం, పుష్పాదివాసం, పంచశయ్యాది వాసములు, నీఆరజన మంత్రపుష్ప, చతుర్వేద స్వస్తి, దర్బారు సేవ తదితర కార్యక్రమాలతో రెండోరోజు ప్రతిష్టా కార్యక్రమం ముగిసింది. సోమవారం నాటి మూడోరోజు కార్యక్రమాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని మూడు రోజుల శ్రీశ్రీశ్రీ వల్లిదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మహాన్న ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి దైవకృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్మాణ దాతలు ఊన్న కామేశ్వరరావు విజయకుమారి దంపదుల కుమారుడు ప్రదీప్‌కుమార్ నగీనాలతోపాటు శ్రీసాయి తులసీ షిరిడీసాయి సేవా సంఘం కమిటీ సభ్యులు మరియు ఆలయ ప్రధాన అర్చకులు మామిడి హరికృష్ణ, గ్రామ పురోహితులు గుడిమెట్ల చిట్టి పంతులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

పాతపట్నం, మార్చి 12 ప్రభాతవార్త



గ్రామాల్లో పశువులకు వేసే గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకి పశుసంవర్ధక శాఖ డాక్టర్ శ్రీవాణి సూచించారు. స్థానిక మండలంలోని పాసిగంగుపేట చంద్రయ్యపేట తిమరా గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన టీకాల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులు మేత వేయకుండా అనారోగ్యం బారిన పడతాయని, దీని వల్ల వాటిలో పాల దిగుబడి సామర్థ్యం తగ్గుతుందని, సకాలంలో ఎదకు రాకుండా ఉండి చూలు నిలవదని పేర్కొన్నారు. వ్యాధి సోకిన పశువు ఎండ తాకిడికి తీవ్రంగా ఆయాసపడుతుందన్నారు. అందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టాకాలు వేయించాలన్నారు. ఆయా గ్రామాల్లో 354 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశామన్నారు. ఆమెతో పాటు వైద్య సిబ్బంది సింహాచలం, రామ్మోహన్, దువ్వాడ జగదీష్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం

కోటబొమ్మాళి, మార్చి 12 ప్రభాతవార్త



వైఎస్సా ర్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం స్థానిక వైఎస్సా ర్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ కార్యాలయం పక్కన ఉన్న దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల దండలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, జెసిఎస్‌కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, చిట్టివలససర్పంచ్ సంపతిరావు, వెంకటరమణమూర్తి, లకందిడ్డి సర్పంచ్ ప్రతినిధి, బోయిన కృష్ణారావు, ఇర్రి చిరంజీవి, అక్కురాడ సురేష్, బొడ్డు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పాలన దిశగా ముందుకు



ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త

వైఎస్సా ర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భవించి 12 సంవత్స రాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగు పెడుతూ సంక్షేమ పాలన దిశగా ముందుకు సాగుతుందని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. లొద్దపుట్టి ప్రజాప్రస్థాన విజయ సంకల్ప స్థూపం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా (లల్లూ), మున్సి పల్ చైర్‌పర్స న్ పిలక రాజ్యలక్ష్మి, డిసిఎంఎస్ చైర్‌పర్స న్ చల్ల సుగుణ, ఎఎంసి చైర్మన్ ఎన్.బాబూరావు, ఎంపీపీ బోర పుష్ప, వైస్‌చైర్‌పర్స న్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, సయ్యద్ సుల్తానా, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



క్రిస్టియన్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వైఎస్సా ర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ అన్నారు. జాడుపూడి ఈస్టర్ బిలివర్స్ చర్చిలో ఉపాస ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రంలో పది వేల మంది ఫాస్టర్లకు 5వేల రూపాయలు చొప్పున గౌరవ వేతనంఇస్తున్నారని, విదేశీ విద్యాదీవెన పథకం కింద క్రైస్తవులకు 5లక్షల రూపాయలు ఏడాదికి ఇస్తున్నారని అన్నారు. జెరుసలెం యాత్రకు వెళ్లే క్రైస్తవులకు సబ్సి డీ అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపి వైద్యులకు న్యాయం చేయాలి

ఇచ్ఛాపురం, మార్చి 12 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న ఆర్‌ఎంపి మరియు పిఎంపి వైద్యులకు న్యాయం చేయాలని వైద్యుల సంఘం అధ్యక్షులు బి.ప్రసాద్‌బాబు కోరారు. స్థానిక షీలా కంటి ఆసుపత్రి ఆవరణలోసమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తారు చంద్రశేఖర్ అన్నారు. జీఓను అమలు చేసి వైఎస్సా ర్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌లలో ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.చిరంజీవి, ఎల్.చలపతి, నిరంజన్, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

13-3Pg10exHNWMJQE:Layout 1 3/13/23 12:21 AM Page 1



# ఆసీస్‌పై పట్టుసాధించిన టీమిండియా

## తొలి ఇన్నింగ్స్‌లో 571 పరుగులు



**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భాగంగా నాలుగో టెస్టులో ఆసీస్‌జట్టుపై భారత్ ఎట్టకేలకు ఆధిక్యం సాధించింది. స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ 186 పరుగులతో భారీ శతకంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లోనే 571 పరుగులుచేసేవిధంగా పరుగులు రాబట్టాడు. సుమారు మూడేళ్ల తర్వాత విరాట్ టెస్టుల్లో సెంచరీ చేయడం విశేషం. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 480 పరుగులుచేసింది. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లోభారత్ 91 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ ఆరు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా మూడు పరుగులుచేసింది. క్రీజులో కునెమన్, ట్రావిస్‌హెడ్‌లు ఉన్నారు. కునెమన్ 18 బంతులాడినా పరుగులు ఖాతా తెరవలేదు. ఆసీస్ 88 పరుగుల వెనుకంజలో ఉంది. ఫీల్డింగ్‌చేస్తూ గాయపడిన ఆసీస్ ఓపెనర్ ఖవాజా బ్యాటింగ్‌కు రాలేదు. గాయం తీవ్రతను బట్టి చివరిరోజు ఆతడు ఆడతాడో లేదోననేది క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయించింది.

చాలా రోజుల తర్వాత కోహ్లీ చాలా సాధికారికంగా బ్యాటింగ్‌చేసాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఎంతమాత్రం ఛాన్స్ ఇవ్వకుడా పరుగులు ర్యాలీ తీసాడు. ద్విశతకంవైపు సాగిన విరాట్‌కు ఆసీస్ కట్టుదిట్టంగా బంతులను సంధించింది. ఓవైపు వికెట్లు పడిపో తుండటంతో దూకుడుగా ఆడేక్రమంలో విరాట్ పెవిలియన్‌కు చేరాడు. డబుల్‌సెంచరీ మిస్ అయినప్పటికీ అభిమానుల మనసును గెలిచాడు. ఇదే మ్యాచ్‌లో విరాట్‌తోపాటు శుభమన్‌గిల్ 128 పరుగులతో సెంచరీ సాధించాడు. అక్షర్‌పటేల్ 79 పరుగులుచేసి కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఇక శ్రీకర్ భరత్ 44, పుజారా 42 పరుగులతో పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలలర్లలో నాథన్ లయన్, టాడ్ మర్ఫీ మూడేసి వికెట్లు పడగొట్టగా మిచెల్‌స్టార్క్ కునెమన్ చెరోవికెట్‌తీసారు. ఇపుడిక ఆట మొత్తం భారత బౌలర్లచేతిలోనే ఉంది. ప్రస్తుతం 88 పరుగులు వెనకబడి ఉన్న ఆసీస్‌ను చివరిరోజు ఎంత త్వరగా ఔట్‌చేయగలిగితే అప్పుడు మ్యాచ్‌ను భారత్ తన చేతుల్లోకి తసీఉకుంటుంది. సోమవారం ఆటలో తొలిసెషన్‌కీలకంగా మారుతుంది. 150లోపే కట్టడిచేస్తే భారత్ విజయం సాధించడం తేలిక. అప్పుడు శ్రీలంక కివీస్‌సిరీస్ పలితంతో నిమిత్తంలేకుండా ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు టీమిండియా చేరేందుకు సులువవుతుంది. నడుమునొప్పి మళ్లీ తిరగబెట్టడంతో శ్రేయస్ అయ్యర్‌బ్యాటింగ్‌కు రాలేకపోయాడు. దీనితో భారతక్ష్ తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లు కోల్పోయినా ఆలౌట్‌గా పరిగణించాల్సివచ్చింది. ఇదే మ్యాచ్‌తోపాటు ఆసీస్‌తో వన్డే సిరీస్‌కు కూడా శ్రేయస్ ఆడటం కష్టమే. ఆతడి స్థానంలో కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్‌కు వచ్చాడు.



## మూడున్నరేళ్ల తర్వాత
# కోహ్లీ టెస్ట్ సెంచరీ!

**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ సుమారు 1200 రోజులనుంచి వేచి ఉన్న బరువును దించేసుకున్నాడు. వన్డేలు, టి20ల్లో సెంచరీలతో ఫామ్‌లోకి వచ్చిన కోహ్లీటెస్టుల్లో మాత్రం మూడంకెల స్కోరుకోసం సుమారు ముడున్నరేళ్లపాటు వేచిచూసాడు. తాజాగా ఆసీస్‌తో అహ్మదాబాద్ వేదికగాజరుగుతున్న నాలుగోటెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో విరాట్‌కోహ్లీ సెంచరీ బాదాడు. విరాట్‌కి ఇది 28వ టెస్టుశతకం కాగా అన్ని ఫార్మాట్లుకలిపి మొత్తంగా 75వ సెంచరీ చేసాడు. మ్యాచ్ ఆరంభం నుంచి నిలకడగా ఆడిన కోహ్లీ 241 బంతుల్లో సెంచరీ పూర్తిచేసాడు. 2019 నవంబరు 22న బంగ్లాదేశ్‌పై టెస్టులో సెంచరీ చేసిన కోహ్లీకి మరో సెంచరీకి సుమారు 1200 రోజులు వ్యవధిపట్టింది. ఇందుకోసం 41 టెస్టు ఇన్నింగ్స్ తీసుకున్నాడు. తన కెరీర్‌లో అత్యంత ఎక్కువ బంతులుతీసుకుని సెంచరీసాధించడం ఇది రెండోసారి. ఇపుడు ఆసీస్‌పై 241 బంతుల్లో సెంచరీచేయగా గతంలో ఇంగ్లండ్‌పై 289 బంతులు తీసున్నాడు. కోహ్లీ స్వదేశంలో పదేళ్ల తర్వాత ఆసీస్‌పై సెంచరీ నమోదుచేసాడు. గతంలో 2013లో చేపాక్ వేదికగా సెంచరీచేసాడు. సుమారు 23 టెస్టుల్లోని 41 ఇన్నింగ్స్ తర్వాత కోహ్లీ సెంచరీ మార్క్ చేరాడు. బంగ్లాదేశ్‌పై 2019 నవంబరు 22న తన 85వ టెస్టులో సెంచరీ బాదాడు. 2018 డిసెంబరు తర్వాత కోహ్లీ ఆసీస్‌పై ఇదే తొలిశతకంచేసాడు. 2018/19 సీజన్‌లో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని దక్కించుకోవడంలో కోహ్లీ కీలకపాత్రపోసించాడు. కోహ్లీకి 28వ టెస్టుసెంచరీకాగా అన్నిఫార్మాట్లలో 75వ సెంచరీ. సచిన్ టెండూల్కర్ వందసెంచరీల రికార్డును అందుకోవాలంటే ఇంకా 25 సెంచరీలుచేయాలి. సచిన్ 664 మ్యాచ్‌ల్లో వందసెంచరీలుచేస్తే విరాట్ ఇప్పటివరకూ 493 మ్యాచ్‌లు ఆడాడు.

# పొట్టికప్ విజేతకు పసికూనషాక్

## బంగ్లాచేతిలో ఇంగ్లండ్ జట్టు అనూహ్య ఓటమి



**ఢాకా:** టి20 ప్రపంచ ఛాంపియన్, 2022 పొట్టిప్రపంచ కప్ విన్నర్ ఇంగ్లండ్‌కు పసికూనగా ఉన్న బంగ్లాదేశ్‌చేతిలో ఊహించని షాక్ తగిలింది. ఢాకాలో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లు గెలవడంద్వారా 2:0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఢాకా వేదికగా జరిగిన రెండో టి20లో నాలుగు వికెట్ల తేడాతో జగజ్జేతను మట్టికరిపించిన బంగ్లాదేశ్ వన్డే సిరీస్‌లో ఎదురైన పరాభవానికి 1:2 ప్రతీకారం తీర్చుకుంది. ఈసిరీస్‌లో తొలిరెండు వన్డేల్లో ఓటమి పాలయిన బంగ్లా పులులు తర్వాత అనూహ్యంగా పుంజుకున్నారు. తొలి రెండు టి20ల్లోను, చివరి వన్డేలో విజయం సాధించారు. సొంతగడ్డపై ప్రత్యర్థి ఎంతటి వాడైనా తిరుగులేని పట్టు సాధించే బంగ్లా టైగర్స్ అండర్‌డాగ్స్‌గా తమపై ఉన్న ముద్రను కొనసాగించారు. రెండో టి20లో టాస్‌గెలిచి తొలుత బౌలింగ్‌చేసిన బంగ్లాదేశ్ ఇంగ్లండ్‌ను 117 పరుగులకే ఆలౌట్ చేసింది. మొత్తం 20 ఓవర్లపాటు బ్యాటింగ్‌చేసిన బట్లర్‌సేన ఒక్కోపరుగు రాబట్టేందకు తంటాలుపడింది. బంగ్లా సంచలన స్పిన్నర్ మెహిది హసన్ మీరజ్ ఇంగ్లండ్‌పతనం శాసించాడు. తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్, షకీబ్ అల్‌హసన్, హసన్‌మహమూద్ తలోచేయివేసారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో సాల్ట్ 25, మొయిన్ ఆలీ 15, బెన్ డక్కెట్ 28, సామ్‌కర్రన్ 12, రెహ్మాన్ అహ్మద్ 11 మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. తర్వాత స్వల్పలక్ష్యం ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ నజ్ముల్ షాంటో 46 పరుగులకు నాటౌట్ అయ్యాడు. తౌహిద్ హ్రిదోయ్17 మెహిది హసన్ 20 పరుగులతోరాణించడంతో సులువుగా విజయం అందుకుంది. 18.5 ఓవర్లలోనే ఆరువికెట్లనష్టానికి 120 పరుగులుసాధించింది.



# ప్రపంచరికార్డు బ్రేక్‌చేసిన పిఎస్‌ఎల్ లీగ్ మ్యాచ్

కరాచి: పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లోప్రపంచ రికార్డులు బ్రేక్‌చేసారు. ఈ లీగ్‌లోజరిగిన 28వ మ్యాచ్‌లో ఎన్నో రికార్డులు చెరిగిపోయాయి. ఈ మ్యాచ్‌లో క్వెట్టా గ్లాడియేటర్స్, ముల్తాన్‌సుల్తాన్స్‌జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్‌చేసిన ముల్తాన్‌సుల్తాన్స్ ఆకాశమే హద్దుగా చెలిరేగిపోయారు. ఉస్మాన్‌ఖాన్ మరీ రెచ్చిపోయాడు. కేవలం 43 బంతుల్లోనే 120 పరుగులుచేసాడు. కెప్టెన్ మహ్మద్‌రిజ్వాన్‌కూడా ధాటిగా ఆడాడు. మొత్తం 29 బంతుల్లో 55 పరుగులతో ఆకట్టుకున్నాడు. టిమ్‌డేవిడ్; కీరన్ పొలార్డ్‌కూడా రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలోకేవలం మూడు వికెట్లనష్టానికి 262 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో క్వెట్టా గ్లాడియేటర్స్‌లో ఓమైర్ యూసుఫ్ 67, ఇఫ్తికర్ అహ్మద్ 53, మార్టిన్ గప్తిల్ 37 ధాటిగా ఆడారు. కానీ చివరిలో వేగంగా ఆడలేకపోయిన గ్లాడియేటర్స్ టార్గెట్ సాధించలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్లనష్టానికి 253 పరుగులుమాత్రమే చేసింది. ఈమ్యాచ్‌లో మొత్తం 515 పరుగులు వస్తే ప్రపంచ క్రికెట్‌చరిత్రలో అత్యధికపరుగులునమోదయిన టి20 మ్యాచ్‌గా రికార్డుల్లో నిలిచింది. అంతకుముందు ఈరికార్డు సిఎస్‌ఎ టి20 ఛాలెంజ్‌లో జరిగిన మ్యాచ్‌పేరిట ఉంది. ఈమ్యాచ్‌లో నైట్స్,టైటాన్ జట్లు తలపడ్డాయి. నైట్స్‌జట్టు తొలుత 271 పరుగులుచేసింది. తర్వాత టైటాన్స్ జట్టు 230 పరుగులు మాత్రమే చేసింది. ఈ మ్యాచ్‌లో మొత్తం 501 పరుగులు వచ్చాయి. ఇప్పుడు పిఎస్‌ఎల్ గేమ్ ఈరికార్డు బ్రేక్‌చేసింది.

# సానియాకు మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ:** ఉజ్వల కెరీర్‌కు వీడ్కోలు పలికిన టెన్నిస్ స్టార్‌సానియా మీర్జాను ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందించారు. భారతక్రీడారంగంపై చెరగని ముద్రవేసిన ఆమె వచ్చేతరం అథ్లెట్లకు ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. ఇకపై నువ్వుప్రొఫెషనల్ టెన్నిస్ ఆడవన్న విషయాన్ని జీర్ణించుకోవడం టెన్నిస్ అభిమానులకు కష్టమే అని సానియాకు రాసినలేఖలో మోడీపేర్కొన్నారు. మోడీ రాసిన లేఖను సానియా తన ట్విట్టర్‌ఖాతాలో పంచుకుంది. నీ ఆటతో క్రీడల్లో భారత దేశ సత్తాప్రపంచానికి చూచాయగా తెలిసింది. నువ్వు టెన్నిస్ ఆడటం మొదలుపెట్టినపుడు భారత్‌లో టెన్నిస్ పరిస్థితి వేరు. మరింతమంది మహిళలు టెన్నిస్‌ను ఎంచుకుని విజయవంతం కావొచ్చని చూపించావు. క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలని ఉన్నా వివిధ కారణాలవల్ల అలా చేయడానికి సందేహించిన చాలామంది మహిళలకు నీవిజయాలు బలాన్నిచ్చాయని మోడీ లేఖలో పేర్కొన్నారు. సానియా విజయంతోప్రతిభారతీయుడు గర్వించాడని అన్నారు. తనకు లేఖరాసిన మోడీకి సానియా కృతజ్ఞతలు తెలిపింది.

# పన్ను ఆదా కోసం 7 పనులు పూర్తి చేయండి..

**ముంబై, మార్చి 12:** ఆర్థిక సంవత్సరం మూడు వారాల్లో ముగియనుంది. ఇప్పుడు అందరూ టాక్స్ రిటర్న్ ఫైల్ చేసే పనిలో ఉన్నారు. ఆదాయపు పన్ను పరిమితికి మించి సంపాదన ఉన్నవారు తమ పెట్టుబడి లక్ష్యాలను చేరుకునే వాటిలో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో పన్ను ఆదా చేసుకోవడంతో పాటు జరిమా



నాల నుంచి తప్పించుకునేందుకు కొన్ని పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు తమ పాన్‌కార్డును తప్పనిసరిగా ఆధార్ కార్డుతో లింక్ చేయడానికి మార్చి 31 చివరి గడువు. ఈగడువు తర్వాత పాన్ కార్డు పని చేయదు. తద్వారా టాక్స్ పేయర్స్ పాన్ అవసరమయ్యే అనేక ఆర్థిక లావాదేవీలను నిర్వహించడం కష్టతరంగా మారుతుంది. దీనికి తోడు చెల్లింపుల సమయంలో తప్పుడు లేదా చెల్లని పాన్ వివరాలను అందిస్తే వారిపై రూ.10వేల వరకు జరిమానా విధించబడుతుంది. రూ.10 వేల కంటే ఎక్కువ టాక్స్ చెల్లించేవారు ముందస్తుగా అడ్వాన్స్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 15లోగా 15శాతం, సెప్టెంబర్ 25లోగా 45శాతం, డిసెంబర్ 15లోగా 75శాతం, మార్చి 15నాటికి 100శాతం చొప్పున నాలుగు వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. మార్చి తర్వాత బకాయిపై నెలకు ఒకశాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. మీరు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను ఆదా చేయనట్లయితే, ఆ పనిని వెంటనే పూర్తి చేయడం ప్రారంభించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద రూ.1.50 లక్షల మినహాయింపును పొందవచ్చు. దీనికోసం పిపిఎఫ్, ఇఎల్ఎస్ఎస్, ఎన్పీఎస్, సుకన్య సమృద్ధి యోజన, ఐదేళ్ల ఫిక్స్ డిపాజిట్ వంటి పెట్టుబడులు ఉపయోగపడతాయి. 2019-20 లేదా 2020-21కిసంబంధించి అప్‌డేట్ చేయబడిన ఆదాయ పన్ను రిటర్న్‌ను 31 మార్చి 2023లోపు సమర్పించడం అవసరం. గడువు ముగిసిన తర్వాత దానిని ఫైల్ చేయలేరు. రీఫండ్‌ల విషయంలో, ఆదాయపు పన్ను చట్టం కింద అసెస్‌మెంట్‌లేదా రీ-అసెస్‌మెంట్ కోసం ఏదైనా పన్ను ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నట్లయితే లేదా సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరానికి పూర్తయినప్పుడు అప్‌డేట్ చేయబడిన రిటర్న్‌ను ఫైల్ చేయడం కుదరదని గమనించాలి. మీరు ఉద్యోగం మారినట్లయితే ఫారమ్-12బి పూరించాలని గుర్తుంచుకోండి. దీని పూరించడం ద్వారా మీరు మునుపటి యజమాని నుంచి వచ్చిన జీతం టాక్స్ లెక్కింపు కోసం చేర్చబడుతుంది. దీనిని కొత్త యజమానికి అందించాల్సి ఉంటుంది. 2018 బడ్జెట్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రకారం దీర్ఘకాలిక ఈక్విటీ పెట్టుబడులపై కేపిటల్ గెయిన్స్ లాభం రూ.లక్షల వరకు మాత్రం పన్ను రహితంగా ఉంటుంది. స్వల్పకలిక లాభాలపై కేపిటల్ గెయిన్స్ టాక్స్ 15శాతంగా ఉంది. సీనియర్ సిటిజన్ల కోసం పదవీ విరమణ నిధిని నిర్మించడానికి ప్రధాన మంత్రి వయ వందన యోజన వంటి ఆప్షన్లు ఉన్నాయి. ప్రధాన్ మంత్రి వయ వందన యోజన కోసం దరఖాస్తులు 31 మార్చి 2023 వరకు ఆమోదించబడుతున్నాయి. ఈ స్కీమ్ 7.4శాతం వడ్డీ రాబడి హామీతో పెన్షన్ చెల్లిస్తుంది. ప్రత్యేకంగా 60 యేళ్లు పైబడిన సీనియర్ సిటిజన్ల కోసం దీనిని రూపొందించారు. ప్రతినెల రూ.9,250 పెన్షన్ పొందడం కోసం పాలసీదారులు రూ.15 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. కనీసం రూ.1.62 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే నెలవారీ పెన్షన్ రూ.1000 అందుకోవచ్చు.

# మనీలాండరింగ్ నిరోధక చట్టానికి కేంద్రం సవరణలు

**న్యూఢిల్లీ, మార్చి 12:** రాజకీయ ప్రముఖుల (పిఇపి) ఆర్థిక లావాదేవీలను బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రికార్డు చేయడం తప్పనిసరి చేస్తూ ద్రవ్య నిరోధక చట్టంలోని నిబంతధనలను కేంద్రం సవరించింది. అలాగే ఆర్థిక సంస్థలు లేదా రిపోర్టింగ్ ఏజెన్సీలు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) నిబంధనల ప్రకారం లాభాపేక్ష లేనిసంస్థలు లేదా ఎన్‌జిఒల ఆర్థిక లావాదేవీల గురించి సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుంది. సవరించిన పిఎంఎల్ నిబంధనల ప్రకారం, ఆర్థిక మంత్రిత్వ శాఖ పిఇపిల కింద సీనియర్ రాజకీయ నాయకులు, సీనియర్ ప్రభుత్వ లేదా న్యాయ, సైనికాధికారులు, రాష్ట్ర సీనియర్ అధికారులు సహా ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులను చేర్చింది. ఆర్థిక సంస్థలు తమ ఎన్‌జిఒ ఖాతాదారుల వివరాలను నీతి ఆయోగ్‌కు చెందిన దర్పన్ పోర్టల్‌లో నమోదు చేయాలి. క్లయింట్, రిపోర్టింగ్ సంస్థ మధ్య వ్యాపార సంబంధాలు ముగిసిన తర్వాత లేదా ఖాతా మూసేసిన ఐదేళ్ల పాటు రికార్డును నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ఈ వివరాల రికార్డులను నిర్వహించడమే కాకుండా వాటిని కోరినప్పుడు ఈడీకి ఇవాల్సి ఉంటుంది. ఈ సంస్థలు తమ క్లయింట్ల గుర్తింపును సూచించే కెవైసి వివరాలు, పత్రాలు రికార్డులతో పాటు అకౌంట్ ఫైల్‌లు, రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు లావాదేవీల రికార్డులతో సహా అన్ని లావాదేవీల రికార్డును నిర్వహించాల్సి ఉంటుందని సవరణలు చెబుతున్నాయి. అదేవిధంగా వారి క్లయింట్ల నమోదు చేసిన ఆఫీస్ చిరునామా, ప్రధాన వ్యాపార స్థలం వివరాలను సేకరించాల్సి ఉంటుంది.




# భారత్‌లో ఆపిల్ 3 లక్షల మందికి ఉపాధి!

**న్యూఢిల్లీ, మార్చి 12:** చైనాలో కరోనా మహమ్మారి విజృంభణ ప్రారంభమైనప్పటినుంచి ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్‌కు కష్టాలు మొదలయ్యాయి. తయారీ, సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో తన తయారీ ఉత్పత్తుల్ని చైనా నుంచి వెలుపలికి మార్చాలని తయారీదారులకు ఆపిల్ సంస్థ సమాచారం ఇచ్చింది. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌వైపు దృష్టిపెట్టింది. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద రెండో కంపెనీగా ఉన్న ఆపిల్ నిర్ణయంతో తయారీసంస్థలు భారత్‌లో తయారీయూనిట్ల నెలకొల్పేందుకు సిద్ధమయ్యాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో చర్చలు జరిపిన ఆపిల్, 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 1,20,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుందంటూ స్టాఫింగ్ సంస్థ తెలిపింది. అందులో 40వేల మందికి ప్రత్యక్షంగా, 80వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించ నుండగా, ఆర్థిక సంవత్సరం 2026 నాటికి 3 లక్షల మందిని విధుల్లోకి తీసుకోనుంది. వారిలో లక్ష మంది ప్రత్యక్షంగా, 2లక్షల మంది పరోక్షంగా లబ్ధిపొందనున్నారు. ఈ సందర్భంగా 36 నెలల్లో పాంట్లు, ఫ్యాక్టరీల ఏర్పాటుతో మరో లక్షమందిని ఆపిల్ నియమించుకోనుందని టీమ్‌లీజ్ సిఇఒ కార్తిక్ నారాయణ్ వెల్లడించారు.



# మైక్రోసాఫ్ట్‌లో మరోసారి ఉద్యోగాల కోత!

**న్యూఢిల్లీ, మార్చి 12:** టెక్ దిగ్గజాల్లో వరుసగా ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మెటా మరో దఫా జాబ్ కట్స్‌ను ప్రకటించగా తాజాగా మైక్రోసాఫ్ట్ మూడవ రౌండ్ ఉద్యోగ కోతలను నిర్వహించింది. ముఖ్యంగా సరఫరా గొలుసు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌కి సంబంధించిన ఉద్యోగులను తొలగించింది. అయితే ఈ సంవత్సరం ప్రారంభంలో మైక్రోసాఫ్ట్ ప్రకటించిన 10వేల ఉద్యోగాల కోతలలో భాగంగానే వీరిని తొలగించిందని సిఆర్ఎన్ నివేదించింది. 689 మంది ఉద్యోగులను శాశ్వతంగా తొలగించినట్లు టెక్ దిగ్గజం నివేదించింది. వివిధ స్థాయిలు, విధులు, టీమ్స్, భౌగోళికాల్లో ఉద్యోగాల కోతలు ఉన్నాయని కంపెనీని ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. రికార్డుల ప్రకారం వాషింగ్టన్ రాష్ట్రంలో టెక్ దిగ్గజం ఇటీవల 689 మందిని ఫిబ్రవరిలో, 617 మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే నెలలో 108 మందిని, జనవరిలో మైక్రోసాఫ్ట్ 878 మందిపై వేటు వేసింది. దీంతో వాషింగ్టన్ రాష్ట్రంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,184కి చేరుకుంది.




## వాణిజ్యం

**ముంబై, మార్చి 12:** మార్కెట్ రెగ్యులేటరీ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సువర్ణ అవకాశం కల్పించింది. ఆర్థిక నేరస్థుల నుంచి జరిమానాలు వసూలు చేసేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ రివార్డ్ విధానం తీసుకొచ్చింది. డిఫాల్డర్ల ఆస్తుల గురించి సమాచారాన్ని ఇచ్చిన వారికి రూ.20 లక్షల వరకు రివార్డ్ ఇవ్వనుంది. ఈ రివార్డ్‌ను

# సెబీలో కొత్తగా రివార్డ్ విధానం

రెండు దశల్లో మంజూరు చేయనున్నారు. దేశంలోని 50 మంది, బ్యాంకులు రూ.92,570 కోట్లు రుణాలు ఎగవేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ఒక ప్రకటన చేసింది. అయితే సెబీ ఇటీవల 9 మోస్ట్ వాంటెడ్ డిఫాల్టర్ల జాబితాను విడుదల చేసింది. సెబీ జాబితాలో చేర్చిన మోస్ట్ వాంటెడ్ డిఫాల్డర్లందరూ ప్రస్తుతం అందుబాటులో లేరు. ఇలాంటి డిఫాల్టర్ల నుంచి జరిమానా వసూలు చేసేందుకు రెగ్యులేటర్ ప్రయత్నాలు ముమ్మరం చేసే ప్రయత్నాల్లో భాగంగా ఈ విధానం తీసుకొచ్చింది. ఈ 9 మందికి సంబంధించిన ఏదైనా ఆస్తి గురించి సెబీకి తెలియచేస్తే రెండు దశల్లో రివార్డ్ వస్తుంది. మొదటి దశలో ఆస్తిలో 2.5శాతం ఇస్తారు. అయితే ఈ మొత్తం రూ.5 లక్షలు మించి ఇవ్వరు. రెండో దశలో రూ.20 లక్షలు లేదా ఆస్తిలో 10శాతం ఇస్తారు. 'రికవరీ చేయడం కష్టం' అని ధృవీకరించబడిన బకాయిలకు సంబంధించి డిఫాల్టర్ల ఆస్తికి సంబంధించి సమాచారాన్ని అందచేసే రివార్డ్ వస్తుంది. సమాచారం ఇచ్చిన




వారి వివరాలను సెబీ గోప్యంగా ఉంచుతుంది. ఇన్‌ఫార్మర్ రివార్డ్ కమిటీ రివార్డ్ కోసం ఇన్‌ఫార్మర్‌ల అర్హత, ఇన్‌ఫార్మర్‌లకు చెల్లించాల్సిన రివార్డ్ మొత్తాన్ని నిర్ణయించడానికి సంబంధించిన విషయాలపై సమర్థ అధికారికి తన సిఫార్సులను అందచేస్తుంది.

# డీమ్యాట్ ఖాతాదారులకు అలర్ట్

**ముంబై, మార్చి 12:** డీమ్యాట్ ఖాతాలకు నామినీ తప్పనిసరిగా యాడ్ చేయాలని సెబి స్పష్టం చేసింది. డీమ్యాట్ ఖాతాకు నామినీని జత చేసేందుకు మార్చి 31 చివరి తేదీగా ఉంది. ఆ లోపు డీమ్యాట్ ఖాతాకు నామినీ యాడ్ చేయకుంటే ఖాతా ఫ్రీజ్ అవుతుందని సెబి హెచ్చరించింది. జులై 2021లో, సెబి ప్రస్తుతం ఉన్న అర్హత గల ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతాదారులందరినీ నామినీని యాడ్ చేయాలని సెబి కోరింది. మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఐడి, నామినీ గుర్తింపు వివరాలు వంటి గతంలో అవసరమైన వివరాలు కచ్చితంగా నమోదు చేయాలి. కొత్త ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతాలను తెరిచి పెట్టుబడిదారులు నామినీని కచ్చితంగా యాడ్ చేయాలి. మీ డీమ్యాట్ ఖాతాకు లాగిన్ చేయాలి. ప్రొఫైల్ సెగ్మెంట్ కింద నామినీలకి క్లిక్ చేయాలి. నామినీ వివరాలను నమోదు చేయాలి. నామినీ ఐడి ప్రూఫ్ అప్‌లోడ్ చేయాలి. పత్రాలను అప్‌లోడ్ చేసిన తర్వాత మీరు నామినీకి కేటాయించాలనుకుంటున్న శాతంలో నామినీ వాటాను నమోదు చేయండి. ఆధార్ ఒటిపితో పత్రంపై ఈ-సంతకం చేయాలి. నామినీ వివరాలు వెరిఫికేషన్ కోసం ప్రాసెస్ 24-48 గంటల్లో డీమ్యాట్ ఖాతాకు నామినీ యాడ్ అయిపోతుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.